ఆంధ్రపత్రిక

సచిత్ర వార పత్రిక



4 అణాలు

13-6-'51

విషయానుక్రమణిక

13 జూన్ 1951

ఆంధ్రపత్రిక

సంవత్సరచందా రు 12-0-0 విడిపత్రిక 4 అణాలు	ప్రతి బుధవారము ప్రకటింపబడును	సంపుటము 43 సంచిక 39 13-6-51

Founder : K. NAGESWARA RAO

ఖర సంవత్సర జ్యేష్ఠ శుద్ధఅష్టమి బుధవారము

★ దేశంలో శాంతిసంరక్షణ ★

[సీతారామ్] ★

దేశ విభజన జరిగినది మొదలు భారతదేశంలో శాంతి సంరక్షణ ప్రభుత్వానికి ముఖ్యసమస్యలలో ఒకటయింది. మొదట మతకల్లోలాలవల్లనూ, తరవాత కమ్యూనిస్టుపార్టీ ఉద్యమంవల్లనూ వ్యక్తిగత స్వత్వాలను నిర్బంధాలతో పరిమితంచేసే శాసనాలను ప్రభుత్వం అమలుజరుపుతూనే ఉంది ఈనాడు దేశంలో అశాంతికి కొంత కాకపోతే కొంతయినా ఆర్థిక హీనస్థితి కారణమని కాంగ్రెస్ ప్రభుత్వాలు అంగీకరిస్తున్నాయి ఈ ఆర్థిక హీనస్థితి అవకాశంలోనే కమ్యూనిస్టుపార్టీ అశాంతి రెచ్చగొట్టగలుగుతున్నదని కాంగ్రెస్‌వారి అభిప్రాయం. ఆర్థిక స్థితి చక్కబడే వీలు ఇప్పటిలో లేదని కూడా వీరి అభిప్రాయం దేశంలో శాంతిని కాపాడాలంటే పోలీసులకు, మెజిస్ట్రీరియల్ అధికారులకు విశేషాధికారాల నిచ్చే శాసనాలను తాత్కాలికంగా అమలు జరపడం చాలదన్న మాట అందువల్ల వ్యక్తిస్వత్వ నిర్బంధాలను దీర్ఘకాలం అమలుజరపవల్సిన అగత్యం కాంగ్రెస్ ప్రభుత్వాలకు కలిగింది

అయితే శాంతి సంరక్షణకు ప్రభుత్వాలకు మామూలు పోలీసు బలగం చాలలేదు. అరాచకాన్ని రెచ్చగొట్టేవారు తుపాకులు ఉపయోగిస్తున్నందువల్ల సాయుధ పోలీసు బలగం చాలలేదు. ప్రత్యేక సాయుధ పోలీసు బలాలను నిర్మించవలసివచ్చింది తరుచు సైన్యబలాలనుపయోగించవలసివచ్చింది కొంత ప్రాంతాలు, అటవీప్రాంతాలలో అతిదీన స్థితిలో ఉన్న 'అనాగరిక జాతుల'ను అగుపులోకి తెచ్చి శాసననియమాలను విధేయతతో అనుసరింప చేయడానికి ప్రత్యేక పోలీసుబలాలు, సైనికబలాలు, ప్రత్యేక ప్రభుత్వ శాఖలు అవసరమైనాయి

ఈ రీతిగా దేశమంతటా పోలీసుబలాలు పెరిగాయి ప్రభుత్వాలు విశేషచర్యలను తీసుకోవలసిన అగత్యం కలిగింది అస్సాం, పశ్చిమబెంగాల్, తూర్పు పంజాబ్, మద్రాసు, బొంబాయి, హైదరాబాద్‌లలో ప్రభుత్వాల బలప్రయోగం ప్రజలకు అనుభవంలోకి వచ్చింది

రానున్న ఎన్నికలలో దౌర్జన్యాలకు అధికావకాశం ఉన్నదని భారతప్రభుత్వం భావించింది మనదేశపు రాజకీయాలలో మతభేదాలకు, వర్గవైషమ్యాలకు, కార్మికుల సమ్మెలకు తావున్నంతవరకు దౌర్జన్యం తొలగిపోదని, కాంగ్రెస్‌వారివలెనే అనేకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సమయానికి మరింత జాగ్రత్త వహించడం అవసరమని ప్రభుత్వం భావించింది. అందువల్ల శాంతిసంరక్షణ నిమిత్తం సైనిక శాసనాన్ని దీర్ఘకాలం అమలుజరిపే అవసరం లేకుండా కొద్దిమార్పులతో పోలీసు బలగంతోపాటు సైనిక బలాన్ని కూడా ఉపయోగించడానికి భారత ప్రభుత్వం సంకల్పించింది. పూర్వాలో అశాంతి చెలరేగినప్పుడు సైన్యాలను ప్రయోగించవలసివచ్చింది సైనిక శాసనం అమలు జరిగినప్పుడుకాని సైనికాధికారులకు వ్యక్తులను అరెస్టుచెయ్యడం, గుంపులపై తుపాకులు కాల్చడం మొదలైన చర్యలకు ఆజ్ఞలిచ్చే అధికారం ఉండదనీ, దీనివల్ల చిక్కులు కలిగినాయనీ తేలిందట అందువల్ల ఆలోపాన్ని తీర్చి, సైనికశాసనం అమలుజరగనక్కరలేకుండానే సైనికాధికారులకు పై సివిల్ అధికారాలనిచ్చే శాసనం ఒకటి ప్రవేశపెట్టాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది మనదేశంలో ఆర్థికస్థితి చక్కబడనంతవరకూ ప్రభుత్వానికి విశేషాధికారాల నిచ్చే శాసనాలు అమలులో ఉంటాయి

రైల్వేకార్మికులు :

అఖిలభారత రైల్వేకార్మిక సమితితో భారతప్రభుత్వ మంత్రుల సమాలోచనలు విఫలమైనాయి రైల్వేకార్మికులు సమ్మె చెయ్యాలా వద్దా అనే విషయమై బాలట్ తీసుకోడం మానరని కార్మికసమితి కార్యదర్శి శ్రీ గురుస్వామిగారు ప్రకటించారు బాలట్ ఫలితాన్ని గురించి చర్చించడానికి సమితి జనరల్ కౌన్సిల్ జూలై 6 వ తేదీని ఖరగ్‌పూర్‌లో సమావేశపరచబడుతున్నది

సమాలోచనలో పాల్గొన్న ఆర్థికశాఖామంత్రి దేశ్‌ముఖ్‌గారు ప్రస్తుత కాలంలో కరువుభత్యం పెంచడం దుర్ఘటమనీ, రైల్వే

ఐరన్ కర్టెన్

★

రష్యాకు చుట్టూరా ఐరన్ కర్టెన్
ఉందన్నమాట అక్షరాలా సర్టెన్
కాని దాని నిర్మాణాని కెవరు బాధ్యులని
నిర్ణయించడం అపాయంతోకూడిన పని.

అవతల:

సాధించాం వర్గరహిత సమాజం;
మార్క్సిజాం మానవుడి పూర్వనైజం.
మా దేశం సామ్యవాదానికి కన్నతల్లి,
మాదేశం శాంతిసౌఖ్యాల పాలవెల్లి.
పంచవర్ష పథకంద్వారా యుద్ధానంతరం
సెవెన్‌టీ పర్సెంట్ పెరిగింది మా ఆనందం.
మాదేశం కేవలం స్పైడర్స్ వెబ్
అనేవాళ్లకు సరైన జవాబు సిడ్నీ వెబ్.

ఇవతల:

మేం నమ్మదలుచుకోలేదు మీ ప్రచారం
ఆండ్రీజీద్ చెప్పాడుగా మీ వ్యవహారం.
మీదేశం స్టాలిన్ వ్యతిరేకుల కారాగారం;
మీదేశం ఒక పెద్ద నిర్బంధ కర్మాగారం.

చర్చిల్:

నమ్మకండి రష్యావాళ్ళ డయలెక్టిక్స్,
ఇటీజ్ నథింగ్ బట్ ప్యూర్ టాక్టిక్స్
నా ఉద్దేశ్యంలో ఎంపైర్ ఫ్రీట్రేడ్
ఒక్కటే వ్యక్తిగతస్వేచ్ఛకు హైరోడ్.

పి. టి. ఐ. (బొంబాయి, జూన్ 7)

సోవియెట్ సంస్కృతి సంబంధాల ఆర్గనైజేషన్
ఐదుగురు భారతీయులకు పంపింది ఇన్విటేషన్.
ఐరన్ కర్టెన్ కారణంగా మన ప్రభుత్వంవారు
పాస్ పోర్టు లివ్వడానికి నిరాకరించారు.

ఇరవై ఏళ్లకిందట నెహ్రూను ఈ సంఘమే
మాస్కో కాహ్వానించిందని పాఠకులకు విదితమే.

— సవ్యసాచి —

కార్మికుల కరువుభత్యాలను హెచ్చించినట్లయితే ఇతర కేంద్రప్రభుత్వ శాఖోద్యోగులకు, ఇతర కార్మికులకు హెచ్చించవలసి ఉంటుందని తెలిపారట. కనీసం నాలుగుమాసాలు వేచి ఉన్నట్లయితే అప్పుడు ఆర్థిక పరిస్థితిని పరిశీలించి భారత ప్రభుత్వం కార్మికులకు సమాధాన మివ్వగలదని కూడా చెప్పారట. అటు కాని పక్షంలో రైల్వేశాఖవారు వారి ఆర్థిక స్థితిగతుల దృష్ట్యా ఎట్టి మార్పులను చెయ్యడానికి అంగీకరించినప్పటికీ తాము అభ్యంతర పెట్టబోరని దేశ్ ముఖ్ గారన్నారు. కాని రైల్వేశాఖామంత్రి గోపాలస్వామి అయ్యంగార్ అటువంటి అవకాశంలేదని స్పష్టపరిచారు. అందువల్ల భారతప్రభుత్వం తమ కోర్కెలను పూర్తిగా నిరాకరించిందని చెపుతూ రైల్వే కార్మికుల ప్రతినిధులు బాలట్‌ను నిలపడానికి నిరాకరించారు.

ఇతర శాఖలలోని కార్మికులకంటె, అనగా బొగ్గగనుల కార్మికులు మొదలైనవారికంటె రైల్వే కార్మికులకు ఎక్కువ వేతనాలు లభిస్తున్నాయని ఇదివరలో ప్రభుత్వం వాదించింది. కాని ఇది అంత ఎక్కువనుకోడానికి వీలు లేదు. అయిదు పది రూపాయలు ఎక్కువైనంత మాత్రంచేత వారికి జీవన సదుపాయాలన్నీ సమకూరినాయని భావించలేం. ఆహారవస్తువులను చౌకగా అమ్మే సదుపాయంకూడా ఇప్పుడు రైల్వే కార్మికుల కందరికీ లేదు. ఇతర కార్మికులకంటె రైల్వే కార్మికుల సదుపాయాలు మేలుగానే ఉండవచ్చును కాని మిగతావారు వీరికంటె ఎక్కువ కష్టపడుతున్నారని చెప్పలేరు. కారణం దేశంలోని ఆర్థికస్థితే. మధ్యతరగతి ఉద్యోగులకే తిండి, బట్ట కరువైన ఈ రోజులలో అయిదారు రూపాయిల వ్యత్యాసం గణించరానిది. అందువల్ల మిగతా కార్మికులతోపాటు రైల్వే కార్మికులు సర్వత్రా జీవన సదుపాయాలను వృద్ధిపరుచుకోడానికి కృషి చెయ్యడంతప్ప అన్యమార్గంలేదు. కరువుభత్యాలు అయిదు లేక పది రూపాయిలు పెంచడంవల్ల ఉపయోగంలేదనీ వేతన ప్రమాణాలు పెరగాలనీ చెప్తూ, దేశంలో ధరల పెరుగుదలను ప్రభుత్వం అరికట్టలేకపోయినందువల్లనే ఈ అనర్థకాలు సంభవిస్తున్నాయని గురుస్వామిగా రన్నారు. ప్రభుత్వం ఇంతవరకూ ధరల పెరుగుదలను అరికట్టలేకపోయిందని చెప్పక తప్పదు. పత్తి, నూలు, వస్త్రం ధరలతోపాటు ఆహారధాన్యాల ధరలు కూడా పెరిగి

(46-వ పేజీ చూడండి)

డైరీ

ఆదివారం, జూన్ 3:

—ఒకినావా, బానిన్, క్యురైల్, ఐవో జిమా మొదలైన ద్వీపాలను తిరిగి జపాన్‌ను ఒప్పగించాలని యొషీడా ప్రభుత్వం అమెరికన్ ప్రభుత్వాన్ని కోరినట్లు టోకియోలోని అమెరికన్ అధికారులు తెలియపరిచారు.

—పెట్రోలియం పరిశ్రమగురించి పర్షియా ప్రభుత్వంతో సంప్రదింపులకు సిద్ధంగా ఉన్నట్లు ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ తెలియపరిచింది.

—జర్మనీ పునరాయుధబల నిర్మాణం గురించి తూర్పు జర్మనీలో ప్లెబిసైట్ జరిగింది.

—కాశ్మీర్ రాజ్యాంగ పరిషన్నిర్మాణాన్ని మానకూడదనీ, పరిష్కర్త నియామకానికి సమ్మతించకూడదనీ కాశ్మీర్ జాతీయమహాసభ తీర్మానించింది.

—సమాజ సేవ నిమిత్తం భారత సేవా సంఘంఅనే సంస్థను స్థాపించాలని ప్లానింగ్ కమిషన్ యొక్క సామాజకాభ్యుదయ సంఘం తీర్మానించింది.

సోమవారం, జూన్ 4:

అట్లాంటిక్ పాక్టు, అమెరికన్ సైనిక స్థావరాలను గురించికూడా చర్చనీయాంశాలలో చేర్చాలని సోవియట్ ప్రభుత్వం పారిస్‌లోని బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి డిప్యూటీ విదేశాంగ మంత్రులకు సూచించింది.

కొరియా యుద్ధాన్ని విస్తరింప చేసినట్లయితే రష్యా యుద్ధంలో జోక్యం చేసుకునే ప్రమాదం ఉన్నదని అమెరికన్ విదేశాంగమంత్రి ఎచిసన్ కాంగ్రెస్ విచారణ సంఘంలో చెప్పాడు.

రష్యన్ ప్రజలపట్ల అమెరికన్ ప్రజలకు గల మైత్రిని ప్రకటించే తీర్మానం అమెరికను రిప్రజెంటిటివ్ హౌస్ ఆమోదం పొందింది. మొత్తం 438 మంది సభ్యులలోను 43 మందే హాజరైనారు. వీరిలో 36 మంది తీర్మానానికి అనుకూలంగా చేతులెత్తారు.

జపాన్ శాంతి ఒడంబడిక విషయమై బ్రిటిష్ మంత్రులతో అమెరికన్ ప్రతినిధి జాన్ ఫాస్టర్ డలెస్ సమాలోచనలు లండన్‌లో ప్రారంభమైనాయి.

ఆంగ్లో - ఇరానియన్ ఆయిల్ కంపెనీ వాటాలలో పెద్దమొత్తం బ్రిటిష్ ప్రభుత్వానిదేకనక, పర్షియా పెట్రోలి విషయం తగువులో జోక్యం చేసుకునే హక్కు బ్రిటిష్ ప్రభుత్వానికున్నదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మారిసన్ బ్రిటిష్ పార్లమెంట్‌లో ప్రకటించాడు.

పర్షియా పెట్రోలియమ్ గనులలో అశాంతి సంభవించే పక్షంలో వెళ్లడానికిగాను బ్రిటిష్ పెరాచూట్ దళం ఒకటి (300 మంది) సైప్రస్ ద్వీపానికి పోర్ట్స్‌మత్ రేవునుంచి బయలుదేరాయి.

భారత దేశానికి సప్లయి అవుతున్న పెట్రోల్ మొత్తంలో 74% పర్షియానుంచి వస్తున్నదనీ, మనదేశంలో 5% మాత్రమే ఉత్పత్తి అవుతున్నదనీ మంత్రి గాడ్గిల్ పార్లమెంట్‌లో చెప్పారు.

—కాశ్మీర్ రాజ్యాంగ పరిషన్నిర్మాణంలో భారత ప్రభుత్వం తోడ్పడగలదనీ, తన వాగ్దానాన్ని భంగపరచదనీ పండిట్ నెహ్రూ కాశ్మీర్ జాతీయ మహాసభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

—హిందూ శరణార్థులు పశ్చిమ పాకిస్తాన్‌లోనూ, ముస్లిం శరణార్థులు భారత దేశంలోనూ విడిచిపెట్టిన ఆస్తివివరాలను సేకరించటంలో పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధిని పరిశీలకునిగా భారత ప్రభుత్వం ఆహ్వానించగలదని అజిత్ ప్రసాద్ జైన్ భారత పార్లమెంట్‌లో ప్రకటించారు.

—భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి చంద్ర రాజేశ్వరావుగారు రాజీనామా నిచ్చారనీ, పొలిట్ బ్యూరో తాత్కాలికంగా కార్యదర్శి సంఘంగా నిర్వహిస్తుందనీ పొలిట్‌బ్యూరో ప్రకటించింది.

—చెన్నపట్నంలో 62 మంది చేనేత సత్యాగ్రహులు అరెస్టయినారు.

—రానున్న ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ పోటీచేస్తుందని పార్టీపొలిట్ బ్యూరో ప్రకటించింది.

—గ్రామపరిశ్రమల అభివృద్ధి నిమిత్తం శ్రీ యం. విశ్వేశ్వరయ్యగారు సూచించిన ప్రణాళికను నెల్లూరు, తిరుచునాపల్లి జిల్లాలలో రెండేసి తాలూకాలలో అమలు జరపడానికి మద్రాసుప్రభుత్వం నిశ్చయించింది.

మంగళవారం, జూన్ 5:

—కొరియాలో యుద్ధ విరామంగురించి జరిపే ఏ చర్చలోనైనా సరే ఫార్మోజా సమస్య, ఐక్యరాజ్య సమితిలో కమ్యూనిస్టు చీనాసభ్యత్వ సమస్యలను చేర్చి తీరాలని సమితిలోని పోలండ్ ప్రతినిధి ప్రకటించాడు.

—అమెరికన్ హౌస్ — సెనేట్ సమితి సంఘ సమావేశం భారత దేశానికి ఆహార పదార్థాలు ఋణమిచ్చే శాసనాన్ని చర్చించి, ప్రతిఫలంగా మోనాజైట్ కూడా తెచ్చుకోవాలనే అంశాన్ని తొలగించింది.

—చీనాదేశంనుంచి విపరీతులపై ఆహారధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నదీ బహిరంగ పరచడం ఇప్పుడు క్షేమం కాదని మంత్రి మున్షీ పార్లమెంట్‌లో ప్రకటించారు.

—అమెరికన్ కమ్యూనిస్టునాయకులపై విధించబడిన శిక్షలు సక్రమమేనని అమెరికన్ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

—రైల్వే కార్మికుల కోర్కెలను గురించి ఢిల్లీలో కార్మికుల ప్రతినిధులకూ భారతప్రభుత్వ మంత్రులకూ మధ్య జరిగిన సమాలోచనలు విఫలమైనాయి.

—కొన్ని అత్యవసర వస్తు సామగ్రిపైన కంట్రోల్ విధించడానికిగాను శాసనంచేసే అధికారాన్ని పార్లమెంట్‌కు మరొక సంవత్సరం ఇచ్చే ఒకతీర్మానం పార్లమెంట్‌లో మంత్రి మెహతాబ్ గారిచేత ప్రవేశపెట్టబడింది.

—పప్పుధాన్యాలపై ధరల కంట్రోల్ను తొలగించవలసిందని మద్రాసుప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

—ముతకరకం, మధ్యరకం వస్త్రాల ఎగుమతిపైన సుంకం 10% నుంచి 25% కి హెచ్చించబడిందనీ, సన్ననూలు వస్త్రంపైన సుంకంలో రెండుశాతాల చొప్పున ఇస్తున్న ముదరా ఇకనుంచి ఇవ్వబడదనీ భారత ప్రభుత్వం ప్రకటించింది.

—ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గం ప్రకాశంగారి అధ్యక్షతక్రింద విజయవాడలో సమావేశమై, ప్రస్తుత రాజ్యాంగ నియమ సవరణ శాసనంలోనే భాషారాష్ట్రాల నిర్మాణానికి అవకాశ మివ్వనందున భారతప్రభుత్వాన్నీ కాంగ్రెస్ సంస్థనూ నిరసిస్తూ తీర్మానాలు చేసింది.

—చెన్నపట్నంలో 33 మంది చేనేత సత్యాగ్రహులు (వీరిలో 19 మంది స్త్రీలు) అరెస్టయినారు.

బుధవారం, జూన్ 6:

పర్షియా పెట్రోలియం తగవులో బ్రిటిష్ ప్రభుత్వం దాఖలుచేసిన కేసును విచారించడానికి హేగ్, అంతర్జాతీయ న్యాయస్థానం సమ్మతించింది.

భారత దేశానికి ఆహార ధాన్యాల సప్లయి నిమిత్తం 19 కోట్ల డాలర్ల ఋణమిచ్చే శాసనం (అమెరికన్ కాంగ్రెస్ జాయింట్ కమిటీ సవరణచేసిన ప్రకారం) అమెరికన్ రిప్రెజెంటేటివ్ హౌస్ చేత ఆమోదించబడింది.

పార్లమెంటులో బొంబాయి సభ్యుడు ముద్గల్ గారి ప్రవర్తనగురించి విచారించడానికి ఒక కమిటీని నియమించాలని సూచిస్తూ పండిట్ నెహ్రూ పార్లమెంటులో ఒక తీర్మానం ప్రవేశపెట్టారు.

వ్యవసాయాభివృద్ధి నిమిత్తం 'భూమిసేన' న్యూఢిల్లీలో రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ గారిచేత ప్రారంభించబడింది.

చెన్నపట్నంలో 58 మంది చేనేత సత్యాగ్రాహులు అరెస్టయినారు.

గురువారం, జూన్ 7:

—కొరియా యుద్ధాశయాలను గురించి యుద్ధంలో పాల్గొంటున్న 16 ఐక్యరాజ్య సమితిదేశాలు సమాధానానికి వచ్చాయి.

—అంతర్జాతీయ కార్మికసంస్థ సమావేశం జనీవాలో ప్రారంభమయింది.

—కమ్యూనిస్టు దేశాలకు ఎగుమతి చెయ్యరాని వస్తువుల జాబితాను అమెరికన్ ప్రభుత్వం ప్రకటించింది, బ్రిటన్ మొదలైన దేశాలన్నీ ఈ ఆజ్ఞను శిరసావహించవలసి ఉంటుంది.

—ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీ యంత్రాగారాలను స్వాధీనపరుచుకోడానికి పర్షియన్ ప్రభుత్వంచేత నియమించబడిన ఆయిల్ బోర్డు సభ్యులు ముగ్గురూ అబడాన్ రేవుకు వెళ్లారు.

—ఐక్యరాజ్య సమితి కార్యాలయ ప్రతినిధులు ముగ్గురు టోకియోనుంచి భారతదేశానికి వచ్చారు.

—అమెరికాలోని ఇద్దరు బ్రిటిష్ రాయబార కార్యాలయోద్యోగులు అకస్మాత్తుగా అంతర్థానమైనారు.

—ప్రజాప్రాతినిధ్య శాసనం పార్లమెంటుచేత ఆమోదించబడింది.

—అశాంతి వ్యాపించే పరిస్థితులలో సైనికోద్యోగులకు కూడా పోలీసు ఉద్యోగులకున్న అధికారాల నిచ్చే శాసనం ఒకటి ప్రవేశపెట్టబడుతుందని టైమ్స్ ఆఫ్ ఇండియా (బొంబాయి) ప్రత్యేక విలేఖరి వ్రాశాడు.

—కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలలో కమ్యూనిస్టుల ఉధృతం తగ్గిపోయిందనీ, తెలంగాణా కమ్యూనిస్టులు కర్నూలుజిల్లాలోని నల్లమల కొండలలో చేరుతున్నారనీ మద్రాసు ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారు పత్రికా సమావేశంలో ప్రకటించారు.

—పప్పుధాన్యాలు, కాయగూరలు మొదలైన కొన్ని అవసరవస్తువులపై విక్రయ సుంకం విధించరాదని నిషేధించే శాసనం ఒకటి పార్లమెంట్లో ప్రవేశపెట్టబడింది.

—పండిట్ నెహ్రూ సూచించినట్లు ఆహారశాఖను ముఖ్యమంత్రి నిర్వహించవలసిన అగత్యంలేదని మద్రాసు ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారు అన్నారు.

—విశాఖపట్నం రేవు కార్మికులు దాదాపు వెయ్యిమంది సమ్మెచేశారు

శుక్రవారం, జూన్ 8:

—అమెరికన్ సైనికశాఖామంత్రి జనరల్ మార్షల్ కొరియా యుద్ధరంగం దర్శించి, మిలిటరీ వ్యవహారాలకు సంబంధించిన కొత్త ఆజ్ఞలను సైనికాధిపతులకు అందచేశాడు.

—అట్లాంటిక్ పాక్టును విదేశాంగ మంత్రుల చర్చనీయాంశాలలో చేర్చడానికి అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి డిప్యూటీ మంత్రులు నిరాకరించినట్లు సోవియట్ డిప్యూటీమంత్రికి తెలియపరిచారు.

—దేశంలో అశాంతి పరిస్థితులలో సైనిక శాసనం అమలు జరిపే అవసరం లేకుండా సివిల్ అధికారాల నిచ్చి సైనిక బలాన్ని ప్రయోగించడానికి అనువుగా భారత ప్రభుత్వం ఒక శాసనాన్ని తలపెట్టినట్లు ఢిల్లీ అధికారవర్గాలవారు ప్రకటించారు.

—ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ పరీక్షలో హిందీ నిర్బంధం చెయ్యబోరని మంత్రి రాజగోపాలాచారిగారు పార్లమెంట్లో ప్రకటించారు.

—బాంకులలో ఉద్యోగుల జీతభత్యాలలో మార్పు చెయ్యరాదని నిషేధిస్తూ పార్లమెంటు ఒక శాసనం చేసింది.

—ప్రొఫెసర్ షిబన్లాల్ సాక్సేనా, పార్లమెంట్ కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ సంస్థనుంచి రాజీనామా నిచ్చారు.

—తెలంగాణా సమస్య పరిష్కార నిమిత్తం ప్రభుత్వంతో సమాలోచనలు జరపడానికి సంసిద్ధంగాఉన్నట్లు భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం ప్రకటించి, ఏడుమరతులను సూచించింది!

(47-వ పేజీచూడండి)

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

అలెగ్జాండర్ డ్యూమా

35

కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో ఇలా అన్నాడు: "క్షమించాలి. ఉదయాన్నే మీకు నిద్రాభంగం కలిగించడానికి సంకోచించాను. మిమ్మల్నే ఇక్కడికి రప్పించినందుకు క్షమించాలి."

"మీ సహాయానికి మేము కృతజ్ఞులం" అన్నాడు ఆల్బర్ట్. "చాలా చిక్కులోపడిన మమ్మల్ని రక్షించారు. మార్గాంతరం లేక చిత్రమైన ఒక బండి తయారుచెయ్యాలని ఆలోచిస్తున్న సమయంలో మీ కబురు అందింది."

యువకు లిద్దరినీ కూర్చోవలసిందని సంజ్ఞచేస్తూ మాంట్ క్రిస్టో ఇలా అన్నాడు. "పస్ట్రినీ ఒట్టి మందమతి. అతనివల్లనే. లేకపోతే ఇంతకుముందే మీకు సహాయంచేసి ఉండేవాడిని. నాకు తెలిసీ తెలియగానే మీకు కబురుపంపాను." యువకు లిద్దరూ కృతజ్ఞతాసూచకంగా అభివాదం చేశారు. ఒక్క మాట పలకలేదు. గుర్తుపట్టిన చిహ్నాలు మాంట్ క్రిస్టో ధోరణిలో కనిపించనందువల్ల, గతాన్ని గురించి ప్రస్తావించడం ఉచితమానో కాదో తెలియక ఫ్రాంజ్ ఊరుకున్నాడు. నాటక ప్రదర్శనాలయంలో చూసినది ఇతన్నేనని రూఢిగా తెలిసినప్పటికీ, కలోసియమ్‌వద్ద చూసినది ఇతన్ని అవునో కాదో ననే సంకోచం అతన్ని విడనాడలేదు. అందువల్ల ప్రసంగం మరింత స్పష్టపడే వరకూ ఆ ప్రసక్తి తేకూడదని ఫ్రాంజ్ నిశ్చయించుకుని ఇలా అన్నాడు: "మీ బగ్గీలోనూ, రాస్పోలీ కిటికీలవద్దనూ మాకు చోటిచ్చారు. పోపోలోవద్ద కిటికీ ఒకటి ఇప్పించగలరా?"

మాంట్ క్రిస్టో నిర్లక్ష్యభావంతో అన్నాడు: "ఓ! అదా! అక్కడ ఇవాళ ఎవరినో ఉరితీస్తారు కాదూ?"

"అవునండి" అన్నాడు ఫ్రాంజ్. అతను దారికి వస్తున్నట్లు గమనించాడు.

"ఉండండి. ఆ విషయమై ఏర్పాటుచెయ్యమని మా గుమాస్తాకి నిన్న చెప్పినట్లున్నాను. బహుశా అది కూడా వీలుకావచ్చు" మాంట్ క్రిస్టో చెయ్యిచాచి ప్రక్కనే ఉన్న గంటను మూడు మార్లు మోగించాడు. "కాలం వ్యర్థపుచ్చకుండా సులువుగా కర్తవ్యాలు నెరవేర్చడానికి ఉపాయాల్ని గురించి మీ రెప్పుడైనా ఆలోచించారా? నేను ఆలోచించి అటువంటి ఏర్పాట్లు చేశాను. ఈ గంట ఒకసారి మోగిస్తే పరిచారకుడు వస్తాడు. రెండుసార్లు మోగిస్తే హోటల్ యజమాని వస్తాడు. మూడుసార్లు మోగిస్తే గుమాస్తా వస్తాడు. ఒక్క నిమిషం కాని, ఒక్క మాట కాని వ్యర్థపుచ్చడం నాకు ఇష్టం ఉండదు. ఇదుగో వస్తున్నాడు."

నలభైఅయిదు, ఏభైఏళ్ళ వ్యక్తి ఒకడు ప్రవేశించాడు. ద్వీపంలో తన కళ్ళకి గంతలుకట్టి, గుహలోనికి తీసుకువెళ్ళిన వ్యక్తి అతనేనని ఫ్రాంజ్ గుర్తుపట్టాడు. కాని గుర్తుపట్టినట్లు పైకి తెలియనీయలేదు. మాంట్ క్రిస్టో అన్నాడు: "బర్తుక్సియో! పోపోలోవద్ద కిటికీలు ఏర్పాటుచెయ్యమని నిన్న చెప్పాను. చేశావా?"

"చేశానండి. కాని మనం చాలా ఆలస్యంగా యత్నం చేసినందువల్ల.—"

"ఏదయితేనేం? కావాలని చెప్పలేదా?"

"అవునండి చెప్పారు ఏర్పాటయింది కూడా. లబొనీఫ్ రాజకుమారుడికోసం తీసుకోబడినదాన్ని ఏర్పాటుచేశాను. కాని దానికి నూరు......"

"సరే. అదంతా ఇప్పుడెందుకులే. కిటికీ దొరికింది. అది చాలు. బగ్గీ పిలిపించు."

బర్తుక్సియో వెళ్ళిపోబోతుండగా మాంట్ క్రిస్టో మళ్ళీ పిలిచాడు: "అన్నట్టు మరిచిపోయాను. ఉరిశిక్షల్ని గురించిన సమాచారపత్రం తీసుకురమ్మని పస్ట్రినీతో చెప్పు" అన్నాడు.

"అవసరం లేదండి. అది నేను చూశాను. నకలు నా దగ్గిరుంది" అన్నాడు ఫ్రాంజ్.

"సరే అయితే. బర్తుక్సియో, నువ్వు వెళ్ళిపోవచ్చు. భోజనం సిద్ధంకాగానే ముగ్గురికి వడ్డించి మమ్మల్ని పిలు."

ఫ్రాంజ్ వద్ద నకలు తీసుకుని మాంట్ క్రిస్టో పైకి చదివాడు. చదివినతరవాత ఇలా అన్నాడు: "అవును. మొదట ఇలాగే ఏర్పాటయింది. కాని నిన్న ఇందులో మార్పుచేసి ఉండాలి."

"నిజంగానా?" అన్నాడు ఫ్రాంజ్.

"అవును. నిన్న సాయంకాలం నేను కార్డినల్ రాస్పిగ్లియాజీ నివాసానికి వెళ్ళాను. ఈ యిద్దరిలో ఒకడిని క్షమించడానికి నిర్ణయమైనట్లు అక్కడ విన్నాను."

"ఎవరికి? ఆండ్రీకా?"

"కాదు" అన్నాడు మాంట్ క్రిస్టో నిర్లక్ష్యభావంతో. "రెండోవాడికి. వాడి పేరేమిటి?" అంటూ పత్రంలో చూసి, "పెపినోకి. అంటే తల తెగవేసే ఘట్టం మనం చూడలేమన్నమాట. అయితే నెత్తురోడ్చి ప్రాణాలు తియ్యడం చూడవచ్చులెండి. అది చిత్రంగా ఉంటుంది. చూడవలసిందే. ఇందులో దెబ్బగురితప్పడం అనేది ఉండదు. పదిదెబ్బలు కొట్టాలనే బెంగ లేదు. యూరప్‌లో మరణశిక్షలమాట చెప్పుకోనక్కరలేదు. వీటితో పోలిస్తే అవి క్రౌర్యం ఎరగనివని చెప్పాలి."

"చూడగా మీరు ఏయే దేశాల్లో ఏ పద్ధతుల్లో మనుష్యుల్ని హింసిస్తారో ప్రపంచమంతటా చూసినట్లున్నారే!" అన్నాడు ఫ్రాంజ్.

"నేను చూడనివి తక్కువే"

"ఈ భయంకరదృశ్యాల్ని చూడ్డం మీకు వినోదమా?"

"మొదట ఘోరంగానే ఉండేది. తరవాత అంత లక్ష్యపెట్టేవాడిని కాదు. ఇప్పుడు అదొక కుతూహలం."

"కుతూహలమా? చాలా ఘోరం!"

"ఎందుకు? జీవితంలో నిత్యం మనకు పాడగట్టేది ఏమిటి?

అనువాదం: సీతారామ్

మృత్యువు. అందువల్ల అ దెలా సంభవిస్తుందో, ఏవిధంగా దేహంలో నుంచి ప్రాణం ఎగిరిపోతుందో గమనించడానికి కుతూహలం ఉండదా? ఆయా దేశాల ప్రజలతత్వాలనుబట్టి, ఆచారాలనుబట్టి ఎన్నెన్ని పద్ధతులు వ్యాపించాయో కనిపెట్టడంలో కుతూహలం లేదా? ఎంతమందిని చనిపోతుండగా చూస్తే, చనిపోవడం అంత సులువౌతుంది. నా అభిప్రాయంలో, మృత్యువనేది యాతనామయమే కావచ్చును. కాని అది ప్రాయశ్చిత్తంమాత్రం కాదు."

"అంటే నాకు బోధపడలేదు."

"వినండి" అన్నాడు మాంట్ క్రిస్టో. అతనిముఖంలో ఇప్పుడు ద్వేషం ప్రజ్వలిస్తోంది. "ఒక మనిషి ఎన్నడూ కనీ వినీ ఎరుగనంతటి క్రూరంగా మీ తండ్రినిగాని, తల్లినిగాని, ప్రియురాలినిగాని హింసించి ప్రాణాలు తీశాడనుకోండి. అప్పుడా మనిషిని మామూలుగా కత్తికి ఎర వేసిగాని, ఉరితీసిగాని, పూర్తిగా శిక్షించినట్లు తృప్తిపడగలరా? అనేక సంవత్సరాల యాతనామయ జీవితానికి రెండు క్షణాల కత్తివేటుబాధ ప్రాయశ్చిత్తం కాగలదా?"

"అది తెలుసును" అన్నాడు ఫ్రాంజ్. పరిమితమైన న్యాయం "మానవులకుతృప్తి నివ్వలేనిమాట నిజమే. నెత్తురుకు బదులుగా నెత్తురోడ్చవచ్చును. కాని అసాధ్యమైన శిక్ష విధించాలని కోరితే మృత్యువుమాత్రం ఏమి చెయ్యగలదు?"

"ఇంకొక వృత్తాంతం చెప్తాను. సమాజంలో హత్యకి మృత్యువే శిక్ష. కాని సమాజానికి తెలియరాకుండా, గుప్తంగా ఘోరయాతనల ననుభవించేవారు లేరా? అలాటివారికి శత్రువు మృతితో పగతీరిపోతుందా? రంపపుకోతలు, చక్రాలపై ఎముకలు విరగ్గొట్టడం, కళ్లు పీకివెయ్యడం, వాతలు పెట్టడం మొదలైన హింసలు కూడా చాలని ఘోరపాపాలు చేసేవారు లేరా?"

"ఉన్నారు. అటువంటివాళ్లని శిక్షించడంకోసమే ద్వంద్వయుద్ధాల ఆచారం పెట్టారు."

"ద్వంద్వయుద్ధమా? పగకోసమయితే, అది పూలశయ్యవంటిది. ఒకడు నీ ప్రియురాలిని హరిస్తాడు, లేదా నీ భార్యను లోబరుచుకుంటాడు, లేదా నీ పుత్రిక మానం హరిస్తాడు. దేవుడు పుట్టించినవాళ్లందరికీ సుఖసంతోషా లిచ్చినట్లే నీకూ ఇచ్చినప్పటికీ ఈకిరాతకునివల్ల నీ జీవితంయావత్తు నరకప్రాయమైపోతుంది. అటువంటివాడిని తుపాకితో కాల్చి, లేక కత్తితో పొడిచి పగతీర్చుకున్నట్లు తృప్తిపడగలరా? అది సరికాదు. ద్వంద్వయుద్ధంలో విజయంపొందినవాడిని వాడి పాపాన్ని కడిగివేసి సమాజం సన్మానించి ఆదరిస్తుంది. అది ఎన్నడూ సరిగాదు. నేనే పగదీర్చుకోవలసివస్తే, ఈ పద్ధతికి సమ్మతించను."

"అంటే మీరు ద్వంద్వయుద్ధం చెయ్యరా?" అని ఆశ్చర్యంతో అడిగాడు ఆల్బర్ట్.

"ఎందుకు చెయ్యను? ఏదో చిన్నదెబ్బ తగిలినా, అవమానం జరిగినా ద్వంద్వయుద్ధం చేస్తాను. అదికాక, నా గురికి తిరుగులేదని నాకు తెలుసును. ప్రమాదానికి వెనుదీసేవాడిని కాను. నా ప్రతికక్షి చనిపోవడమనేది తథ్యం. కాని గుప్తంగా, ఆజన్మాంతం అనుభవించే బాధలకు గురిచేసేవారిపై పగ తీర్చుకోవలసివస్తే, శత్రువుని వీలైనంతవరకు అంత బాధకీ గురిచేస్తాను. ఇటువంటి విషయాల్లో ప్రాచ్యదేశస్థుల దగ్గర మనం నేర్చుకోవలసింది ఎంతైనా ఉంది."

ఫ్రాంజ్ ఇలా అన్నాడు "కాని న్యాయం నిర్ణయించేదీ, శిక్ష విధించేదీ మీరే అయేపరిస్థితిలో, ఎప్పుడో పోలీసులచేతుల్లో పడక తప్పకపోవచ్చును. ద్వేషం గుడ్డిది క్రోధం తెన్నెరగకుండా పరుగుతీస్తుంది. కసితీర్చుకో యత్నించేవారికి చేటు తప్పదు."

"కావచ్చు, మూర్ఖుడైనవాడూ, అనుభవం లేనివాడూ అయితే అదే కావచ్చు. కాని ధనవంతుడు, నిపుణుడైవానికి ఫరవాలేదు. అంతకీ ప్రమాదం వచ్చినట్లయితే మొదట చెప్పిన స్వల్పశిక్షతో తీరిపోతుంది. పగ సాధించగలుగుతున్నప్పుడు ఇటువంటి అల్పశిక్షల నెవరు లక్ష్యపెడతారు? నిజంగా పెపినోకి తల తెగవేసే శిక్ష ఇప్పుడు మానుకున్నారంటే నాకు విచారంగా ఉంది. ఇటువంటి శిక్షలో పసలేదనే సంగతి మీకు సులువుగా బోధపడేది. ఒక్క వేటుతో ప్రాణం పోతుంది. అంతే. కాని ఈ ఉత్సవాలకు వచ్చిన మనకి ఇటువంటి ప్రసంగం ఉచితం కాదు. అసలీ ప్రసంగం ఎలా వచ్చింది? ఆ! అవును. నా కిటికీదగ్గర మీరు చోటడిగారు, మీరు రావచ్చును. ముందు భోజనానికి వెడదాం."

రుచ్యమైన భోజ్యపదార్థాలను చూసేసరికి ఆల్బర్ట్‌కి ప్రాణం లేచివచ్చినట్లయింది. ప్రపంచంలోకెల్ల ఇటాలియన్ల ఆహారం బహుచెడ్డదంటారు. ఆల్బర్ట్ ప్రాణం విసిగి ఉన్నాడు. ఫ్రెంచివారికి రుచించే భోజనం ఇప్పుడు కనపడగానే అత్యంత ఆహ్లాదంతో ఉపక్రమించాడు. మాంట్ క్రిస్టో అన్నీ మూచూసి విడిచిపెట్టాడు. అతిథుల్ని ఆదరించడానికి ఇది చాలునని భావించి వట్లున్నాడు. వారు వెళ్లిపోయినతరవాత ప్రత్యేక భోజ్యపదార్థాలను భుజించడానికి నిరీక్షిస్తున్నట్లు కూర్చున్నాడు. దీనితో ఇతన్ని చూసి కౌంటెస్ జీ—బెదిరిపోయిన సంగతి ఫ్రాంజ్‌కి జ్ఞప్తికి వచ్చింది. తప్పకుండా ఆనాడు ఆ బాక్స్‌లో కూర్చున్న వ్యక్తి దయ్యమై ఉండాలని ఆమె ఉద్దేశం. భోజనం ముగియగానే ఫ్రాంజ్ గడియారం తీసి చూశాడు.

"ఏమిటి?" అని ప్రశ్నించాడు మాంట్ క్రిస్టో.

"మమ్మల్ని క్షమించాలి" అన్నాడు ఫ్రాంజ్. "మాకింకా చాలా పనుంది. వేషభూషణాలింకా మేము సిద్ధపరుచుకోవలసి ఉంది."

"ఆ విషయమై మీరు వేరే చూసుకోనక్కరలేదు. పాపోలో దగ్గిర నాకొక లోగదికూడా ఉన్నట్లుంది. మీకే రకాలు దుస్తులు కావాలో అన్నీ అక్కడికి తెప్పించుకోవచ్చును. మీరు వాటిని అక్కడే ధరించవచ్చును."

"మీ ఆదరణకీ, సహాయానికీ మేము కృతజ్ఞులం. మాకు బగ్గీ

(43-వ పేజీ చూడండి)

★ చైనా అమెరికాలు ★

మే 18 శుక్రవారంనాటి రాత్రి వాషింగ్టన్‌లోని చైనా ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన విందులో మాట్లాడుతూ అమెరికా విదేశాంగ శాఖ దూరప్రాచ్య వ్యవహారాల ఉపకార్యదర్శి డీన్ రస్క్ ఈ విధంగా చెప్పాడు.

"మేము పెకింగ్ అధికారులను గుర్తించాము.. పెకింగ్ ప్రభుత్వం రష్యా వలస ప్రభుత్వం కావచ్చు...అది చైనా ప్రభుత్వం కాదు . అంతర్జాతీయ రంగంలో పాల్గొనే అర్హత దానికి లేదు.. దురాక్రమణ ఫలితాలను అనుభవించే అర్హత మాత్రమే దానికున్నది...చైనా రిపబ్లిక్ యొక్క జాతీయ ప్రభుత్వాన్ని మేము గుర్తిస్తున్నాము. దానికింద ఇప్పుడున్న ప్రదేశం పరిమితమవుగాక. చైనా ప్రజానీకంయొక్క ఆశయాలను, ముఖ్యంగా విదేశీయుల పారతంత్ర్యం నుంచి విముక్తి కావాలన్న వాంఛను, అదే ప్రతిబింబిస్తున్నది. అమెరికానుండి ఈప్రభుత్వానికి ముఖ్యమైన సహాయం లభిస్తూ ఉండగలదు."

డీన్ రస్క్ చేసిన ఈ ప్రసంగంతో అమెరికా ప్రభుత్వం చైనాపట్ల తన విధానాన్ని పూర్తిగా మార్చుకొని మకార్థర్ విధానాన్ని అనుసరించే ధోరణిలోకి వచ్చిందని వివిధ వర్గాలవారు భావించారు. "టైమ్స్ హెరాల్డ్" అనే వాషింగ్టన్ పత్రిక "చైనా పట్ల అమెరికా విధానంలో పరివర్తన" అనే శీర్షిక ఇచ్చింది. "సమగ్ర హృదయ పరివర్తన" అని సెనెటర్ హ్వ్యారీ వ్యాఖ్యానించాడు.

డీన్‌రస్క్ ప్రసంగంపై సంపాదకీయం వ్రాస్తూ లండన్ "టైమ్స్" మే 22 న ఈ విధంగా వ్యాఖ్యానించింది:

".. డీన్ రస్క్ ప్రసంగం అమెరికా విదేశాంగశాఖ అనుమతితో జరిగినదీ, అమెరికా ప్రభుత్వ భావాలను ప్రతిబించించేదీ కాకపోవచ్చు అట్లా అయినట్టయితే ఆవిషయం ఎంతత్వరగా స్పష్టంచేస్తే అంత మంచిది.. చైనాపట్ల ఆయన ప్రకటించిన విధానం, లోగడ అమెరికా అనుసరిస్తున్నదే ననటం అసంభవం ... సెనేట్ ఎదుట జనరల్ మార్షల్, జనరల్ బ్రాడ్లీ సాక్ష్యం ఇచ్చినపిదప జనరల్ మకార్థర్ విధానాల నిరాకరించినట్లేకాక అమెరికా బ్రిటనుల విధానాలలో ఆ భేదవ్యత్యాసం లేనట్టుకూడా కనబడింది...రస్క్ ప్రకటించిన భావాలు ముఖ్య విషయాలలో జనరల్ మకార్థర్ భావాలతో సామ్యం కలిగి ఉన్నవి... ఆయన ఉద్దేశంలో, చైనా ప్రజలు తమ స్వాతంత్ర్యం కొరకు పోరాడ గలరన్న ఆశపై అమెరికా విధానం అమలు జరుగుతుంది. ఈలోపుగా అమెరికా ప్రభుత్వం జనరల్ చంగ్ కైషేకుకు సహాయం చేస్తూ ఉంటుంది. చైనాప్రజలు తమ స్వాతంత్ర్య పోరాటం సాగించినకొద్దీ ప్రపంచంలోని స్వతంత్ర ప్రజలనుండి అమితమైన సహాయం లభిస్తుందన్న ఆశ ఇచ్చాడు డీన్‌రస్క్.

".. ఈ విధానాన్ని బలపరిచే ఆధారాలేమీ లేవని ముందుగా చెప్పాలి రష్యా చైనాలమధ్య సంబంధం ఉన్నమాట స్పష్టమేగాని చైనా రష్యావలస అన్నది అంత స్పష్టంగా లేదు...వారిపై శాస్వతంగా కత్తికట్టి ఈ రెండు దేశాలమధ్య స్నేహం పెంపొందించటం పశ్చిమరాజ్యాలకు లాభకరంకాదు.. పెకింగ్ ప్రభుత్వం చైనాప్రజలకు ఎంత వరకు ప్రాతినిధ్యం ఇస్తుందంటే.. అంతర్యుద్ధం దాఖలానుబట్టి జనరల్ చాంగ్ కై షేక్ ప్రభుత్వం తరపున కన్న కమ్యూనిస్టుల తరపున పోరాడటానికి ఎక్కువమంది చైనావారు సంసిద్ధులయారు.

"డీన్ రస్క్ విధానాన్ని ఐక్యరాజ్య సమితి ఆమోదించినట్లయితే, కొరియాలో చైనావారు రాజీ బేరానికి వచ్చేదాకానే గాక, చైనాప్రభుత్వం ఓడిపోయి అక్కడ ఇంకొక ప్రభుత్వం ఏర్పడేదాకా కూడా యుద్ధం సాగించవలసి ఉంటుంది. జనరల్ మకార్థర్ కూడా ఇంతదూరం పోలేదు "

మే 22 మంగళవారంనాడు వాషింగ్టన్‌లోని లండన్ "టైమ్స్" విలేఖరి డీన్‌రస్క్ ప్రసంగం గురించి వ్రాస్తూ, అమెరికా విధానంలో మార్పేమీ లేదని అమెరికా విదేశాంగశాఖ తెలిపినట్టు చెప్పాడు. వాషింగ్టన్‌లోని విదేశీయ రాయబార వర్గాల వారంతా అమెరికా విదేశాంగ శాఖను డీన్ రస్క్ ప్రసంగం గురించి ప్రశ్నించారు

అమెరిగా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ సెనేట్ విచారణలో సాక్ష్యం ఇస్తూ డీన్ రస్క్ ప్రసంగంలో కొత్త విధానం ప్రతిపాదించబడలేదనీ, కొంత కాలంగా అమలులో ఉన్న విధానాన్నే ఆయన పునరుద్ఘాటించాడనీ అన్నాడు. దీనిపై వ్యాఖ్యానిస్తూ, లండన్ "టైమ్స్" వాషింగ్టన్ విలేఖరి ఈ విధంగా అన్నాడు:

"16 మాసాల క్రితం నేషనల్ ప్రెస్ క్లబ్బులో మాట్లాడుతూ డీన్ ఎచిసన్, చంగ్ కైషేక్ తనకు మిగిలిన బలాలతో ఫార్మోజా దీవిలో తల దాచుకొన్నాడనీ, చైనాప్రజలు తమకుగల అపారమైన సహనాన్ని పూర్తిగా కోల్పోయారనీ, వారు తమ ప్రభుత్వాన్ని పడగొట్టక పోవడానికి కారణం పడగొట్టటందుకేమీ లేకపోవటమేననీ. అన్నాడు. నేడు డీన్ రస్క్, ఈ ప్రభుత్వమే చైనా ప్రజానీకానికి వాస్తవంగా ప్రాతినిధ్యం వహిస్తున్న దనగలుగుతున్నాడు..."


"డీన్‌రస్క్ ప్రసంగాన్ని అనుమతించిన దెవరు?" అని మే 26 న "న్యూస్టేట్స్‌మన్" పత్రిక ప్రశ్నించింది. ఈ పత్రిక ఈ విధంగా వాదించింది:

'డీన్‌రస్క్ వ్యక్తిగతంగా ఈప్రసంగం చేసి ఉండడం సాధ్యకాదు. డీన్‌రస్క్ ధోరణి మకార్థర్‌ను బలపరుస్తున్నట్టు మకార్థర్ మిత్రులూ, శత్రులూ కూడా ఒప్పుకున్నారు. ఇదే అమెరికా ప్రభుత్వం విధానంకూడా అయితే, యుద్ధం ద్వారా చైనాలో జోక్యం కలిగించుకునే విధానాన్ని అమెరికా మిత్రదేశాలకు మోసంగా అంటగట్టారన్నమాట. పరిమిత యుద్ధం మానేసి డీన్‌రస్క్ విస్తృత యుద్ధాన్ని అవలంబిస్తున్నాడు.

'డీన్‌రస్క్ ప్రసంగంలో విధానపు మార్పు లేదని అమెరికా విదేశాంగశాఖ చేసినవాదం విశ్వసనీయంగా లేదు. విదేశాంగశాఖలో దూరప్రాచ్య విషయాలకు సంబంధించిన అత్యున్నతాధికారి(రస్క్) మాటలను ఆశాఖ ఖండిస్తున్నదా? రస్క్ చెప్పిన ధోరణిలోకి విదేశాంగశాఖ జరుగుతున్నదనటానికి సందేహం లేదు!

మే 27 "న్యూయార్క్ టైమ్స్" పత్రికలో డీన్‌రస్క్ ప్రసంగాన్ని గురించి విపులంగా వ్రాస్తూ ఆర్థర్ క్రాక్ తప్పంతా అమెరికా విదేశాంగశాఖదే నన్నాడు. ఉన్న సంగతి డీన్‌రస్క్ బయటపెట్టాడనీ, విదేశాంగశాఖ తన వాస్తవ విధానాన్ని బయటపెట్టే ధైర్యంలేక అబద్ధాలాడుతున్నదనీ క్రాక్ వాదం. డీన్‌రస్క్ ప్రసంగం వాషింగ్టన్‌లోనూ, లండన్‌లోనూ, ఆసియా రాజధానులన్నిటిలోనూ, ఆందోళన కలిగించటానికి రెండు కారణాలుండవచ్చునని ఈయన అన్నాడు: ఒకటి, ఈ ప్రసంగం

(48-వ పేజీ చూడండి)



రే మాణిక్యం నువ్వు నాకోపని
చేసిపెట్టాలి"

"ఏమిటది ?"

"చెప్తానంటే చెపుతాను"

"చెప్తే చేస్తాను"

"తీరా నే చెప్పాక చెయ్యనంటే ?"

"అనను"

"అనవని నాకు రుజువెట్లా ?"

"అంతమాత్రం నేనంటే నమ్మకం లేకపోతే ఎట్లా ? చెయ్యదగని పని చెబుతానా నీకు? నామంచి తనం నీకు తెలీదూ ?"

"సరే, చెప్పు"

చేస్తావన్నమాటేనా, సంతోషం-మరి, నువ్వు అక్కడికి వెళ్లి నా విషయం చెప్పి రావాలి !"

"ఎక్కడికి ?"

"ఆ చంద్రంగారింటికి-"

"చంద్రం ఎవరు ?"

"నీకు తెలీదా ?"

"తెలీదు"

"నే చెప్పలేదూ ?"

"చెప్పలేదు"

"చెప్పనేలేదూ ? అయితే యెట్లా మరి ? ఆ అమ్మాయి వున్నది చూచావూ, పేరు కమల-అని ! ఆవిడతండ్రి చంద్రంగారంటేను నావిషయం ఆయనతో చెప్పి, వివాహానికి వొప్పించాలి-"

"బాగుంది పని, నేను చెయ్యను-"

"పిడుగా, చేస్తానంటివే ?"

"చేస్తానని నేను వాగ్దానం చెయ్యలేదు"

"నువు చేసినట్టే భావించాను నేను-"

"భావించివుండవచ్చు, అది నాతప్పు గాదు ! అయినా, ఒకవేళ మాటయిచ్చినా, -అది నాకు గుర్తు లేదనుకో-"

"నువ్వింత అబద్ధాలకోరువనుకోలేదు !"

"ఎందుకనుకోలేదు ? నీకు నేను అబద్ధాలాడనని చెప్పానా ? పైగా నేను హరిశ్చంద్రుడిని గాను, కనీసం అతడి ఆరాధకుడిని గాకపోతిని !"

"పోనీ, నీవ్యక్తిగత అభిప్రాయాలు నాకెందుకు ? ఈపని నాకు నువు చేసిపెట్టాలి ? నిన్నే నమ్ముకునున్నాను-"

"నే నీపని చెయ్యజాలను-"

"ఎందుకని ?"

"నే నెవరినని యీపని చేయుటనిక ?"

"నా స్నేహితుడివి !"

"నువ్వెవరు ?"

"పెండ్లికొడుకును-"

"అబ్బాయ్, అసలే నాది తిరుగుడు బుర్ర. నావల్ల యీ విషయాలు పూర్తి అయ్యేవైతే యిప్పటికి అధమం పాతిక పెళ్లిళ్లయినా చేసుకునుందును !"

"నీకెక్కడుగా యిది, నాకు! నాకోసం నువ్వొళ్లు. ఈపని నీవల్ల తప్ప, మరెవ్వరి వల్లా గాదు; ఆసంగతి నాకు తెల్సును ?"


"నీకు తెల్సినంతమాత్రాన యీపని కాదోయ్! పెళ్లంటే మహా మురిసిపోతావు గాని, నీదగ్గర యేవున్నట్లు వివాహ యోగ్యతలు ?"

"లేకేం ? నాది పెళ్లియీడు. కమలకూ అంతే !-"

పెళ్లియీడువాళ్లందరికీ పెళ్లి అవుతుందా? మరి నాకెక్కలేదేం ?"

"నువు చేసుకోనన్నావు. పోనియ్-కమలా నేనూ ప్రేమించుకున్నాం-"

(20 వ పేజీ చూడండి)



దం రోజుల క్రిందట కొద్దిగా పని కలిగి నేను మద్రాసు వెళ్లవలసి వచ్చింది. మా ఊరి రైల్వేస్టేషనులో నేను మద్రాస్ మెయిల్ నందలి ఒక 3వ తరగతి పెట్టెలో ఎక్కినాను. ఎక్కి మామూలు ఆచారం ప్రకారం కొంచెం సేపు నిలబడుకున్నాను, కొంతసేపటికయినా ఎవరయినా చోటివ్వక పోతారా అని.

ఇంతలో ఒక అరవ సోదరుడు కాళ్లు బారజాపుకొని బెంచి పొడుగునా ప్రక్క వేసుకొని నిద్రపోవడం నేను గమనించినాను. కొంచెం సేపయిన తర్వాత అతడు లేచి ప్రక్కనున్న ఒకరితో 'యిది యే స్టేషను?' అని ప్రశ్నించినాడు. ప్రక్కనున్నవాడు అతనికంటె యేమాత్రం తక్కువ తినలేదు. "పాలిబంటు క్రింద మాల బంటు" అన్నట్లు అతడు నన్ను ప్రశ్నించినాడు. కొద్దిగా అరవం అర్థం చేసుకోగలను కాబట్టి నేను "తాడిపత్రి" అని చెప్పినాను. అతడు మళ్లీ ప్రశ్నించినాడు.

'నీరు తమిళులా'!

"ఆంధ్రులం"

'తమిళం వచ్చునా?'

'ఆ-సుమారుగా వచ్చు'

'అయితే కూర్చోండి'- ఆ 'అయితే'లో ఆత్మాభిమానం వెల్లుబికింది.

వంటనే సమయంకోసం యెదురుచూస్తున్న నేను అతడు చూపించిన ఆసనంపై కూర్చున్నాను.

ఇదంతా జరిగేటప్పటికి రైలు తాడిపత్రికీ కొండాపురానికి మధ్యపరుగిడుతూంది.

కొంత సేపటివరకు ఆపెట్టను నిశ్శబ్దం ఆవహించింది. మొదటి తమిళుఁడేదో మాట్లాడాలను కున్నాడు. కాని నావైపు తిరిగి చూచి మౌనంగా ఉండిపోయినాడు. అతని ముఖంలో నిరుత్సాహం పూర్తిగా గోచరించింది. కారణ మేమిటో నాకప్పటికే తెలుసు. నా ప్రక్క సీటులో మొదటి తమిళుని యిల్లాలనుకుంటా-తన చిన్న బిడ్డను లాలిస్తూ కూర్చుంది.

నేనొక నాటకం వేస్తామనుకొన్నాను. నిద్రపోయినట్లు నటించినాను.

మొదటి తమిళుడు నన్ను శ్రద్ధతో పరికించినాడు, నేను నిద్రపోయినానని నిశ్చయించిన తర్వాత రెండవ తమిళుని ప్రక్క[illegible] తిరిగి ఆంగ్లంలో అన్నాడు.

"ఆంధ్రుల వెన్నటికీ నమ్మరాదు. వారి[illegible] *Manners* తెలియవు."

"అవును. అది నాకు బాగా తెలుసు.'

"అయితే నీ వతనికి సీటట్లా యిచ్చి[illegible]నావు? అతడు ఆంధ్రుడని చెప్పినాడే?'

"అతనికి తమిళంకూడా వచ్చు.

"తమిళం వస్తే యేమయ్యా! తెలుంగవారు తెలుంగువారే. అందులో యిప్పుడు మనం వచ్చేదంతా రాయలసీమ. రాయలసీమ వాళ్లు మరీ మోటు వాళ్లు."

"కాని అతని ముఖం చూస్తే అతడు అట్లాంటివాడు కాడనిపిస్తుంది"

"ఎట్లాంటి వాళ్లయినా ఆంధ్రుల వెన్నటికీ నమ్మరాదు. రైల్వే కంపార్టుమెంటులో వాళ్లకు చోటివ్వరాదు."

"పొరబాటుగా [illegible]నాను. [illegible] దేదో అయిపోయింది."

"ఏం [illegible]యిపోయిందయ్యా! వాళ్ల [illegible] - రౌడీలు - [illegible]" అని [illegible] ప్రశ్న పుట్టగానే "[illegible]..."

ఈమాటలు వినేటప్పటికి నాకు వళ్లు మండింది అతని బుఱ్ఱపగుల గొట్టినా పాపం లేదని పించింది అయినప్పటికీ తొందర పడకుండా యింకా వింటున్నా వారి సంభాషణ

"ఓహో రాయలసీమ వాళ్లు యిట్లాంటి వాళ్లా! అమాయకులు అనుకున్నాను మొన్న వాడున్నాడే-రంగయ్య-వాడన్నా డీ మాటను"

"వాడూ రాయలసీమ వాడే"

"నాకూ అట్లే చెప్పినాడు"

"కాని వాని సంగతి నీకు తెలియదు"

"ఏమి?"

"వానిది కడపజిల్లా అంటే ఒప్పుకున్నాం గాని అమాయకు డంటే ఒప్పుకుంటామా! వాడు వాళ్ల ఊళ్లో ఒకణ్ణి ఖూనీచేసినాడు కేసు పెట్టుతారని మరుక్షణమే మద్రాసులో వ్రాలినాడు. ఇప్పటికీ వానిపై అరెస్టు వారంటు ఉంది"

"అయితే మరి పట్టివ్వరాదూ?"

"ఇప్పుడు చెప్తూంటినిగా-ఆంధ్రుల జోలికి పోరాదని నువ్వు ప్పినట్టే నేను చేసిఉంటే వాడు నన్నిప్పుడో ఖూనీ చేసేవాడు"

బెదిరిన లేడివలె కండ్లు నిగడబెట్టి నాడు రెండవవాడు "అట్లనా" అన్నాడు ఆశ్చర్యంగా

"అంతే కాదు వాళ్లింట్లో "శకుంతలమ్మ" అని ఒకతె ఉందికదూ ఆమె యెవరనుకున్నావ్?"

"అది వాని వైఫ్"

"వైఫు కాదు ఈ రంగిగాడు వస్తూవస్తూ నెల్లూరు జిల్లాలో ఎక్కడ్నో దాన్ని తెచ్చుకున్నాడట"

రంగయ్య అనే నాస్నేహితుడొకడు యిప్పుడు మద్రాసులో ఉన్నాడు వాని భార్యపేరు శకుంతలమ్మ అగ్నిసాక్షిగా వాళ్లిద్దరూ పెండ్లిచేసుకున్నారు వాడిప్పుడు మద్రాసులో యెదో ప్రెస్సు కంపోజిటరుగా ఉన్నాడు వాడుండేది మైలాపూరులో బహుశః వాళ్లరంగయ్య వేరే వాడేమో! కనుక్కుందామని (దొంగ) నిద్రలేచినాను

ఆమాటా యీమాటా మాట్లాడినాక నేను ఆంగ్లంలో అడిగినాను

"మీరెక్కడసార్ ఉండేది మద్రాసులో?"

"మైలాపూరు"

"మైలాపూరా! అయితే అక్కడ రంగయ్య అనే ఒకడు మీకేమైనా తెలుసా?"

"తెలియకేం, అతడు మా యింటి పక్కనే ఉన్నాడు"

పైవిధంగా రెండవ తమిళుడు మాట్లాడగనే మొదటి తమిళుని మొహం పాలిపోయింది

"వాడు మా ఊళ్లో ఒకణ్ణి ఖూనీ చేసినాడు శిక్షకుభయపడి అక్కడ దాక్కున్నాడు వానికోసం పోలీసులు అష్టకష్టాలు పడుతున్నారు"

తను కోసిన కోతలు అక్షరాలా నిజమనుకొని తన ముఖం చేటంత చేసినాడు

"అవును అది నాకు ముందే తెలుసు" అన్నాడు గర్వంగా

"వాని కింకా పెండ్లి కాలేదు ఏదో ఉద్యోగం చేస్తున్నాడట"

తమిళునికి నిలువునా కనకాభిషేకం జరిగినట్లయింది "తన మిడుతంభట్ల జోస్యము ఫలించెగదా" అనకొన్నాడు

"పెండ్లి కాకుంటే ఏమయ్యా, నెల్లూరు జిల్లానుంచి ఒకదాన్ని తెచ్చుకున్నాడు దాని పేరు 'శకుంతల' మనిషికి పెండ్లి అనేది యెందుకు? వాడిప్పుడేదో ప్రెస్సు కంపోజిటరుగా ఉన్నాడు

వాడు మారంగయ్యనే అనటానికి సందేహాలన్నీ తీరిపోయినాయి 'ఈ తమిళుడు యింత కోతలరాయుడా!' అనకున్నాను

తరువాత అతడన్నాడు "నిద్రవస్తూందిసార్ నిద్రపోదాము"

నన్నూ నిద్రాదేవి ఆవహించి యుండింగి 'సరే'నని తమిళుని ఆదరంతో మరి కొంత స్థలం చిక్కగా హాయిగా నిద్రపోయినాను

నిద్రపోతూండగనే ఒక T C వచ్చి నన్ను నిద్రలేపినాడు అతడు నన్ను టిక్కెట్టు చూపించమని అడిగినాడు నేను టిక్కెట్టు చూపించినాను

ఏమో చెప్పబోయినాడు-కాని నిదానించి నాముఖాన్ని ఎగాదిగా పరిశీలిస్తున్నాడు

"నువ్వా! ద్వారక్! ఎన్నాళ్ల కెన్నాళ్లకు కనుపించినావయ్యా! యిప్పుడేం చేస్తున్నావ్."

"నువ్వా! రామన్! ఎంతవానివైనావు? మీ వాళ్లంతా బాగున్నారా! నీ కెంతమంది పిల్లలు? మొదలుగా గల ముక్కోటి ప్రశ్న పరంపరలను కురిపించినాను

మా యీ విచిత్ర సంభాషణను విని ఆ యిరువురి తమిళుల ముఖాలు ఏదుపు ముఖాలుగా మారటం నేను బాగుగా గమనించినాను

దీనిని బట్టి రామన్ మాటలకు వీళ్ల ముఖాలకు ఏదోలంకె ఉన్నట్టు బాగాఅర్థమైంది

వంకటరామన్ మా ఊళ్లోనే పుట్టినాడు వాళ్ల తండ్రి మాత్రం మా వూరికి పైవేటు డాక్టరుగా వచ్చినాడు వంకటరామన్ తమిళుడైనా మేమిరువురం ప్రాణస్నేహితులుగా ఉండేవాళ్ళం మేము *II Form* చదివేటప్పుడు వాళ్ళ తండ్రి చనిపోయినాడు తల్లితోపాటు అతడు తిరుచినాపల్లిజిల్లాకు వళ్లిపోయినాడు

ప్రశ్నావళి కంతటికి జవాబులైన తర్వాత నే నతనితో ఏకాంతంగా అన్నాను

"నీవు నన్ను టికెట్టు ఎందుకడిగినావు? డ్యూటమీదనా! మరెందుకైనానా?"

"ఆ-ఏమీ లేదు నీ పక్కనఉన్న తమిళుడు నీవతని భార్యనెక్కడ వలలో వేసుకుంటావో అని భయపడినాడు ఆ విషయం నాతో వచ్చి చెప్పినాడు — తమిళులనే వాత్సల్యంతో ఏదో సాకు చెప్పి నిన్ను వేరే క్యారేజికి పంపేస్తామనుకున్నాను ఇంతలో అది యింకోవిధంగా జరిగింది జరిగినదానికి కోప్పడకు"

వీళ్ళకింత భయ మెందుకో అనుకున్నా ఇంతలోనే మదరాసు సెంట్రలుస్టేషను రాగానే రైలు దిగినాను

మద్రాసులో మా దురోజులు పనిచూచుకొని మా రంగయ్యను చూసిపోదామని వచ్చినాను మాటల సందర్భంలో రైల్లో జరిగిందంత రంగయ్యకు పూసగ్రుచ్చినట్టు చెప్పినాను

నా మాటలన్నీ విని రంగయ్య పకపకనవ్వినాడు

నేనడిగినాను "ఎందుకు నవ్వినావ్?"

"నీతో రైల్లో కోతలు కోసిన రోగ్ మున్నునే అరెస్టయినాడు వాడీమధ్య ఆదోనికి వెళ్లి వస్తూ ఒక పెండ్లయిన అరవ పిల్లను ఎత్తుకొచ్చినాడు"

"అయితే నేను రైల్లోచూచిందిఆమెనే"

"ఆమె భర్తకు మొదటినుండి వీనిపై అనుమానం అందుకని వీనిపైన పోలీసు రిపోర్టు యిచ్చినాడు పోలీసులు పట్టుకొని అరెస్టు చేసినారు"

నేనెప్పుడూ యిట్లవుతుందనుకో లేదు మేమంతా నవ్వుకున్నాం

ఇంతలో "రంగయ్యా" అనుకుంటూ రైల్లో కనబడిన రెండవ తమిళుడు తయారైనాడు నన్ను చూస్తూ "మీరా సార్" అన్నాడు ఆశ్చర్యంగా

"వాణిమాటలు నమ్మి మిమ్మల్నీ రంగయ్యనూ వేరేవిధంగా అర్థం చేసుకున్నందుకు నన్ను క్షమించండి" అని వచ్చీ రాని యింగ్లీషులో అన్నాడు ★

స్వార్థ ప్రత్యాశలు

శ్రీ రావి కొండలరావు

శాంత ఆ రాత్రి చాలా ఆలోచించింది తన అక్కా బావా ఎంతో హాయిగా మాట్లాడుకుంటారు - కబుర్లు చెప్పుకుంటారు - ఇంకా ఏవేవో మెల్లిగా, రహస్యంగా కూడా మాట్లాడుకుంటారు! ఎంత రాత్రయినా ఇద్దరూ వొక్క గదిలోనే పడుకుని ఏమిటో వూరికే మాట్లాడుకుంటారు! వుండి వుండి నవ్వులు కూడా! వాళ్ళిద్దర్నీ చూస్తూ వుంటే శాంతకి ఏం తోచదు. ప్రపంచంలో 'సౌఖ్యం' అనే వస్తువుని పూర్తిగా వీళ్ళిద్దరే అనుభవిస్తున్నారు అని కూడా ఆ అమ్మాయి అనుకుంది తనతో మాట్లాడే వాళ్లూ, పలకరించేవాళ్లూ తన ఈడు అమ్మాయిలే కాని - ఇంకెవరూ మాటాడనే మాటాడరు! ఎప్పుడన్నా వేళాకోళానికి బావ మాత్రం పలకరిస్తాడు మరి తనకీ ఈ సౌఖ్యం వుంటుందా? ఇంకా ఏవో ఆలోచనల్ని మనస్సులో రేపుకుని, కాస్సేపటికి శాంత నిద్రపోయింది!

నిజానికి శాంతకి తన అక్కనీ, బావనీ చూస్తే చాలా సరదా! వాళ్లిద్దర్నీ చూస్తూ అలాగే వుండిపోతుంది వాళ్ళిద్దరి ఆప్యాయతనీ, స్నేహాన్నీ, మాటల్నీ మాత్రమే శాంత చూసింది అవే ఆ అమ్మాయికి ఎంతో నచ్చినై! అక్కా, బావా, రాత్రులు కూడా 'సరదాగా' వుంటారని మాత్రమే తెలుసు! ఆ శ్టే తెలుసుకుందుకు ఆ అమ్మాయికి ఈడేదీ? ఇంకా ఎనిమిదేళ్లే!

శాంతకి వొక్కటే కోరిక బావలాంటి మగాయన తనతో ఎప్పుడూ వుండిపోవాలి- బావలాగా సరదాగా, ఇంకా సరదాగా వుండేమనిషయితే తనకి మరీ ఇష్టం! తనొకమాటు క్లాసులో వొక అబ్బాయిని పెన్సిలు కోసం అని మాటాడితే మేష్టారు పిలిచి 'తప్పమ్మా—మగాళ్లతో మాటాడకూడదు' అని కోప్పడ్డారు 'అబ్బే - మేష్టారికేం తెలీదు మేష్టారు బావలాంటి మనిషే కాదు!' అనుకుంది

శాంతకి పద్దెనిమిదేళ్లొచ్చేసరికి పాపారావు కిచ్చి పెళ్లిచేసేరు అంతవరకూ శాంత పాతజ్ఞాపకాల్ని బొత్తిగా వొదల్లేదు 'పెళ్లి' అని తెలిసిందగ్గిర్నించీ ఆవిడలో ఆనందం మరింత ఎక్కువయింది ఐదారు సంవత్సరాల కిందట ఇరుగు స్నేహితురాళ్ల వల్ల 'పెళ్లి' అంటే ఏమిటో తెలుసుకుంది అది ఎందుకో, మొదలయిన విషయాలు కూడా తెలిశాయి అవి తెలుసుకున్న తర్వాత మొదట్లో కొద్దిగా భయపడ్డది కాని తర్వాత ఆనందంఅంతా అందులోనే వుందనికూడా తెలుసుకున్నది

పెళ్ళయిన తర్వాత పాపారావు శాంతని తీసుకొని పట్నం కాపురానికి వెళ్లిపోయినాడు అంతకుపూర్వం శాంత 'పట్నం' గురించి విన్నది కాని చూడ్డం అదే మొదటిసారి! తనవూరు పల్లెటూరు కాకపోయినా పట్నంమాత్రం కాదు మద్రాసు చూసిన తర్వాత శాంతకి సంతోషం మరీ ఎక్కువయింది బావకంటె పాపారావు ఎన్నిరెట్లో మంచివాడే ననుకుంది

భార్య కాపరానికొచ్చిన మొదటి రోజుల్లో పాపారావు సంతోషంగా అన్నీ తిప్పేడు. పార్కులూ, బీచీ, మ్యూజియమ్మూ, పెద్దపెద్ద రోడ్లూ, దీపాల వెల్తుర్లో మనుషులూ, మంచిమంచి ఇంగ్లీషు సినిమాలూ, ఇవ్వన్నీ చూసినతర్వాత శాంత బ్రహ్మానంద పడ్డది సంవత్సరంవరకూ పాపారావు శాంతని చాలా చక్కగా చూశాడు వొచ్చిన డబ్బంతా ఆవిడ చీరలకీ, జాకెట్లకీ షోకులకే అయ్యేది ఆ సంవత్సరం అంతా శాంత చాలా వుల్లాసంగానే గడిపింది!

మరో రెండు సంవత్సరాలకి శాంత కూతుర్ని ఎత్తుకుంది కూతురు పుట్టిన తర్వాత పాపారావుకి డబ్బుకి చాలా కష్టంగా ఉండేది పాలూ, హార్లిక్సులూ, గ్లూకోజ్‌లూ—డబ్బంతా వీటికింద పోయేది "పోనిండి - నాకింక చీరెలు కొనటం మానెయ్యండి - డబ్బు చాలకపోతే ఏం చేస్తాం మరీ -" అంది వొకనాడు శాంత పాపారావుతో పాపారావు వొప్పుకున్నాడు తనుకూడా ఖర్చు తగ్గించుకున్నాడు 'ఇదివర కిచ్చిన జీతమే ఇప్పుడూ ఇస్తున్నారు అప్పు డిద్దరే కాబట్టి హాయిగా అనుభవించేవాళ్లు-ఇప్పుడు ముగ్గురయ్యారు

ఐదారేళ్ల వరకూ శాంత మళ్ళీ కొత్త చీర కట్టనేలేదు దానికితోడు కరువొకటి బ్రహ్మాండంగా ప్రబలిపోయింది కూతురు పుట్టిన తర్వాత శాంత ఎంతసేపూ ఆ అమ్మాయిని ఎత్తుకోవటం, తల దువ్వటం, గౌన్లు తొడగటం మొదలయిన పనుల్లోనే వుండేది పాపారావుతో పూర్వపుమాదిరి కులాసాగా వుండటంలేదు పాపారావు ఎంతసేపూ ఆఫీసుపనూ అవీ చూసుకునేసరికే పొద్దుపోయేది!

తర్వాతర్వాత శాంత బీచి షికార్లూ, సినిమాలూ మరిచేపోయింది పాపారావు

కూడా బొత్తిగా సినిమాలు చూట్టం మానెయ్యలేదు కాని అప్పుడప్పుడు చూసేవాడు అదన్నా స్నేహితుల ప్రోద్బలంవల్ల!

చిన్నప్పుడు శాంత "పెళ్ళయ్యాక జీవితం సుఖవంతం అవుతుంది" అనే మాట విన్నది ఐతే ఆమాట అబద్ధం కాదు కాని పూర్తిగా నిజంమాత్రం కాదని పెళ్ళయిన ఆరేళ్ళ నాటికి శాంత తెలుసుకుంది జీవితంలో సౌఖ్యం అనుభవించాలంటే పెళ్ళయిన తర్వాతే — ఈలోపుగావున్న 'సౌఖ్యం' ఏమంత చెప్పుకోదగ్గది కాదు ఈ సౌఖ్యం ఎంతసేపూ ఆటలూ పాటలూ, బొమ్మల కొలువులూ తప్పితే స్కూలూ పెళ్ళయినాక యివన్నీ కట్టుబడతయ్ వొక భర్త అనే ఆయన ప్రవేశిస్తాడు అప్పట్నుంచీ ఇక చింతే వుండదు ఏం కావలసినా ఆయన తీరుస్తాడు ఆ సమయంలో ఆయనే భగవంతుడు! ఈ మాటలన్నీ శాంత చిన్నప్పుడు వింటున్నప్పుడు ఎంతో సంతోషపడేది తనకి నిజంగా పెళ్ళవుతుందా?, ఎలాంటి భర్త వొస్తాడు? తన్ని రోజూ సినిమాకి తీసుకెళ్తాడా? చక్కటి చీరలు కొంటాడా? అని అనేక ప్రశ్నలు వేసుకునేది పెళ్ళయింది మొదట్లో భర్త తను అనుకున్నట్టే చాలా మంచివాడు! కాని- ఇప్పుడు మంచివాడు కాడనికాదు శాంత అనేది పూర్వంలాగా సంతోషంగా వుండదు తనకూడా అంతే అయింది చిన్నప్పుడు విన్న మాటల్లో నిజం చాలా తక్కువగా వుందని భావించింది పొద్దున్నే లేచి కాఫీ చెయ్యడం, పిల్లకి నీళ్లు పొయ్యటం, తల గవ్వటం, తను స్నానంచేసి వంటచెయ్యటం—ఇవన్నీ అయ్యేసరికి పన్నెండు గంటలు! ఆయన వొచ్చి మాట్లాడ్డానికే వ్యవధి లేనట్టు ఇంత నోట్లో కొట్టుకుని మళ్ళీ పోయేవాడు భోంచేసి కొంత విశ్రాంతి తీసుకోవటమూ మళ్ళీ కాఫీలూ భోజనాలూ రాత్రి పదింటికి పాపారావు ఇంటికి వొచ్చి భోంచేసి పడుకున్నేవాడు తనుకూడా పగలంత పనిచేసి అలిసిపోయేదేమో అంతే అయేది మరి ఈ దాంపత్య జీవితంలో సౌఖ్యం ఏదీ?—

ఇప్పుడు పాపారావు తెస్తున్న రాళ్లు సంసారానికి ఏమూలా చాలటంలేదు కరువొచ్చిందగ్గిర్నుంచీ అప్పులుకూడా కొన్ని చేశాడు అవి తీర్చటం ఎలాగా అని రాత్రులు ఆ భార్యాభర్తలు వొకటే ఆలోచన!

జయలక్ష్మి ఇప్పుడు పన్నెండేళ్లదయింది రెండో ఫారం చదువుతున్నది ఎంతసేపూ తన చదువూ, స్నేహితులే కాని ఇంట్లో అమ్మా నాన్నా అనే వాళ్లున్నారా అని కూడా మరిచిపోయేది వొకనాడు స్నేహితురాల్తో సినిమాకి వెళ్తానంది పాపారావు గట్టిగా చీవాట్లుపెట్టాడు తనదగ్గిర దమ్మిడీ కూడా లేదన్నాడు జయలక్ష్మి ఏడుస్తూ శాంతమ్మదగ్గిరికి వెళ్లింది చాటున తీసి రూపాయి ఇచ్చి అవాళ సినిమాకి పంపేసింది శాంతమ్మకి జయలక్ష్మిమీద చాలా ప్రేమ పాపారావుకీ వుంది అంతకంటె చాలా ఎక్కువగా శాంతమ్మ జయలక్ష్మిని ముద్దుగా చూసేది!

వొకనాటి రాత్రి శాంతమ్మ దీర్ఘంగా ఆలోచన చేస్తున్నది ఏదో ఈ జీవితంలో సుఖం వుందని తను చిన్నప్పుడు పొరబాటున అనుకుంది నానా చికాకుల్తోనూ ఈ సంసారం ఎలాగో గడుస్తున్నది ఇంత 'చెత్తజీవితం' అని చిన్నప్పుడే తెలిసిపోయి వుంటే ఈ పెళ్లి ఖర్మ తను చేసుకుని వుండునా? శాంతమ్మగారు మరొకటికూడా ఆలోచించింది జయలక్ష్మి పెద్దదవుతున్నది ఆ అమ్మాయికి ఆయనప్పుడే సంబంధాలు చూడాలంటున్నారు కాని తనకి ఇష్టంలేదు తను ఎలాగో మోసపోయి ఈ గోతుల్లో పడ్డది తన కూతుర్ని మాత్రం ఈ జీవితపు అగాధాల్లోకి తోసెయ్యకూడదు తను పడుతున్నలాంటి శ్రమలూ, బాధలూ తన ముద్దుల జయలక్ష్మి కూడా పడాలా? శాంతమ్మ వొక్కసారిగా ఏడ్చింది చిన్నప్పుడు తను తప్పుగా విన్నది జయలక్ష్మికి తన విషయాలన్నీ చెప్తుంది పెళ్లయిన మొదట్లోనే కొంత సౌఖ్యంకాని తర్వాత ఎన్ని కష్టాలో - హాయిగా పెళ్లిలేకుండా వుంటే ఈ బాధలూ శ్రమలూ తప్పుతాయి అని ఎన్నివిధాలో జయలక్ష్మికి బోధపరచాలి అనుకుంది:

జయలక్ష్మికి సంబంధాలు చూస్తున్నానని శాంతమ్మ తండ్రి వుత్తరం రాశాడు పాపారావు ఆ సంగతి శాంతమ్మతో అన్నాడు ఆవిడ నోరు నొక్కుకుంది "వొద్దు జయకి పెళ్లీ వొద్దూ పెడాకులూ వొద్దూ - ఏదో దాన్నలా వుండనియ్యండి!" అన్నది "నీకేం పిచ్చా? పెళ్లిచెయ్యకుండా పిల్లని ఇంట్లో ఎంతకాలం దాస్తావు? నువ్వు దాచినా ఆ పిల్లమాత్రం దాగుతుందా? నీకు పెళ్లయిపోయింది కాబట్టి తెలీదు—" అని పాపారావు నవ్వుతూ వెళ్లిపోయాడు శాంతమ్మకి మళ్ళీ ఏడుపొచ్చింది తనకి పెళ్లయిపోయింది కాబట్టి కూతురి బాధ తనకి అక్కర్లేదు! ఈ మాటలు ఎంత నమ్మదగేగావి వున్నాయో శాంతమ్మ ఏనాడో గ్రహించింది తన గుండెల్లో ప్రాణాలున్నంతకాలం జయలక్ష్మిని వొకడి చేతిలోపెట్టి నరకబాధ అనుభవించనియ్యనని తీక్షణంగా అనుకున్నది

జయలక్ష్మికి పెళ్లయింది భర్తకి పూనాలో వుద్యోగం - వెళ్లిపోయింది శాంతమ్మకి ఇప్పుడు వొంట్లో ఏమీ బాగాలేదు తను చేసిన ప్రతిజ్ఞ ఇలా నెరవేరిందనేటప్పటికి ఆవిడ గుండె చెరువయింది తను ఎంతో చెప్పింది ఏడ్చింది నాన్నతో తను పడ్డ కష్టాలగురించి చెప్పింది అల్లాంటివి మళ్ళీ తెలివున్న దేవత్తా తన కూతురికి చెయ్యొద్దంది ఐతే, లోకం, తన తండ్రీ, పాపారావూ అంతా వొకటయినారు తనొక్కతే వొక మాట! ఎవడికి కావాలి తన మాట? పెళ్లి జరిగిపోయింది - జయలక్ష్మి వెళ్లిపోయింది చూస్తూ చూస్తూ తన కన్న కూతురి గొంతు ఎలా కోసిపారేసింది?

జయలక్ష్మికి పెళ్లయిన మరుక్షణంనుంచీ శాంతమ్మగారు కృంగి కృశించిపోవటం మొదలుపెట్టింది ఎంతసేపూ తన కూతుర్ని కళ్ళారా నరకకూపంలో దించేసేనే అనే చింతవల్లనే ఇలా ఐపోయింది ఆవిడ ఆఖరిదశలో కూడా "నీకు ఎంత ద్రోహం చేసేనమ్మా!" అని కూతుర్ని పట్టుకుని భోరుమని ఏడ్చింది

శాంతమ్మగారు పోయిన తర్వాత పాపారావు మళ్ళీ పెళ్లి చేసుకోలేదు అల్లుడింట్లోనే వుంటున్నాడు శాంతమ్మగారు పోతూపోతూ జయలక్ష్మికి వొ మాట చెప్పింది "నేను ఎలాగో తెలియక నిన్ను గోతిలోకి దింపాను నువ్వయినా నీ సంతానాన్ని జాగ్రత్తగాచూడు నాలాగ వాళ్ల గొంతుకలు చూస్తూచూస్తూ పిసికెయ్యకు!" ఈ మాటలు శాంతమ్మగారు జయలక్ష్మితో మరీ మరీ చెప్పింది

జయలక్ష్మి భర్తకూడా ఏమంత డబ్బున్నవాడుకాదు మామగారూ, తండ్రీ అందరూ తననెత్తినే ఎక్కేసరికి ఆయన నెత్తి మాడిపోయింది జయలక్ష్మికూడా తల్లిలాగే కష్టాల్తో జీవితం వెళ్లబుచ్చుతున్నది

శాంతమ్మగారి జీవితానికీ జయలక్ష్మి జీవితానికీ అట్టే ఏమీ భేదంలేదు శాంతమ్మ ఇరవైనాలుగంటలూ విచారంతో బాధపడేది జయలక్ష్మికి అంత విచారం లేదు జయలక్ష్మి భర్త నెలకి మూడొందలు సంపాయిస్తాడు అందులోనే తన తమ్ముడి చదువుకి కొంత వినియోగించాలి - మామగార్నీ, తండ్రినీ పోషించాలి తనూ, తన కుటుంబమూ చూసుకోవాలి! జయలక్ష్మి వొకటను

(15-వ పేజీ చూడండి)

భవిష్యత్తు

'తాత్రాజీ'

[ఈ నాటిక ఒక యువకుడి మెదడులో జరుగుతుంది అంచేత తెర యెత్తడం, దించడం వుండదు]

(1961 సం॥లో మూడవప్రపంచయుద్ధం ముగిసింది ఆ యుద్ధంలో కేవలం యాటం బాంబులే వుపయోగింపబడటంవల్ల కొన్ని దేశాలు నాశనమై యెడారులుగ మారి పోయేయి జనాభా పల్చబడిపోయింది కాని ప్రకృతి స్తంభించిపోలేదు నాగరికత పూర్తిగా నశించలేదు)

1 వ సీను

ఒక బైరాగి, యిద్దరు వృద్ధజీవులు ప్రవేశిస్తారు బైరాగి తత్వం పాడుతూ వస్తాడు

బైరాగి "జీవు లెనుబది నాల్గులక్షులు
చావు పుట్టుకలిక్కడా
ఎవరుచేసిన పాపకర్మము
లనుభవించే దక్కడా "

1 వ వృద్ధజీవి ఎవరు నాయనా నీవు? నిశ్చింతగా తత్వాలు పాడుకుంటు న్నావు?

2 వ వృద్ధజీవి ఈ చుట్టుప్రక్కల మేమిద్దరమే మిగిలాం నీ కిక్కడ భిక్షం వేసేవా రెవరూ లేరు

బైరాగి జెయ్ సీతారామ్! నాయనా నేను భిక్షంకోసం రాలేదు యుద్ధంలో చావగా మిగిలిన వాళ్లకి తత్వబోధన చేయ డానికి బయలుదేరేను యేనాటికైనా యీ వేదాంతమే శరణ్యం మిగిలినదంతా వట్టి మిధ్య మాయ!

2 వృ॥జీ ఇక్కడ మీ తత్వాలు విన డానికి యెవరూ మిగల్లేదు ఈ ప్రాంతంలో శ్మశానం మాత్రం మిగిలింది

బైరాగి: జెయ్! సీతారామ్! (అని తత్వంపాడుకుంటూ వెళిపోతాడు)

1 వృ॥జీ ఇపుడు టైమెంతయి వుంటుంది?

2 వృ॥జీ జీవితంలో సాయంకాలం గడుపుతున్న మనకి టైముతో నిమిత్త మేముంది? అందుకని నా గడియారాన్ని పగలగొట్టేసేను ఇక మనం రాత్రికోసం యెదురుచూస్తూ కూర్చోడమే ఇంతమంది యువకుల్ని పొట్టబెట్టుకున్న యుద్ధం, మనల్ని యెందుకు వదిలిందాఅని ఆలో చిస్తున్నా

1 వృ॥జీ అంత నిరాశగా మాట్లాడతా వేం? నా కింకా జీవితంమీద ఆశవుంది. యాటంబాంబులని మించిన మానవుడు వుద్భవిస్తాడని నా కెందుకో నమ్మకం కలుగుతూంది

2 వృ॥జీ ఇంత భయానకమైన యుద్ధం జరిగిం తర్వాత కూడా నీ భ్రమ తెరలు తొలగిపోలేదు ఈ యాటం యుగంనుండి మళ్లీ మానవుగు వెనక్కి తగ్గి, తిరిగి మాన వత్వంలోకి వస్తాడనుకోవడం వట్టిభ్రమ శాస్త్రం ద్వారా సత్యాన్ని అన్వేషిస్తూ మానవుడు చివరికి తన మానవత్వాన్నే కోల్పోయేడు తిరిగి బయటపడతాడనే నమ్మకం నాకు లేదు

1 వృ॥జీ ఏమో, నాకు మాత్రం ఆ నమ్మకం కలుగుతూంది ఇంత దారుణమైన యుద్ధం జరిగిన తర్వాత అభాగ్యులైన యీ సామాన్యజనుల ఆత్మానుభవాలలోనుండీ, నిస్సహాయులైన యీ శిశువుల ఆక్రందనాల నుండీ విగ్జితమైన యీ స్త్రీ లోకపు ఆవేదననుండీ ఒకజ్యోతి వెలువడుతుందనే నా నమ్మకం సర్వదయామయుడైన ఆ భగవంతుడే వుంటే, ఆ జ్యోతిని వెలిగించ కుండా వుండగలడా?

2 వృ॥జీ . ఈ యుద్ధాలని చూస్తూవుంటే నాకు దేవుడిమీద నమ్మకం పోతూంది

2 వ సీను

యుద్ధంజరిగిన ఒక ప్రదేశం అంతా శవాలతో నిండిపోయి వుంది రాంబందులు, నక్కలు అక్కడక్కడ శవాల్ని పీక్కుని తింటున్నాయి ।ఒకదానిప్రక్క నొకటి పడివున్న రెండుశవాల ఆత్మలు ఆవలించు కుంటూ లేచాయి

1 ఆత్మ ఏవూరు మీది? కొత్తగా కన బడుతున్నావ్?

2 ఆత్మ మాది కొరియా దేశం మీది?

1 ఆత్మ మాది ప్యారాదేశం

2 ఆత్మ మనిద్దరం యిక్కడెలా కలిశాం?

1 ఆత్మ పిచ్చివాడా! యిది మృత్యుదేవత వీరవిహారం చేసిన రంగస్థలం మీ సైన్యాలూ, మా సైన్యాలూ యిక్కడ ఢీకొన్నాయి మనిద్దరం ఒకళ్లనొకళ్లం పొడుచుకొని చంపుకున్నాం

2 ఆత్మ నన్ను చంపింది నువ్వేనా? నే నేం అపకారం చేసేను నీకు?

1 ఆత్మ అదేప్రశ్న నేనూ నిన్ను అడగ వలసి వస్తుంది

2 ఆత్మ యెంత తెలివితక్కువగా ప్రవర్తించాం కొన్నివేల మైళ్లదూరంలో బ్రతుకుతూ, ముక్కుమొహం యెరక్కపోయినా, యిక్కడ కలుసుకొని జీవిత వైరుధ్యం వున్నవాళ్లలాగ పోట్లాడుకొని మన జీవితాల్ని అంతం చేసుకున్నాం చుట్టూ పడివున్న యీ లక్షలాది శవాల చరిత్ర యింతేనేమో! యెంత అపచారం జరిగింది!

1 ఆత్మ: ఇపుడు విచారించి ప్రయోజనం లేదు

2 ఆత్మ' ఇదంతా యెందుకు జరిగింది? నా కేమీ అర్థం కావడం లేదు

1 ఆత్మ. మూడవ ప్రపంచయుద్ధం జరిగి యిపుడే ముగిసింది ఆ యుద్ధంలో పాల్గొన్న దేశాలు అలిసిపోయి, జీవశక్తిలేక సంధి పత్రాలమీద సంతకాలుకూడా చేసుకో లేకుండా వున్నాయి

2 ఆత్మ సంధిపత్ర లెవరికోసం? ఇంకా యెవరు మిగిలేరని?

1 ఆత్మ పిచ్చివాడా! యుద్ధాలు జరిగితే అందరూ చనిపోతారనుకుంటు న్నావా? చనిపోయేది మనలాటి సామాన్య

ప్రజగే మన శవాలమీద భవనాలు నిర్మించుకొని యీ శ్మశానాల్ని యేలుకోడానికి యింకా జనం మిగిలేవున్నారు యేయుద్ధం జరిగినా ఆ యుద్ధానికి మూలకారకులైన రాజకీయ వేత్తలూ, మిలిటరీ సేనానులు, వర్తకశిఖామణులు వీళ్లెప్పుడూ మిగులుతూనే వుంటారు

2 ఆత్మ: అయితే యీ యుద్ధం యెందుకు జరిగినట్టు?

1 ఆత్మ: అన్ని యుద్ధాలలాగనే యిది కూడా మానవ స్వాతంత్ర్యంకోసం, అభ్యుదయంకోసం, ప్రజాసామాన్యాన్ని వుద్ధరించడంకోసం జరిగినట్టే లెఖ్ఖ!

2 ఆత్మ ఇదేనా వుద్ధరించడం!

1 ఆత్మ: రాజకీయవేత్తల దృష్టిలో ప్రజల్ని వుద్ధరించే విధానం యిదే

2 ఆత్మ ఇంతకీ యీ యుద్ధంలో ఎవరు గెలిచినట్టు?

1 ఆత్మ (పేలవంగా నవ్వి) మంచి ప్రశ్న వేసేవు ఇంతవరకూ జరిగిన యుద్ధాలకే, యీ యుద్ధానికీ తేడా అదే ఈ యుద్ధంలో యెవరు గెలిచారో యిరుపక్షాల వాళ్లకీ అర్థంకావడం లేదు

3 వ సీను

(కొంతమంది యువకులు బృందగానం చేస్తూ జై జై నినాదాలతో ప్రవేశిస్తారు 1 వ సీనులోని ప్రదేశంలో ఆగి అక్కడ మీటింగు జరుపుతారు వృద్ధజీవులు ఆ మీటింగ్‌కి హాజరవుతారు)

యువక నాయకుడు (వుపన్యసిస్తున్నాడు) సోదరులారా! మన పేరిట మరొక ప్రపంచయుద్ధం జరిగి ముగిసిపోయింది ప్రపంచంలోని కష్టజీవులంతా ఒక పెద్ద దగాలో పడిపోయేరు ఇకముందు యిటువంటి అక్రమం జరగడానికి వీల్లేదు రాజకీయవేత్తల దురహంకారానికీ, మిలిటరీ సేనానుల రక్తదాహానికీ ప్రజలు తమ జీవితాల్ని బలియివ్వడానికి నిరాకరించాలి రాజ్యాంగాలని రాజకీయవేత్తల చేతులలో అప్పజెప్పి వూరుకున్నాం వాళ్లు మన జీవితాలతో జూదమాడుతున్నారు సోదరులారా! లేవండి ప్రపంచాన్ని వుప్పెనగా ముంచేసే వుద్యమాన్ని లేవదీయండి కష్టజీవులంతా యేకమై యుద్ధాలకి తమ జీవితాన్ని బలియివ్వమని ఐక్యకంఠంతో చాటండి

ప్రపంచంలో మహావుద్యమం బయలుదేరింది అసహాయులైన శిశువుల ఆక్రందనాలకీ, వియోగాలతో గుండెలు బ్రద్దలైన స్త్రీల హృదయావేదనలకీ, మధురజీవిత స్మృతులతో మృత్యుదేవతని కౌగిలించుకున్న యువకుల జీవితాశయాలకి సమాధానం యీ వుద్యమం

1 వ వృద్ధజీవి: చూశావా? నా కలలు నిజమవుతున్నాయి ఈ భయానక అంధకారంలోనుండి ఆశాజ్యోతి వెలువడుతుందని నేను చెప్పలేదూ? మానవత్వంలోనూ, మానవుడి భవిష్యత్తులోనూ నమ్మకంవున్న వాళ్లు యీ యుద్ధంలో కొంతమంది మిగిలేరన్నమాటే!

2 వ వృ॥జీ పిచ్చివాడా భ్రమపడుతున్నావు ప్రతి యుద్ధానంతరం యిటువంటి వుద్యమాలు బయలుదేరుతూనే వచ్చాయి ఈ వేడి చల్లారగానే యీ కష్టజీవులంతా మళ్ళీ తమ దైనందికపు జీవిత మరల్లో పడి, యీ ఆశయాలని విస్మరించి మళ్ళీ వచ్చే యుద్ధాలకి ఆహుతి అవుతూంటారు

1 వ వృ॥జీ నువ్వు పొరబడుతున్నావు ఇంతకుముందు బయలుదేరిన వుద్యమాలన్నీ ఆ యుద్ధాల్ని ప్రేరేపించి, నడిపిన వాళ్లే మొసలి కన్నీళ్లతో లేవదీసిన వుద్యమాలు ఇపుడలా కాదు ఈ వుద్యమం యుద్ధానికి ఆహుతి కాగా మిగిలిన యువక కష్టజీవుల వుద్యమం. ఇది తప్పకుండా యుద్ధాల్ని నిర్మూలిస్తుంది

2 వృ॥జీ ఏమో, నాకు నమ్మకం లేదు

(ఇంతలో మీటింగ్‌లో కోలాహలం జరుగుతుంది కొంతమంది యువకులు ఒక వ్యక్తిని బంధించి తీసుకువస్తారు; మాసిన గడ్డం, చిరిగిన గుడ్డలూ - వ్యక్తి అసహ్యంగా వున్నాడు నిర్లిప్తంగా యేదో ఆలోచిస్తున్నాడు)

యువక నాయకుడు: యెవరతను! ఎందుకు బంధించారు?

ఒక యువకుడు ఇతనెవరో సైంటిస్ట్ అట! యాటంబాంబుని నిర్మించింది నేనేనని సిగ్గులేకుండా చెప్పుకుంటున్నాడు. ఇతడు మానవ విరోధి!

("సైంటిస్ట్! యాటంబాంబు నిర్మాత! మానవ విద్రోహి! చంపండి! నరకండి!" అని మీటింగులో కేకలు యువకనాయకు డేదో చెప్పబోతున్నాడు కాని ప్రజలు వినిపించుకోలేదు ఆ సైంటిస్టుని కర్రలతో మోది చంపేసేరు)

యువకనాయకుడు (గద్గద స్వరంతో) సోదరులారా! యిపుడు మరొక అపచారం చేసేరు మీ ఆవేశంలో విచక్షణ కోల్పోయి, నిరపరాధియైన ఒక వ్యక్తి జీవితాన్ని అంతంజేశారు

ఒకయువకుడు యాటంబాంబుని నిర్మించినవాడు నిరపరాధి యెలా అవుతాడు?

యు॥నా అక్కడే మీరు పొరబడుతున్నారు యీ సైంటిస్టుని చంపినంత మాత్రాన మనం యాటంబాంబుని నిర్మూలించలేము ప్రపంచంలోని సైంటిస్టులందర్నీ నిర్మూలించినా యాటంబాంబు నిర్మూలంకాదు ఆ బాంబుని నిర్మించిన మనస్తత్వాన్ని, నిర్మింపజేసిన పరిస్థితుల్ని మనం నిర్మూలించాలి ఈ సైంటిస్టుచేత యాటంబాంబు నిర్మింపజేసిన ఆ రాజకీయ వేత్తల మనస్తత్వాన్నీ, ఆ బాంబుల్ని ప్రయోగించిన సైనిక ప్రవీణుల్నీ మనం నిర్మూలించాలి.

(బైరాగి తత్వం పాడుకుంటూ ప్రవేశిస్తాడు)

"ఏమి జన్మము, యేమి జీవనమూ
ఈ మాయ కాయమూ "

(పాడుకుంటూ వచ్చి అక్కడ పడివున్న సైంటిస్టు శవాన్ని చూసి అట్టహాసంగా నవ్వుతాడు ఆ నవ్వులో పిశాచత్వం ప్రతిధ్వనించింది)

బైరాగి జెయ్, సీతారామ్! నాయనలారా! యీ ప్రపంచం వట్టిమాయ! ఈ యుద్ధాలు వట్టమిథ్య! యీ వుద్యమాలు వట్టిభ్రమ!

యు॥నా ఈ తత్వాలూ, యీ రకం వేదాంతం నమ్మకండి వాళ్లు చెప్పేదేమిటో వాళ్లకే తెలియదు ఈ యుద్ధం వట్టమిథ్య అంటున్నాడీ బైరాగి మన రక్తమాంసాలతోనూ, కన్నీటిధారలతోనూ, ప్రక్కలైన హృదయాలతోనూ యీ యుద్ధాన్ని అనుభవించాం ఇది మిథ్య యెలా అవుతుంది?

ఒక యువకుడు ఓస్వామీ! నీ తత్వాలు మా కక్కర్లేదు వెళ్లి, తెలుగు సినిమాలలోనూ, మూడవ తరగతి రైలుపెట్టెల్లోనూ పాడుకో మాకు మానవుడిలోనూ, భవిష్యత్తులోనూ నమ్మకముంది ఇక్కడ నీకు స్థానం లేదు

బైరాగి జెయ్! సీతారామ్! నాయనలారా! నాకెక్కడా స్థానంలేదు ఆ పరమాత్మ సాన్నిధ్యమే నాకు గమ్యస్థానం శెలవు

"మూన్నాళ్ల ముచ్చటకు మురిసేవు చిలకా" అని పాడుకుంటూ వెళ్లిపోతాడు

★

వ్యర్థపుటాశలు

(12-వ పేజీ తరువాయి)

కుంది తన తండ్రి వందరూపాయలు సంపాయించి తెచ్చినా తన సంసారం ఆనాడు తిన్నగా లేదు ఈనాడు తనభర్త ఎంత తెస్తున్నా చాలకుండాపోతున్నది 'అన్ని సంసారాలవాళ్లూ అలాగే బాధ పడుతున్నారు కాబోలు' అనే నిజాన్ని కూడ బలుక్కుంది జయలక్ష్మి తన తల్లిలాగా 'సంసారాన్ని చూస్తూ' ఏడవలేదు చిన్నప్పుడు తనస్కూలూ, స్నేహితులూ, ఆనందం తలుచుకొని విచారించేది అలాంటిది మళ్లీరాదు! ఆ రోజుల్లో తను అనుభవించిన మనోహరమయిన ఏళ్లకోసం ఎన్ని ఏళ్లు తపస్సు చెయ్యాలి? తల్లి చావూ, ఆవిడ ఆఖరి మాటలూ జ్ఞాపకం వొస్తున్నప్పుడు జయలక్ష్మి కళ్లు నీళ్లతో నిండేవి!

తల్లి మాటప్రకారం జయలక్ష్మి తన పిల్లల గొంతుకలు ఛస్తే పిసికెయ్యననుకుంది జయలక్ష్మి వొక్కత్తే తనతల్లికి బిడ్డ! కాని జయలక్ష్మికి ముగ్గురు కూతుళ్లు వరసగా పుట్టారు దీంతో ఆవిడకి మరీ 'దీని గావుండేది తల్లిమాట చెల్లించగలనా అని బాధపడేది

పెద్దమ్మాయికి పదహారేళ్లకే పెళ్లయింది జయలక్ష్మి విచారించింది ఈ జీవితపు గోతుల్లో తెలియక తనతల్లి దిగింది - తెలియకే తనూ దిగింది - తెలిసి తనకూతుర్ని దింపింది! అందుకే విచారం! తనకికూడా తండ్రీ, భర్తా, లోకం ప్రతికూలం వహించారు ఆనాడు శాంతమ్మమాట ఎంతమంది విన్నారో ఈనాడు జయలక్ష్మి మాటా అంతమందే విన్నారు!!

జయలక్ష్మికి ముగ్గురు కూతుళ్ల తర్వాత వొక పిల్లాడు పుట్టిపోయినాడు తర్వాత మరి పిల్లలు కలగలేదు తల్లిమాటలు ఎంతో నిజం అని తను నమ్మింది తన సంతానాన్ని చక్కదిద్దుకోవాలనుకుంది — కానీ వీలులేకపోయింది!

ఐతే జయలక్ష్మికూడా తన ముగ్గురు పిల్లలకే సంసారపు కష్టాల్ని చెప్పింది వాళ్ల సంతానాన్ని ఖూనీ చెయ్యొద్దంది వాళ్లమ్మమ్మా, తనూ ఎంత ప్రయత్నించారో — లాభం ఎలా లేకపోయిందో చెప్పింది వాళ్లనిమాత్రం ఇల్లాంటి పనులు చెయ్యొద్దని బ్రతిమాలుకుంది ఇంతేనా వెధవ జీవితం? ఇవ లోకం? లోకానికి కష్టసుఖాలు నాటవు కాని తనకు బాగా నాటుకున్నాంయ్! జయలక్ష్మి తన కూతుళ్లన్నా ఇలాంటి చెత్తపన్లు చెయ్యరని ఎంతో ఆశ పెట్టుకున్నుంది

జయలక్ష్మి భర్తపోయిన ఆరేళ్ళకి పోయింది కూతుళ్లతో మళ్లీ మళ్లీ ఆమాటలే అంటూ మరీ తన జీవితం చాలించుకున్నది

కాని జయలక్ష్మి మాటలు అడ్డు తిరిగినై! కూతుళ్లకూతుళ్లకి పెళ్లిళ్లయిపోతున్నై వాళ్ల సంతానాలకీ ఐపోతున్నై! అంతే! అలాగే ప్రతీ తరానికీ పరిపాటయిపోయింది అదొక మామూలుగా మారింది తాము అనుకున్నట్టు ఈ లోకంలో ఏదీ జరగదని చచ్చిన శాంతమ్మ జయలక్ష్మి అనుకోలేరు! వాళ్ల సంతానాలన్నా తమలాగా కష్టాల్లో వుండరనే ఆశలుకూడా వాళ్లని వొదల్లేదు!!

★

"అబ్బీ, నీకు గ్రహణశక్తి బొత్తిగా లేదు."
"అంటే?"
"అదే!"

* * * *

"మేస్టరుగారూ, నా కాంపోజిషను కింద ఏదో రాశారు, తెలీటం లేదండీ"
"నీ దస్తూరీ ఇంకా స్పష్టంగా ఉండాలని రాశాను"

దేవుడులేని గుడి

శ్రీ మధురాంతకం రాజారాం



1

[కాలం 1948 డిశంబర్ 25 వ తేది సాయంత్రం 4½ గం గ్లాస్ ఫ్యాక్టరీ మేనేజర్ కృష్ణయ్యపంతులుగారి మేడలో ఒక గది అతని కుమారుడు రామచంద్రమూర్తి కుర్చీలో కూర్చొని ఉంటాడు వయసు 25 ఖద్దరు పైజమా, అదే జుబ్బా చేతిలో ఏదో పుస్తకం తెరచుకొని ఉంటుంది పరధ్యానంగా ఆలోచిస్తుంటాడు ప్రవేశం కృష్ణయ్యపంతులు వయస్సు 48 శరీర దారుఢ్యంవలన 40 ఏండ్లవాడుగా గోచరిస్తాడు]

మూర్తి (లేచి) కూచోండి నాన్నా! (చిరునవ్వుతో) ఏదో పెద్ద ప్లానుతో వచ్చినట్టున్నారు

పంతులు ఆఁ ఏముందిలేరా! నీ స్టడీ రూంను చూడాలని చాలా దినాలనుంచి కోరిక (చుట్టూఉన్న బీరువాల్ని కలయజూచి) ఎన్ని పుస్తకాలు కొన్నావురా? అసలు వీటినంతా ఎన్ని జన్మల్లో చదువగలం?

మూర్తి మీరన్నది నిజమె నాన్నా, ప్రపంచంలో మానవుడు ఆర్జించవలసిన జ్ఞానానికి, అతనికి ఉన్న ఆయుష్కాలం చాలా స్వల్పమని గొప్పగొప్పవాళ్లే అంటున్నారు ఎన్ని పుస్తకాలు చదువగలం? ఎన్ని భాషలు నేర్వగలం? ఎన్ని దేశాలు చుట్టగలం?

పంతులు మూర్తీ! ఇదంతా ఒక పిచ్చి మన కండ్లముందరే చూడు తిన తిండిలేక, కట్ట బట్టలేక జీవితంపైన్నే విరక్తిగల్గి ఎందరు ఆత్మహత్య చేసుకోవడంలేదు? మానవుని ఆయుష్కాలం చాలా స్వల్పమని నీ వంటున్నావు కానీ దానిపైన్నే విసుగుతో కొందరు పచ్చి గొంతుల్ని తెగగోసుకుంటున్నారు సరే సరే! ఈలాంటి విషయాల్ని నీవంటి సైకాలజీ లెక్చరరుతో మాట్లాడుతూ కూచుంటే ఉన్న స్వల్పజీవితకాలం ఇంకా త్వరలోనే పూర్తి అవుతుంది ఇప్పుడు నీతో మాట్లాడవలసిన విషయం

మూర్తి చెప్పండి నాన్నా

పంతులు ఎప్పుడు ఉన్నదేగా పెండ్లి విషయం

మూర్తి పెండ్లికేం తొందర లే నాన్నా! ఇంతవరకూ ఏదో చదువుకుంటూ ఉంటినాయె ఉద్యోగంలో చేరి రెండునెల్లయింది ఇప్పుడేం మించి పోయిందిలెండి

పంతులు (ఖంగారుతో) అది కాదు మూర్తి! బాగా ఆలోచించు నా జీవితాన్నంతా నీ కోసం ఎడారిగా చేసుకొన్నాను పురిటిలోనే నీకు తల్లి చనిపోయింది అప్పుడే పెండ్లిచేసుకోమని ఏందరో నన్ను బలవంత పెట్టారు కానీ సవతితల్లి నీకవుతుందో, కాదోనని పెండ్లమానుకొన్నాను నువ్వు ప్రయోజకుడవయ్యావు నా ఆశ్రయం నీ కింక అవసరం లేదు ఇప్పుడు నేను పెండ్లిచేసుకొని ఒక యింటివాణ్ణి కావాలని కోరడం సహజమే గదూ!

మూర్తి నాన్నా! మీకు మతి పోయిందా? వృద్ధాప్యంలో మీకు పెండ్లా? ఒక యువతి జీవితాన్ని బలి చేస్తారా? ఇదేం న్యాయం?

పంతులు ఈ న్యాయం నీకర్థంగాదు నేను సాధారణకుటుంబంలో పుట్టి పెరిగాను ఒక ఫ్యాక్టరీలో పనిచేసి తినో తినకనో మిగులబెట్ట ఇంతవాణ్ణయ్యాను నిన్నింతవాణ్ణిగా చేశాను మూర్తీ! నిజం చెప్తున్నాను ఇంతవరకూ నేను సుఖపడలేదు ఇకమీదైనా సుఖించలని నేను కోరడం ఎందుకు న్యాయంగాదు?

మూర్తి మీ వయసును గురించి ఆలోచించరేం నాన్నా! అంతగా మీకు కోరికయితే మీకు తగిన వితంతువును పెండ్లి చేసుకోండి

పంతులు మూర్తీ! నువ్వు పెద్ద లెక్చరరువి నిన్ను నేను సలహా అడగడం లేదు ఇది నా నిశ్చయం పూర్వం విద్యలేనివాడు వింతపశువు/ నేడు విద్యగలవాడు వింత పశువు నీబోటి ఆధునాతను లయితే పరంపరగావచ్చే ఆచారాలకు గొడ్డలిపెట్టు పెట్టగలరు నేనాలా చేయలేను

మూర్తి (ఆందోళనతో) మిమ్మల్ని పెండ్లాడగానికి ఏ స్త్రీ సమ్మతిస్తుంది నాన్నా?

పంతులు స్త్రీ ఏమిటిరా స్త్రీ? ఏ యువతి యిష్టపడుతుంది అని అడుగు (జేబీలో నుంచి ఒక కవరుతీసి టేబిల్ పై వేసి) దీన్ని చదువు పెండ్లికూతురు స్వయంగా వ్రాసింది తన కేమి అభ్యంతరం లేదని

మూర్తి (జాబును చదివి టేబిల్ పై విసరి) ఏ యువతైనా మిమ్మల్ని పెండ్లి చేసుకోవడానికి యిష్టపడడంలో వేరే కారణం ఏదైనా ఉండితీరుతుంది

పంతులు బాగా గ్రహించావురా అబ్బాయి! ఆ అమ్మాయికి ఒక తమ్ముగు, ఒక చెల్లెలు వున్నారట వాళ్లను చదువవేసి వృద్ధికి తెచ్చే షరతుమీద ఆమె నన్ను పెండ్లి చేసుకొంటున్నది

మూర్తి నాన్నా! ఇది చాలా ఆలోచించవలసిన విషయం ఒక యువతి తన తోబుట్టువులకోసం తన సౌఖ్యాన్ని జీవితాన్ని త్యాగం చేస్తున్నది మీరు మీయొక్క భౌతిక వాంఛలకోసం ఆమె బ్రతుకును బలిగొంటున్నారు

పంతులు షటప్! మూర్తీ! ఇక నువ్వు నోరు తెరవడానికి వీల్లేగు

మూర్తి ఆలాగే తెరవను నాన్నా కానీ భగవంతుని ముఖం చూచి చెప్తు

(19-వ పేజీ చూడండి)



రామం అప్పుడే భోజనము ముగించుకొని బయట వరాండాలో కుర్చీలో కూర్చున్నాడు. అప్పుడే టౌనులో తొమ్మిదిగంటలు కొట్టారు.

ఇంటిపని అంతా అయిన తర్వాత రామం భార్య సీత, రామం కుర్చీదగ్గరకు వచ్చి ఇలా సంభాషణ ప్రారంభించింది.

"ఏమండీ పెద్దవాడికి రెండు రోజులలో స్కూలు జీతం కట్టకపోతే పేరు తీసేస్తారట. వాడు తనచదువు చెడిపోతుందని ఒకటే గోలపెడ్తున్నాడు" అని అంది.

రామం పెద్దకొడుకు పన్నెండేళ్లవాడు హైస్కూలులో ఫోర్తుఫారం చదువుతున్నాడు. అతని స్కూలుచదువు ప్రతినెలా ఆగిపోయేటట్లే కనపడుతుంది. భార్య మాటలకు రామం ఏమని సమాధానం చెప్తాడు. 18వ తారీకుకే రామం జీతం అంతా అయిపోయింది. ఇప్పటికే అక్కడా అక్కడా చాలా అప్పులు చేశాడు. ఇప్పుడు మళ్లీ ఎక్కడనుంచి డబ్బు తెస్తాడు?

రామం విద్యాశాఖలో ఒక లోయర్ డివిజను గుమస్తా. అతనికిప్పుడు షుమారు 35 సంవత్సరాలుంటయి. అంచేత అతను దాదాపు పదిసంవత్సరాలు గవర్నమెంటు సర్వీసు చేశాడన్నమాట.

అతనికిప్పుడు జీతం షుమారు తొంభై ఏడు రూపాయలు వస్తయి. అతని తండ్రి తాతలు ఏమీ ఆస్తి మిగల్చలా. అతనికి ఇరవయ్యోయేటే వివాహమయింది. ఇప్పటికతనికి నలుగురుపిల్లలు. ఇద్దరు మగపిల్లలూ, ఇద్దరు ఆడపిల్లలున్నూ. పెద్దవాడు ఫోర్తుఫారము, చిన్నవాడు ఫస్టుఫారము చదువుతున్నారు. పెద్దకూతురుకు ఇంట్లోనే చదువు చెప్తున్నాడు పంతుళ్ళకి జీతాలిచ్చుకోలేక. నాలుగోపిల్ల ఇంకా మాటలలోనే వుంది.

ఆతని అన్ని ఖర్చులూ జీతంలోనే గడవాలి. ఇంటిఅద్దెకే ఇరవై రూపాయలు పోతయి. బియ్యానికి దాదాపు పాతిక, ముప్ఫయి రూపాయలవుతుంటయి. అదీ రేషనుపాపు బియ్యమయితే. ఎవరన్నా చుట్టాలువస్తే బ్లాకుమార్కెటులో బియ్యం కొంటే నలభైరూపాయలదాకా అవుతుంది. ఇంక మిగతా జీతంలో ఇంటి సరుకులు, పాలు, పెరుగు, గుడ్డలు, మంగలి, చాకలి, డాక్టరు ఖర్చులు, అప్పుడప్పుడు తగిలే ప్రయాణపు ఖర్చులు గడవాలి. దరిద్రుడికి అన్నీ అగచాట్లే అన్నట్లు తన కుటుంబములో ఏవరో ఒకరు మంచాన ఉంటూనే ఉంటారు. పిల్లల జీతాలకి పది రూపాయలదాకా అవుతుంది. నెలపొడుగునా అప్పులుచేసి, ఫస్టు తారీకుకి అప్పులు తీర్చబోతే జీతం యేమూలకీ రాదు. ప్రతినెలా యే ఆరవయ్యో, డెబ్బయ్యో, రూపాయల అప్పు మిగులుతూనే ఉంటుంది.

తను సర్వీసులో చేరినప్పటినుంచీ సుఖం ఎరగడు. తిండీ, గుడ్డా కరువైనయి. ఇంక విశ్రాంతి, వినోదం సంగతి చెప్పేదేమిటి? ఆఫీసుచాకిరి చూద్దామంటే ప్రభుత్వము నలుగురు గుమస్తాలు చేసేపని ఒక్క గుమస్తాచేతే చేయించుకొని, పదిరోజులకి కూడా సరిపోని జీతం ఇస్తుంది. ఈ చాలీ చాలని జీతానికితోడు అప్పుడప్పుడు ఆఫీసర్ల చీవాట్లు, జబర్దస్తీలు, సెన్సూరులు, బ్లాకుమార్కులూను. ప్రమోషనుమాట అసలు ఎత్తనే అక్కర్లేదు వాళ్ల డిపార్టుమెంటులో. ప్రభుత్వ బడ్జెట్టుచూస్తే విద్యాశాఖకి ప్రభుత్వము ఎక్కువ ఖర్చుపెడ్తున్నట్లు, తెలుస్తుంది. కాని యెంత డబ్బు బూడిదలోపోసిన పన్నీరవుతున్నదో ప్రభుత్వానికేం తెలుసు?

అతి భారంతో రామం ఈ పది సంవత్సరాలనుంచీ సంసార సాగరంలో ఈదుతున్నాడు. తను సర్వీసులోచేరిన మొదటి రోజులే మంచివనిపిస్తున్నయి — జీతం ముప్ఫయిరూపాయలే అయినా చక్కగా సరిపోయేది. ఇప్పుడు తనజీతం ప్రభుత్వం పెంచినా అది అంకెలలోనే. తను సర్వీసులో చేరిన మొదటి రోజుల్లోలాగ తన జీవితం గడపాలంటే తన జీతం కనీసం మూడురెట్లు పెరగాలి. అది ఇప్పట్లో కాదు గదా, ఎప్పటికీ జరిగేటట్లు కనిపించలేదు రామానికి. పోనీ ప్రభుత్వం బజారు ధరలను అదుపులో పెట్టగలిగిందా అంటే అదీ లేదు.

బ్రిటిషుప్రభుత్వం పోతుంది. స్వరాజ్యం వస్తుంది. ప్రజలు సుఖపడతారు. మన కష్టాలు కాంగ్రెసుప్రభుత్వం గట్టెక్కించకపోదు, అని రామం అపోహపడ్డాడు. కాని 'దూరపుకొండలు నునుపు' అనే సత్యమే

చివరకు నిజమయింది ఆ హూణుల పరిపాలనే నయమనిపించింది అన్ని విషయాలలో బియ్యం రేషనింగు ప్రవేశపెట్టబడింది వాళ్ల హయాంలోనేగా అప్పుడు ఏరోజునా రేషనుషాపులో బియ్యం లేవు అన్న ముక్క అతని చెవిని పడనేలేదు మార్కెటు ధరలు పెరిగినకొద్దీ ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంచుకుంటూ వచ్చింది బ్రిటిషు ప్రభుత్వం ఎవరి ఒత్తిడీ లేకుండానే

ఇప్పటికి గత మూడు సంవత్సరాలనుంచి ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం మార్పులేదు కాని మార్కెటుధరలు విపరీతంగా పెరిగిపోయినయ్ ప్రతివస్తువూ కంట్రోలనటంలో ప్రతిదానికి బ్లాక్ మార్కెట్టొకటి యేర్పడింది ప్రభుత్వం ఈ అధికధరలను గమనించటం లేదనా? అయితే కాంగ్రెసు మంత్రులు తమ వేతనాల్ని అయిదువందలనుంచి పదిహేను వందల రూపాయలదాకా పెంచటం దేనికి? అంటే వాళ్ల జీతాలు 3 రెట్లు పెంచుకున్నారన్నమాట ఆ లెక్కనే ప్రభుత్వోద్యోగుల జీతాలు, లేదా కనీసం కరువుభత్యం ఎందుకు పెంచగూడదు? సమాధానం డబ్బు లేదంటాడు ఆర్థికశాఖామాత్యుడు మరి మంత్రుల జీతాలు పెంచటానికి డబ్బెక్కడనుంచి వచ్చిందో హా! దారుణం న్యాయం అందరికీ ఒక్కటిగాదా! అది మనుష్యుల హోదాలనుబట్టి మారుతుంది కాబోలు

రామం పెద్దకుమార్తెకు అయిదారు సంవత్సరాలలో పెండ్లీడు వస్తుంది యే నెల జీతం ఆ నెల చాలక బాగా అవస్థపడుతుంటే వివాహం యేం పెట్టి చేసేటట్లు? ఈ జీతాలకి తోడు ప్రభుత్వోద్యోగులకు ఏ యితర వ్యాపకము ఉండగూడదుట మరేవిధంగానైనా పనిచేసి డబ్బు తీసుకోవాలంటే ముందు ప్రభుత్వం అనుమతి కావాలిట ప్రభుత్వోద్యోగి ఒక పుస్తకం రాశాడనుకోండి ఆ పుస్తకముమీద సర్వహక్కులు అతను ఉంచుకోటానికి వీల్లేదు యేదో కొంత ప్రతిఫలం తీసుకొని తన హక్కులు అమ్మివేయాలి ఆ ప్రతిఫలం తీసుకోటానికి ప్రభుత్వం అనుమతి కావాలి 'అమ్మ పెట్టనూ పెట్టదు అడుక్కోనూ అడుక్కోనివ్వదు' అన్నట్లు ఉంది ప్రభుత్వ విధానం

రామం భార్యమాటలు వింటూ దీర్ఘాలోచనలో పడ్డాడు

భార్య సీత మళ్ళీ మొదలుపెట్టింది

“ఏమండీ చిన్నపిల్లాడికి పదిరోజులనుంచీ ఒకటే విరోచనాలవుతున్నాయండి వాణ్ని డాక్టరుకేమన్నా చూపించేదుందా లేదా? అబ్బబ్బ! ఈ పాడుకాపురం నేను చేయలేనండి ఏన్నాళ్ళండీ ఈ అవస్థ? ఒకనాడా, రెన్నాళ్లా? బ్రతికున్నంత కాలం దరిద్రమే అయితే ఏట్లాగండీ చచ్చేది? పోనీ మీరు చెప్పండి కాపురానికొచ్చిన ఈ పది సంవత్సరాల్లో నా కెన్ని చీరెలు, పిల్లలకెన్ని లాగూ, చొక్కాలు కుట్టించారు చెప్పండి మన పిల్లలు చిరుగుగుడ్డలతో దేవుళ్లాడుతుంటే నా కడుపు తరుక్కుపోతున్నదండి!!

వీటన్నిటికీ రామం సమాధానం మౌనమే అదే ప్రభుత్వం గుమస్తాలకు నేర్పిన గుణపాఠం

భార్య మళ్లీ మొదలుపెట్టింది

“ఏమండీ ఎన్నన్నా మాట్లాడరేం? బెల్లంకొట్టిన రాయిలా నోరు మూసుక్కూచుంటే నేనే వాగి వాగి ఊరుకుంటానని కాబోలు మీ ఉద్దేశ్యం!”

“చూశారుగా ఇవ్వాళ మ చెల్లెలి దగ్గరనుంచి వచ్చిన ఉత్తరం వాళ్లబ్బాయి వడుగు చేసుకుంటారుట మనల నందరినీ తప్పకుండా రమ్మని వ్రాసింది మీరు గూడా నాలుగయిదు రోజులు శెలవు పెట్టండి మనమంతా వెళ్ళొద్దాము ఉత్త చేతుల్తో యే ముఖం పెట్టుకొని వెళ్తాము ఒక చిన్న వెండిగ్లాసన్నా కొనుక్కరండి యేమైనా మనం వడుక్కి తప్పకుండా వెళ్లాల్సిందే”

రామం సమాధానంకోసం వెతుకుతున్నాడు అవును మరి తనజీతం దేనికీ చాలటం లేదని తనకుమల్లే తన భార్యకూడా అన్నిటినీ మానుకొని ప్రభుత్వంపోసే గంజినీళ్లతో కాలం వెళ్ళబుచ్చుతుందా? చెల్లెలి కొడుకు వడుక్కి వెళ్లాలని యెవరికుండదు? ఇప్పుడు తన కుటుంబమంతా కదలాలంటే ప్రయాణానికే ఇరవై రూపాయలవుతాయి ఆపైన చిన్న వెండిగ్లాసు పది, పదిహేను రూపాయలు పెడితేగాని రాదు మొత్తం ముప్పదైదు రూపాయలు ఎక్కడ తెచ్చేటట్లు? ఇంతలో అతనికి మొన్న నే పత్రికలో పడ్డ ఒక వార్త జ్ఞాపకం వచ్చింది మదరాస్ అసెంబ్లీ మెంబర్లు సమావేశమై పర్మనెంటు నాన్ గజిటెడ్ ఆఫీసర్లు సర్వీసు చేస్తూ చచ్చిపోతే, వారి కుటుంబాలకి వారి వారి కుటుంబాల పరపతిని బట్టి ఒక సంవత్సరం జీతం ఉచితంగా ఇవ్వటానికి తీర్మానించారుట ఆహా! ప్రభుత్వానికి ఎంత ఉదారబుద్ధి? నాన్ గజిటెడ్ ఆఫీసరు బ్రతికుండగా సాధించలేనిది చచ్చిన తర్వాత సాధిస్తాడన్నమాట అంటే ప్రభుత్వోద్దేశ్యం యన్ జి వోలు బ్రతకటంకన్న చావటం మేలనా?”

ఈ వార్తను భార్యకు ఇలా అందచేశాడు రామం

“ఏమే, మొన్న పేపర్లోబడ్డ ఈ వార్త చూసావా? మేము ఉద్యోగంచేస్తూ చేస్తూ చచ్చిపోతే మన కుటుంబాలకి ఉచితంగా ఒక సంవత్సరజీతం ఇస్తారుట చూశావా ప్రభుత్వమువారి దూరాలోచన?”

“ఏడిసినట్టే ఉంది ఆ ఇచ్చేదేదో బ్రతికుండగా ఇస్తే దాంతోనే ఇప్పుడున్న అప్పులన్నీ తీర్చి సుఖంగా ఉంటాముగా?” అని భార్య అంది

“నీ తెలివి మండినట్లే ఉందిలే అప్పు తీర్చినతర్వాత మళ్లీ అప్పు చేయాల్సిందేగా అందుకని అప్పులయినప్పుడల్లా సంవత్సర జీతాలు ఉచితంగా యివ్వటమే ప్రభుత్వానికి పనా చచ్చిన తర్వాత ఒక్కసారి ఇస్తే ఒక్కసారే ఈ పీడవదిలించుకోవచ్చని ప్రభుత్వం ఊహించింది”

“మరయితే ఆ సదుపాయం కూడా పర్మనెంటు ఉద్యోగులకే నటగా!”

“అవును మరి ప్రతి టెంపరరీ ఆ ఉద్యోగికి ఈ సదుపాయం కల్పిస్తే, గవర్నమెంటుదివాలా తీయదూ?”

“అయితే టెంపరరీ ఉద్యోగులకి మాత్రం కుటుంబాలుండవుటండీ? ఆ ఉద్యోగస్థులు టెంపరరీగా ఉద్యోగం చేస్తూ అకస్మాత్తుగా మరణిస్తే, వాళ్ల కుటుంబాలు అడుక్కుతినాల్సిందేనా?”

“ఏడిసినట్టే ఉంది అందుకనీ ప్రతి అడ్డమైన వాళ్లకీ డబ్బివ్వటమే మద్రాసు ప్రభుత్వం చాలా తెలివి గలది దాన్ని నడిపేది అతి మేధావంతులు గోపాలకులు దాని ఆర్థిక శాఖామాత్యులు గొడ్లు అరిచినప్పుడల్లా తిండిపెడితే అవి మాట వింటయ్యా? ఒక డక్క మాడుతుంటేనే అవి మెడవంచేది ఈ పరమ సత్యమే మన ప్రభుత్వానికి ప్రథమ సూత్రమనుకో”

మళ్లీ భార్య ఈవిధంగా నొక్కి చెప్పింది

“మీ రెన్నైనా చెప్పండి నాకివేమీ

దేవుడులేని గుడి

(16-వ పేజీ తరువాయి)

న్నాను మీ పెండ్లి న్యాయ విరుద్ధమైంది నావల్ల వీలైనంతవరకు దీన్ని ప్రతిఘటిస్తాను నేను వెళ్తున్నాను

పంతులు పోరా మూర్ఖుడా! తాగిన రోమ్మే గ్రుద్దాడట నీ వంటివా డొకడు!

(తెర)

2

[కాలం తరువాత నాలైదు రోజుల్లో ఒకనాటి సాయంత్రం ఆరు గంటలకు

స్థలం అదే పట్టణంలో ఒక మారుమూల వీధిలో ఉన్న చిన్న పెంకుటిల్లులోని హాలు]

మూర్తి (తలుపు కొనుకొని లోపలికి చూస్తూ) అమ్మా! అమ్మా!

ఒకయువతి ప్రవేశిస్తుంది సన్నగా, పొడుగ్గా చూడ ముచ్చటగా ఉంది నిరంతర శ్రమచేత ముఖం వాడిపోయి బట్టలు మాసిపోయివున్నా ఆమె ఆకర్షణీయంగానే కనపడ్తుంది

మూర్తి నీ పేరు సుగుణ గదమ్మా?

సుగుణ (ఆశ్చర్యంతో) అవును మీ రెవరు? మా తమ్ముడు గేమ్స్‌కు వెళ్లాడు ఒక అరగంట తాళిరండి

మూర్తి మీ తమ్మునితో నాకేం పని లేదమ్మా

సుగుణ మరి నాతో మీకేం పని?

మూర్తి అలా తొందరపడ్తా వెందుకమ్మాయీ! కొంచెం నిదానంగా మాట్లాడాలి

సుగుణ సరే! అలా చాప మీద కూర్చోండి

మూర్తి (కూర్చుంటూ) నీకు రంగాచారియార్ రోడ్డులోవున్న గ్లాస్ ఫ్యాక్టరి మేనేజర్ కృష్ణయ్య పంతులు అనే ఆయన తెలుసునా?

సుగుణ తెలియకేం? ఆయన నన్ను (తల వంచుకొని) పెండ్లాడబోతున్నారు

మూర్తి (ఉద్రేకంతో) మనస్ఫూర్తిగా ఈ వివాహానికి నీ వొప్పుకొంటున్నావా?

సుగుణ ఏం? ఎందుకలా అడుగుతున్నారు?

మూర్తి అతను వృద్ధుడు

సుగుణ అది నాకు తెలుసు

మూర్తి తెలిసి తెలిసీ నూతపడటమే! నువ్వీ విషయంలో చాలా అనాలోచితంగా ప్రవర్తిస్తున్నావు - ఏవో యితర ప్రయోజనాలకోసం నువ్వొక వృద్ధుణ్ణి పెండ్లాడడంకంటె ఆత్మవంచన మరొకటి ఉండబోదు. ఆ కృష్ణయ్య పంతులు అనే ఆయనకు వయసులో నీకంటె పెద్దయిన కుమారుడున్నాడు వాడొక పెద్ద రౌడీ!

సుగుణ నేను పెండ్లాడబోతున్నది ఆ రౌడీని గాదే! అతని తండ్రిని

మూర్తి కావచ్చు కానీ ఆ రౌడీకి తన తండ్రి వివాహం చేసుకోవడం పూర్తిగా యిష్టం లేదు

సుగుణ ఏం సవతితల్లి బిడ్డలకు ఆస్తిపోతుందనా?

మూర్తి ఛాఛా అటువంటి దేం లేదు అభాగ్యురాలైన ఒక యువతి జీవితం నాశనం కావడం అతడు సహించలేడు కాబట్టి ఈ వివాహం జరగనీయనని పెద్ద పట్టు బట్టాడు

సుగుణ అటువంటి జాలిగుండె వాణ్ణి రౌడీ అంటా రేమండీ? అనాథరక్షకు డనండి

మూర్తి అనాథరక్షకుడూ కాడు ఆపద్బాంధవుడూ కాదు అమ్మాయీ! ఇంతకూ నామాట వినవూ?

సుగుణ అయితే ఎంతకూ మీ రెవరో చెప్ప రేమండి?

మూర్తి ఎవరయితే నేం లేమ్మా నేను నీ శ్రేయోభిలాషిని

సుగుణ ఏం శ్రేయోభిలాషులో? తమ్ముగున్నాడు ఈ సంవత్సరమే కాలేజీలో చేరాడు ఇంట్లో ఉన్న వస్తువు లన్నింటినీ అమ్మగా ఇంతవరకూ చదువు సాగింది తల్లి పోయి నాలుగేండ్లయింది తండ్రి సన్యాసుల్లో కలిసిపోయాడు ఇట్టిస్థితిలో నేనేం చేయగలను బాబూ! ఎవరు నాకు సహాయం చేస్తారు? చిట్టి చెల్లెలు ఉంది ఆ బిడ్డ పురోవృద్ధి కెవరు పాటుపడతారు? వాళ్లిద్దరికోసం నేను కొంచెం త్యాగం చేయడం మీకు సనబుగా కనిపించడం లేదూ? స్త్రీ అంటే కేవలం బాహ్యభోగాలకోసమే ఉద్భవించిందనా, మీ ఉద్దేశం? ఆమెను త్యాగమూర్తి అని ప్రేమస్వరూపిణి అని వేదికలపై కెక్కి ఉపన్యసిస్తారు. పుస్తకాల్లో వ్రాస్తారు

(తల వంచుకొని సుగుణ తమ్ముడు ప్రభాకరం ప్రవేశిస్తాడు చేతిలో బ్యాట్ నిరాడంబరమైన వేషం)

ప్రభా (ఉన్నట్లుండి తల పైకెత్తగా మూర్తి కనబడతాడు ఆశ్చర్యంతో) నమస్కారమండీ అక్కా! ఈయన మా సైకాలజీ లెక్చరర్! చాపమీద కూర్చోన్నా రేమండీ? ఉండండి కుర్చీ తెస్తాను (లోపలికి వెళ్తాడు)

మూర్తి (గందరగోళంగా లేచి) అమ్మా! సెలవు నేను చెప్పవలసింది చెప్పాను (నిష్క్రమిస్తాడు)

ప్రభా (కుర్చీతో ప్రవేశించి) అక్కా! ఆయన ఏడీ?

సుగుణ (నిట్టూర్పు విడిచి) వెళ్లిపోయాడు.

(తెర)

3

(కాలం 1949 జూలై 6వ తేది రాత్రి పది గంటలు స్థలం మూర్తి ఇల్లు హాల్లో కూర్చొని మూర్తి చదువుకుంటూ ఉంటాడు హఠాత్తుగా సుగుణ ప్రవేశిస్తుంది ఊడిపోయిన కేశపాశంతో, వడకుతున్న శరీరంతో ఆమె స్థితి చాలా దుర్భరంగా ఉంది)

సుగుణ మూర్తీ! మూర్తీ! (అతని కాళ్ల వద్ద కూలిపోయి) రక్షించు దుర్మార్గులు నన్ను వెంటాడుతున్నారు

మూర్తి (ఖంగారుతో) ఎవరు వాళ్లు? (ద్వారంవైపు చూస్తాడు ఇద్దరు సన్యాసులు ప్రవేశిస్తారు)

ఒక సన్యాసి: అయ్యా! ఈమెను తక్షణం యింటినుండి వెళ్ళగొట్టండి ఈమె ఖూనీ చేయడానికి ప్రయత్నించింది హంతకి!

మూర్తి: హంతకి! ప్రేమమూర్తి సుగుణ హంతకి! అన్నదమ్ముని కోసం, చెల్లలు కోసం తన సౌఖ్యాల్ని వదులుకొన్న ఈ త్యాగస్వరూపిణి హంతకి! సన్యాసి వేషవల్లారా! వెళ్ళండి బయటికి ఊఁ పొండి (ఇద్దర్నీ మెడబట్టి బయటికి గెంటేస్తాడు తిరిగివచ్చి సుగుణ చేతులు పట్టుకొని) నాకు తల్లిలేదు వయసులో నువ్వు నాకంటె చిన్నదానివే అయితే నేం! నువ్వు మాతృత్వం కరడుగట్టిన స్త్రీమూర్తివి చెప్పు ఏం జరిగిందో చప్పు నాన్నె మయినా అన్నాడా?

సుగుణ: వారు నన్నేమీ అనలేదు

అక్కర్లేదు మనం మా చెల్లెలి కొడుకు వడుక్కు పెండిగ్లాసుతో సహా వెళ్లితీరాల్సిందే" అంటూ చిన్నకూతురు ఏడుపు విని లోపలికి వెళ్లింది

రామం ఒక్క నిట్టూర్పు విడిచి ప్రక్కనేఉన్న మంచముమీదకు చేరాడు

రామానికి ఎటుచూసినా అంధకారమే కాని ఈ అంధకారంలో ఒక్క ఆశాకిరణం గోచరించింది-రానున్న ఎన్నికలు ఎన్నికలలో ఏ పక్షం గెలిచినా ఇటువంటి ప్రభుత్వం మాత్రం ఉండదు త్వరలోనే తనకు మంచిరోజులు రాబోతున్నట్టు రామానికి ఆశకలిగింది ★

మూర్తి మరింకేం జరిగింది వాళ్ళెందుకు నిన్ను హంతకి అంటున్నారు?

సుగుణ ఆ దుర్మార్గుడు, ఆ నరరూప రాక్షసుడు జగద్గురువటా ఆ నీచుడు వాణ్ణితలను ముక్కాలి పీటతో చితకగొట్టాను

మూర్తి ఎందుకు? ఎవడు వాడు?

సుగుణ అసలు నేనామఠానికి వెళ్ళనన్నాను కానీ మీనాన్న నన్ను వేధించారు ఆ వెధవను సేవిస్తే గర్భం కల్గుతుందిట పదిదినాలనుంచీ అక్కడే ఉంటున్నాను ఇంతకుముందు ఆ కామాంధుడు నాగదిలో ప్రవేశించాడు

మూర్తి సరే నాకంతా అర్థమయింది ఆ పశువుకు తగినరీతిగా బుద్ధి చెప్పావు నీకిష్టంలేకపోయిన తర్వాత భర్తయితే మ ఖకు ఎందుకు నిర్బంధంగా ఆ మఠంలో త్రోస్తాడు నిన్ను? ఛీ మనుషుల్లో మానవత్వమే నశించిపోతున్నది

(కృష్ణయ్య ంతులు ఝుంఝూమారుతంవలె ప్రవేశిస్తాడు)

పంతులు (కొడుకుని చూచి) ఎంతపని చేశావురా చవటా తల్లికి మారుతల్లి అయినా ఎంచక్కర్లా ద్రోహి!

మూర్తి నాన్నా! మీరు పొరబడుతున్నారు ఆమె నాకు తల్లిగాకపోయినా తోబుట్టువులాంటదది నువ్వు నన్ను రాక్షసునిగా భావిస్తున్నావు అందుకు నాకు చింతలేదు కానీ, ఆమె నీకు భార్యకావలసింది కాదు ఆమె దేవత!

పంతులు దేవత! అంతా నటన! అది నాభార్య నాభార్యను నేనేమయినా చేసుకుంటాను (సుగుణతో) నీవు కులటవు! లే పరుగెత్తు తక్షణంవెళ్లి జగద్గురువు పాదాలపైబడు

సుగుణ (నీరసంగా, దైన్యంతో) మరలా వాడిదగ్గరకా? ఆ నీచుని దగ్గరకా? ఏమండీ! మీకు నేను భార్యను నాలో ఏమైనా తప్పుంటే నన్ను ముక్కముక్కలుగా కోసి కండల్ని కాకులకు వేయండి

పంతులు: ఛీ! నోరు తెరవబోకు నేననుకుంటూనే ఉన్నాను మీరిద్దరూ ఏదో గూడుపుఠాణీ చేస్తారని

సుగుణ అయ్యో! అతనిదేమీ తప్పు లేదండి ఆ దుర్మార్గులు తరుముతూంటే దిక్కుతెలియక నేనే ఇక్కడికి వచ్చాను

పంతులు అదంతా నాకవసరంలేదు తక్షణం నువ్వు వెళ్ళి ఆ మహాత్ముని కాళ్ళమీదబడి క్షమాపణ వేడుకో ఇది నా యిష్టం నా యిష్టప్రకారం వర్తించడం నీ కర్తవ్యం

సుగుణ. సరే పదండి (వెళ్ళబోతూంది)

మూర్తి: వీల్లేదు ఆమె ఈ యిల్లు విడిచి పోవడానికి వీల్లేదు నాన్నా! ఈమె నీ మూఢనమ్మకాలకు బలిగావడం నేను సహించను మన గ్రంథాల్లో, ఉపన్యాసాల్లో స్త్రీ అంటే దేవత! కానీ సంఘంలో ఆమె ఒక బానిస! భర్త చేతిలోని కీలుబొమ్మ! ఈమె ఒక దిక్కులేని అనాథ! ఆమెను నిస్సహాయురాల్నిగా చేయలేను ఈ స్థితిలో ఎవరినైనా సరే రక్షించడం మానవుని కర్తవ్యం

పంతులు ఛత్! వాగుడుకట్టిపెట్టు (భార్యతో) బయల్దేరు (సుగుణ పోబోతుంది)

మూర్తి వీల్లేదు నామీద ఆన! అమ్మా నువ్వీయనతో వెళ్ళద్దు (సుగుణ నిల్చిపోతుంది)

పంతులు: (నిశ్చేష్టతతో) మీరు ద్రోహులు మీ ముఖాల్ని చూడటమే పాతకం ఏ ఏటిలోనైనా కలసిపోండి

(తెర)

4

(కాలం తరువాత నాల్గురోజుల్లో ఒకనాటి సాయంత్రం నాలుగు గంటలకు

స్థలం కాలేజీలో ప్రిన్సిపాల్ గది స్టాఫ్ మెంబర్లు కాలేజీ ట్రస్టీలు - మూర్తి కూర్చుని ఉంటారు)

ప్రిన్సిపాల్ మిస్టర్ మూర్తి! నేను చాలా చింతిల్లుతున్నాను మీమీద లేచిన పుకారును గురించి మీరేమంటారు?

మూర్తి నేనేం చెప్పగలనండి నన్ను గురించి మీకంటే తెలిసిన వాళ్ళెవరున్నారు?

ప్రిన్సిపాల్ ఇది మీకు, నాకు సంబంధించిన విషయమైతే మిమ్మల్ని నేను ప్రశ్నించివుండేవాణ్ణికాదు మూర్తి చూడండీ కాలేజి ట్రస్టీలంతా నన్నేలా నిలదీసి అడుగుతున్నారో ఎంతెంత పెద్ద కుటుంబాల్లోని ఆడపిల్లలో మన కాలేజీకి వస్తుంటారు వారి తల్లిదండ్రులు మనమీదగల విశ్వాసంతో వారిని పంపిస్తున్నారు ఇప్పుడు మన కాలేజియొక్క సత్సంప్రదాయానికే ముప్పువాటిల్లేట్టుంది గౌరవనీయుడైన ఒక వ్యక్తి దుశ్శీలుడుగావడం అతడు పనిచేస్తున్న సంస్థకే అవమానకరమని మీకు తెలియంది కాదు

మూర్తి అయితే మీరంతా నన్నొక నీచుణ్ణిగా పరిగణిస్తున్నారన్నమాట!

ఒక పెద్దమనిషి, మూర్తిగారూ! మీరు సంఘాన్ని గుర్తించి, లౌకికం తెలిసి వ్యవహరించలేదండి మీ కొకరిపై యిష్టం వుందనుకోండి. అంతమాత్రాన ఆ వ్యక్తిని యింట్లో ఎందుకు తెచ్చిపెట్టుకోవాలి? ఇటువంటి వ్యవహారాల్ని ఏదో చాటుమాటుగా

మూర్తి షటప్! నువ్వొక పశువ్వు. మీరంతా ప్రపంచంలో నీతిని ధర్మాన్ని ప్రతిష్ఠించేందుకు అవతరించిన వాళ్లవలె ఇక్కడ సభచేశారు తీరా మీరు చేస్తున్న పని నీతిని పచ్చి ఖూనీచేయడం నేను సంఘాన్ని గుర్తించలేదంటున్నారు. నిజం! గుర్తించవలసిన అవసరంలేదు ఒక భర్త ఉన్నాడు వాడు అగ్నిసాక్షిగా పెండ్లాడిన భార్యను పీల్చి పిప్పిచేస్తున్నాడు సహధర్మిణి అని గౌరవించకపోతేపోనీ, అర్థాంగి అని ఆదరించకపోతే పోనీ, భార్య అని పట్టెడన్నంగూడా పెట్టకుండా, శారీరకంగా చిత్తుజేసి మానసికంగా కుందురాల్ని జేసి, సంఘాన్ని చూచి విరగబడి నవ్వుతున్నాడు ఆ పాషండుణ్ణి సంఘం ఏం చేయగల్గింది ఈ ప్రత్యక్షనరకాన్ని అనుభవించలేక, ఆ భార్య యిల్లు విడచి దేశం కానిదేశం పారిపోయి ఏ కూలినాలో చేసి తన జానెడు కడుపును పోషించుకుంటుం దనుకోండి అప్పుడేమంటుందీ సంఘం? ఆమెను కులట అంటుంది నేను సత్యం చెప్తున్నాను మీరు నీతి, నీతి అంటున్నది అవినీతి నీతి మానవులకోసం ఏర్పడ్డది కానీ మానవులు నీతికోసం ఏర్పడలేదు

ప్రిన్సిపాల్ అయితే మూర్తీ! నీ కే విధంగా యిష్టమయితే ఆ విధంగా నీతిని వ్యాఖ్యానించుకుంటావన్నమాట!

మూర్తి లేదు నా కెన్నటికీ ఒకే నీతి నా నీతి సత్యమైంది న్యాయమైంది సర్వప్రపంచాన్ని ఎదురొడ్డియినా సరే నా నీతి దిక్కులేని వ్యక్తిని రక్షిస్తుంది

ప్రిన్సిపాల్ మూర్తీ! నీ ఉద్యేగం నీకే మాత్రం సహాయకారి కాజాలదు నీ ఉద్యోగం పోవడమే కాదు ఎందరెందరో గొప్పవాళ్లు నిన్నల్లుని చేసుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు ఆ అవకాశాలన్నీ చేయిజారిపోతాయి

మూర్తి అందుకు నేను చింతిల్లడంలేదు ఆ కాగితం యిటువ్వండి ఇప్పుడే రాజీనామా యిచ్చేస్తాను

(తెర)

5

(కాలం: 1950 జనవరి 16 వ తేది ఉదయం 9 గంటలు

స్థలం మూర్తియిల్లు కృష్ణయ్యపంతులు మనోవ్యాధితో మంచంపై పండుకొనివుంటాడు మూర్తి పిచ్చివానివలె కుర్చీలో కూర్చొనివుంటాడు)

పంతులు కొంపతీరా ముంచుకొన్న తరు

వాత మేలుకొని ఏం లాభం?

మూర్తి : కృంగి కృశించి విడ్వడమే లాభం ఒక అమాయికురాల్ని, నిన్నే దైవమని ఎంచిన ఆమెను రాచిరంపాన బెట్టావు ఆమె వెళ్ళనని మొత్తుకున్నా వినకుండా ఆ మఠంలోకి గెంటావు మానహానికి భయపడి పారిపోయివచ్చిన ఆమెను 'కులట' అన్నావు ఆమెకు నే నాశ్రయ మిచ్చాను నన్ను సంఘం, సంఘంతో సహా నీవు ఎదిర్చారు పాపం! ఆమె వెళ్లిపోయింది ఏ అన్నదమ్ములనికోసం, ఏ అక్క చెల్లెకోసం ఆమె తన సౌఖ్యాన్ని తృణీకరించిందో వారినే విడిచి ఎక్కడికో వెళ్లిపోయింది ఇంతయ్యేదాకా నీకు తెలివిరాలేదు ఆమె చచ్చినా సంఘానికి తెలివి రాదు ఇదేం బ్రతుకు నాన్నా? ఇప్పుడు నీ యంట్లో గాని, ఈ యింట్లోగాని కళాకాంతులున్నాయా? నిజంగా మనం బ్రతికే వున్నామా? మనలో జీవకళ ఉందా?

పంతులు చచ్చిన పాముకు ఇంకా చితకగొట్టి ఏం లాభం బాబూ? ఏమైనా సరే సుగుణను వెదికించు చితికిపోతున్న ఈ కుటుంబాన్ని నిలబెట్టు సుగుణ లేని ఆ యిల్లు యిల్లుగా తెలియడంలేదు అదొక ఘోరి!

మూర్తి ఎలా వెదికించడం? దినపత్రికలన్నింటిలో నీకు జబ్బుగా ఉందని ప్రకటించాను ఎంతటి ప్రేమమూర్తి అయితే నేం? మనసు విరిగిం తరువాత మరలా అదుకుతుందా?

పంతులు అగుకుతుంది మూర్తీ! నువ్వే అన్నావు సుగుణ నాకు భార్య కావలసింది కాదని నిజమే ఆమె దేవత!

మూర్తి (సంభ్రమంతో ద్వారంవైపు చూచి) అదిగో

(సుగుణ సుడిగాలివలే ప్రవేశిస్తుంది)

సుగుణ (పంతులు కాళ్ల పై బడి) అయ్యో! ఏ గా ఐపోయారండి

పంతులు (లేచి కూర్చుని) సుగుణా నువ్వు రావనుకొన్నాం ఇక నా జీవితానికి శాంతి లేదనుకొన్నాను మొదటినుంచీ నీకు ద్రోహమే చేశను నా తప్పులన్నీ క్షమించు నీవు లేని నా యిల్లు దేవుడు లేని గుడి

మూర్తి ఈ నిజం తెలుసుకునేంగుకు యింతకాలం పట్టింది!

సుగుణ మూర్తీ! నిజం అంతమాత్రమే కాదు స్త్రీ యింట్లో వున్నంతవరకే సంఘం ఆమెను అనుమతిస్తుంది రావిచెట్టు క్రిందవున్న రాయికి అందరూ నమస్కరిస్తారు అదే రాయి త్రోవలో ఉన్నట్టయితే అందరూ దాన్ని త్రొక్కుతూ వెళ్లిపోతారు స్త్రీ విషయంకూడా అంతే ఆమె లేనియిల్లు దేవుడులేని గుడి గావచ్చు కానీ గుడిని విడిచిన తరువాత దేవు డెంతవరకూ గౌరవింపబడుతున్నాడు?

(తెర) ★

గతితప్పిన ప్రణయం

(8 వ పేజీ తరువాయి)

"బైరాగీ! ప్రేమించుకున్నంతమాత్రాన పెళ్ళిళ్లు అయితే యీ ప్రపంచంలో నేను బతికే వుండకపోదును-"

"మరి??"

"నీలో యేం చూసి ఆయన నీకు పిల్లనిస్తాడు?"

"ఏం చూచయినా యియ్యచ్చు నాలో నన్ను చూచి యిచ్చినా యిబ్బందిలేదు!"

"నవ్వాలో, యేడవాలో నాకర్థం గావటం లేదు-"

"ఎందుకు? - మరిచాను, కమలని చూచే నా కిస్తాడు ఆ పిల్లన న్నొదిలి ఒక్కనిమిషమూ వుండలేదు!"

"వట్టిభ్రమ ఇప్పుడు జరుగుతున్నది కాలంగాదా? ఇవి నిమిషాలుగావా? అయినా, ఆ పిల్లకు తన కుక్కపిల్ల దగ్గర లేకపోతే యేమీ తోచకపోవచ్చును ఈ వెర్రి ఆపేక్షలన్నీ, తీసి అవతల బెట్టు! కానీ చూదాం, ఆ పిల్లకు మరోడితో పెళ్లి జరిగితే యేమవుతుంది?"

"పెళ్ళి జరగదు!"

"జరిగితేనో?"

"జరగదంటూంటేనా!"

"జరుగుతోంది గదుటోయ్, వెర్రి పుల్లయ్యా"

"ఎప్పుడూ?"

"నే చూచాను విశ్వాన్ని యెరుగుదువా? వాడితో పెళ్లి నిశ్చయం తాంబూలాలు గూడా యిచ్చుకున్నారు"

"నిజంగానా?"

"నిజంగా నిజం! నాకు నీతో అబద్ధం చెప్పాల్సిన అవసరం యేమిటి?"

"లేదనుకో! ఉహు నే నమ్మను నాతో కమల మాటమాత్రంగానైనా చెప్పందేనా! పొద్దు నే అరగంటసేపు మాట్లాడితిని!"

"కమలకూ తెలీక పోవచ్చును! ఆక్షేపణ యేమున్నది?"

"అదెట్లా?"

"ప్రపంచంలో జరిగేవన్నీ అందరికీ తెలుస్తయ్యా? అంతా చంద్రంగారి యేర్పాటేగాని యిందులో నీ, నా, అన దగ్గదేమీ లేదుగదా!-"

"ఆ! నువు చెప్పేవిడ్డూరం అంతా నిజమేనా? నాగ తేం గాను? నువు చెప్పిందాన్లోయేం అబద్ధం లేదుగదా!"

"ఒక్క అక్షరమూ లేదు -"

"నాగతేం గాను"

"నీకేం నిక్షేపరాయుడివి!"

"నిన్న నన్ను కుంరంటి వే- నుయ్యో, గొయ్యో చూచుకుంటాను కమల దొరక్కుండా, నా బతుకు నిరర్థకం"

"వెర్రివాడా! కమలను తలదన్నగల సౌందర్యం వున్న ఆడపిల్లలు లక్షమంది వున్నారన్నది-తప్పులేనిమాట!"

"కాదు! కమలకు నాహృదయం అర్పించాను!"

"కుబుసుంక వేషాలు నీ కింకా పోలేదురా! ఇతంలో వున్నైన్నా నీ తెలివితేటలు! లాభంలేదు అనవసరంగా బుగ్గెందుకు పగలగొట్టుకుంటావ్ యీ ప్రేమవిషయాల్లో-?"

"ఏమిటినువు చెప్పేది? నాకర్థం గావటం లేదు"

"ఏమీ లేదు, ఈ పిచ్చి వగులుకో"

"మళ్ళీనా? వొదులుకోను అసలిది పిచ్చవుతేనా!"

"కాకపోతే వెర్రి అంతేగదా పిచ్చికీ వెర్రికీ అంత గొప్ప తారతమ్యం వుంటుందనుకోను!"

"కబుర్లకేం గాని, యీ విషయంలో నీ సలహా చెప్పు!"

"భయపడకు! నే చెప్పింది నిజం గాదు!"

"బతికాను! కాస్తలో చంపేశావు గడుగ్గాయివేషాలు పోని స్తివిగాదు కమల సంగతినాకు తెలీదూ, ఆ పిల్లఅట్లాంటిరకం గాదు గుండె కొట్టుకోటం యింకా ఆగలేదు అయితే, వల్లు నువు తొందరగా!"

"నేను వళ్లనని మొదటే చెప్పానుగా!"

"పోనీ, యేంచెయమని సలహా?"

"నా సలహాగూడా యిదివరకే చెప్పేశాను!"

"అయినా, చంద్రంగారిదగ్గరి కెళ్లటానికి నీ కభ్యంతర మేమిటి?"

"కావలసినంత వున్నది!"

"సూటిగా చెప్పు!"

"నువా పిల్లకోసం యేంపాట్లు పడ్డావు? ను వే కష్టాలకోర్చి, అంతాన సుఖపడ్డట్టు? ఇంతవరకూ దెబ్బ తినకండా నే వస్తివి ఇక ముందైనా-పడు!"

"ఏమిటి?"

"కష్టాలేని ప్రేమ కలకాలం వుండదు అంటారు!"

"—తెలీనివాళ్లు ఇక్కడ కష్టపడటానికేమున్నది? చేతిముందుగా, బంగారం దొరికితే-కష్టాలు పడితే గాని, దొరకదని—"

"నాకదంతా తెలీదు నే పోవాలి యింటికి—"

"నీ యింటి గ్గాదు వాళ్ళయింటికి వెళ్లు రాయబారం!"

"వెళ్లనని చివరిసారిగా చెబుతున్నాను ఈసారి వెళ్లమన్నావా, పరిస్థితి మరీ విషమిస్తుంది నాకు కోపం వస్తే, ఆ చంద్రం యింటికి వెళ్లి మా సిద్ధాంతిగాడికి మీ పిల్లనివ్వకండి అని చెప్పి రాగల్ను"

"ఆపనిమాత్రం చేయబోకు, నీ పుణ్యమాయిరి నిన్ను బతిమాలుకున్నా, తరుణోపాయం చెప్పు—"

"నిన్ను చూస్తూంటే నాకు జాలి కలుగుతోంది నా వెంటబడ్డావేమిటి?— అయితే చెబుతున్నాను, నువు మహా నీచమైనపని చెయబోతున్నావ్—"

"ఊఁ, పూర్తి చెయ్—"

"ఓ వుత్తరం రాయి ఆయనకి, నీ విషయం సవిస్తరంగా చెబుతూ—'

"న్నేనా? ఎట్లా రాయాలి చెప్పు—"

"అదీ నేనే చెప్పాలా? నువు రాయలేవూ ఆ మాత్రం?—ఆయన్ని ప్రార్థించు, ప్రాధేయపడు-బాగా—"

"నువు చెపుతూండు, నే రాస్తాను—"

"ఊఁ, కానీ, త్వరగా కాగితం తియ్యి—"

* * *

నాలుగురోజులు గడిచాక—

"మాణిక్యం, నీ సలహా అమోఘంగా పనిచేసింది!"

"చేయదూ మరి, నే చెప్పటమూ-అది విఫలమైపోవటమూనా? ఎన్నటికి అట్లా జరగరాదు!"

"ఇక ముందు ప్రక్రియ గూడా నీ చేతిమీదిగా జరగనీ—"

"మాచావూ, నా సంగతి నువింకా పూర్తిగా గ్రహించలేకపోయావు నా చేతిమీదిగా క్రియలు జరగనేరవు!" సలహాలు చెప్పటానికి మాత్రం యెవడైనా మన తరవాతే! అయితే వివరంగా, యేమయిందో చెప్పు"

"ఏముంది? మనం రాశిన వుత్తరం మీదట, చంద్రంగారు సమాధానం యిచ్చారు చదూతావిను ఆవుత్తరం 'మీ వుత్తరం నేను చూచాను, మీరు రాశిన విషయమై నా అభ్యంతరం యేముంది? పదోతారీకు వుదయం పదిగంటలకు మీరు మాయింటికి రాండి-అన్ని విషయాలూ మాట్లాడుకుందాం స్వయంగా' ఎంత ముచ్చటగా వుందో చూడు వుత్తరం-"

"నీ మొహం! చాలా అమర్యాదగావుంది ఆయనే మనయింటికి రావాల్సింది,-"

"నీకంతా అనుమానం ఆయనింటికి నే వెళ్లటం మామూలే గనక, యేమీ అనుకోమని రాశివుంటాడు? అందులో యేమున్నది?"

"దాన్లోనే వున్నది నాకు నమ్మకం లేదు యిది సెటిలవుతుందని? నీకు లేని అభిమానం నాకు దేనికి?-పోనీ, యేంచేదామనుకున్నావ్?"

"నీ అంతటివాడికి అది తోచకుండా వుండదు అయితే నన్ను పరీక్షిద్దామని, అడుగుతున్నావనుకుంటాను-చెబుతావిను, మన మిద్దరం వెళ్లి ఆ నిర్ణీత కాలానికి చంద్రంగారింటి దగ్గిర హాజరువుదాం తరవాతజరగాల్సినరీతిని జరుగుతుంది"

"నీబుద్ధి కింత మాత్రమే తోస్తుంది మరి? నే నెందుకు అక్కడికి?"

"నేను చాలాసేపు ఆలోచించాను నువు రావటం అత్యావశ్యకం"

"ఎల్ల ?"

"నాకు మతి సరిగ్గా వుండదు అదీ గాక, అన్ని విషయాలూ తెలీవు నువు పక్కనుండి ప్రతిక్షణమూ కర్తవ్యం ఆదేశించాలి మొదటిసారే నా అవకతవకతనం వాళ్లకు తెలియరాదని నా అభిప్రాయం-

"ఆ చివరి మాటమీదే నిలబడివుంటు నువు అవకతవకవాడివనే నువేవొప్పుకుంటున్నావుగదూ అమాట నేనంటే యెగిరిపడతవు నీమనో దౌర్బల్యం వ్యక్తంఅవుతున్నది యీచిన్న సందర్భంలో నీ గుణగణాలతో నాకేంపని—నీవెంట నేను రాను రావాల్సిన అవసరం నాకు లేదు!"

"నీ కున్నదని నేనన్నానా? నాకోసం, నా క్షేమంకోసం నా శ్రేయస్సుకోసం రమ్మన్నాను-"

"నువు, నీ క్షేమం, నీ శ్రేయస్సు నాకు కావల్సినవేగాని, నీ వెంటరా న్నేను తోకవెంట నారాయణా? నే నేం తోటి పెళ్ళికొడుకునా యేం?"

అబ్బ, నా అభిప్రాయం అర్థంగాలేదు నీకు, క్షమించి——"

"ఆగు-నీకు సలహాయిస్తున్నా-ఆ సమయానికి అక్కడికి వెళ్లు ఆ చంద్రంగారేదో మాట్లాడుతాడు నిన్ను గురించి గొప్పగా చెప్పుకో ఆ కమలతో ముందుగా చెప్పు నిన్ను గురించి ప్రాంగ్ గారికి రెకమెండ్ చెయ్యమని! అంతే పనిజరిగేదీ, జరగందీ చంద్రం తెలివిమీద ఆధారపడి వుంటుంది!"

"ఉజ్జాయింపుగా యేం జరిగేదీ ఊహించలేవూ?"

"నాకు నమ్మకంలేదని మొదటనే చెప్పా. అయినా అదృష్టాన్ని పరీక్షించుకో-"

"ఏమయినా నువ్వొస్తేనే రైటని వున్నది నాకు నువేమో-"

"కాదులే, నేనురాను నువెళ్లి-పని చూచుకురా,-ఆయన్తో మాటాడిన వెంటనే నన్ను కల్సుకుని, చెప్పు యేం జరిగింతో-"

"సర్లే అంతే చేస్తా!-"

"నువు మాత్రం అక్కడ దర్జాగా ప్రవర్తించాలి! ముభావంగా మాటాడు ఆయన్తో గౌరవానికి లోటు రాకుండా చూచుకో-"

"అది నేను చాలా రోజుల్నించీ అనుకుంటున్నాలే—"

* * *

పదోతారీకు ఒంటిగంటకు—

"ఏంరా, సిద్ధాంతీ - రొప్పుతూ వొస్తున్నావ్-"

"మరిచిపోయావాయేం, యివాళ పదో తారీఖు"

"అదా! వెళ్లొచ్చావా, యేమయింది కాయా, పండా?—చెప్పు—"

"నీ సలహా యేమీ పనిచెయ్యలేదు నే నుట్టి వెదవకింద వాళ్లు జమకట్టుకున్నారు—"

"అదేం? నేను విదవని కాను అని చెప్పలేకపోయినావా?"

"నా మొఖ ఆలకించిం దెవరు? అందుకనే నువ్వూ వెంటవుండాలని కోరింది నా ఖర్మమిట్లా కాలింది మరి!"

"ఎట్లా కాలిందంటావు? వివరం"

"నీ మొహం, నా మోహం వివరం యేమిటి నాకు తోడు ఊఁ కానీ, తప్పదు మరి-చేసినపాపం చెబితే పోతుందంటారు!"

"నే చెబితే మరి విన్నావా? ఇంతకన్నా నీచమైనపని వుండబోదని మొదటనే చెబితిని నా సలహా నీవు అనుసరించకపోయేసరికి, నీకు కావాల్సిన అవమానం కావాల్సిందేనని, ప్రోత్సాహం యిస్తూన్నట్లుగా నటిస్తూ వదిలాను నాకు తెల్సు యీ పని జరుగుతుందని, కాకపోతే—"

"మళ్ళీ యీ విషయంలో తలయెత్తకండా జరిగింది పరాభవం కావల్సిందే నాకు వెళ్లగానే దణ్ణం పెట్టాను చంద్రంగాడికి! నీకోసమే కాచుకున్నానన్నాడు.

ఏకవచనం యేమిటని నాలో నేను గొణుక్కున్నా చావుకబురు చల్లగా చెప్పాడాయన వెళ్లగానే 'టీ' యిచ్చాడు పని అవుతుందిగదా అనుకున్నాను—"

"ఇంతకూ యేమని చెప్పాడు?"

"ఇంకా యేడిపించాలనా నన్ను? కానీ, నాఖర్మ-యేం చెయ్యను? 'మా కమలని పెళ్లిచేసుకుందామని వున్నదా నాయనా?' అన్నాడు—"

"మంచిదేగదా? యేమన్నావు?"

"అవునన్నాను నా ఉత్సుకత అంతా చూపాను బూడిదలో పోసిన పన్నీయింది"

"ఊఁ—"

"ఆశ వొదులుకో అన్నాడు యేం? అన్నాను అంతేనన్నాడు మా కమలని చేసుగోటానికి కలెక్టర్లంత పడిగాపులు పడుతున్నారన్నాడు నాకేం ఆస్తి లేదన్నాడు. వుద్యోగం లేదన్నాడు వాళ్ల కాలిగోరికి నే పోలనన్నాడు బాగా తిట్టాడు భరించలేకపోయాను నన్ను తిట్టటం అన్యాయమన్నాను కమలని బాగా ప్రేమించానన్నాన అభిమానించానన్నాను ప్రతి కుక్కా ఆ పని చెయ్యగలదన్నాడు—"

"సరిగ్గా నేనదే అన్నాను—"

"ఇద్దరూ ఒకటే-ఏమయినా, నాకు కమలనియ్యనన్నాడు ఎల్లాగన్నాను నాకేమన్నాడు చస్తానన్నాను చావమన్నాడు—"

"హ, హ, హో, బాగా అన్నాడు వెధవాయీ నువ్వు—"

"ఇకిలించటంగాదు, నాకు ఒరిగిన పరాభవం, నీకూ జరిగినట్టే—"

"ఎంతమాత్రం కాదు నవ్వినా, నగిసినా అది నా యిష్టం-"

"పోతే-చంద్రాన్ని బాగా తెగనాడాను గెటౌటన్నాడు. నేరుగా కమలవున్న గదిలోకి వెళ్లాను నన్ను చూసి ముఖం ముడుచుకుంది ఏమిటీ అన్యాయం అన్నాను ఏమీ తెలీనట్లు నటించింది 'మా నాన్నకి యిష్టం లేదే, యెట్లా?' అన్నది లేచిపోదాం రమ్మన్నాను రానంది ఖచ్చితంగా చెప్పేసింద నన్ను మర్చిపోటానికి ప్రయత్నిస్తానంది నాగతికి తనేం చెయ్యలేనంది పిచ్చెక్కినట్లయింది నీకోసం వెదికాను, ఇక్కడ కనిపించావు"

"హ, హా బాగా, హా" ★

సినిమా:

వ్యాపారదృష్టి: సహకారదృష్టి

ఈనాటి చిత్రనిర్మాణధోరణి చూస్తే తెలుగులో ఏటా ఏ 25 చిత్రాలో తయారయేట్టు కనిపిస్తుంది చిత్రం ఒకటికి నాలుగేసి లక్షలచొప్పున చూసుకుంటే ఏటా కోటి రూపాయల చిత్రాలు తయారవుతా యన్నమాట తెలుగు చిత్రాలు చూసే వివిధప్రాంత ప్రేక్షకులద్వారా ఏ మూడు కోట్లో వస్తేనేగాని చిత్రనిర్మాతలకి పెట్టుబడి తిరిగిరాదు

ఈ పరిస్థితిలో చిత్రపరిశ్రమకు డబ్బు ఎవరిస్తున్నారు, పెట్టుబడి చేసేవారి ప్రభావం చిత్రాలమీద ఏవిధంగా ఉంటున్నది, చిత్రాల ఖర్చుపై ఏవిధంగా ఉంటున్నది అని ఆలోచించవలసిందే

చిత్ర నిర్మాణానికి కావలసిన డబ్బంతా నిర్మాతలే తీసుకురావటం లేదు అందులో చాలా భాగం - హెచ్చు భాగం - డిస్ట్రిబ్యూటర్లు ఇస్తున్నారు ఈ పని చేస్తున్నందుకుగాను వీరు వ్యాపారదృష్టితో చిత్రం ఖరీదు పెంచేస్తున్నారు తనకు ఇష్టమైనా లేకపోయినా చిత్రనిర్మాత, డిస్ట్రిబ్యూటరుపై ఆధారపడి చిత్రం తీస్తున్నాడు గనక, తన చిత్రంలో ఖరీదైన తారలను పెట్టాలి, బ్రహ్మాండమైన సెట్టింగులు పెట్టాలి ఉన్న తారలు కొద్దిమందీ, తీసే చిత్రాలు చాలా గనక ఒక్కొక్క తారా అనేక చిత్రాల్లో నటించటం జరిగి, చిత్రనిర్మాణకాలం పెరిగి దానితోబాటు ఖర్చూ పెరుగుతున్నది

డిస్ట్రిబ్యూటరు వ్యాపారదృష్టి సమగ్రమైనదైతే ఆశే చిక్కుండకపోను కాని అదే లేదు డిస్ట్రిబ్యూటరు తనడబ్బు తాను ముందే తీసుకుంటాడు అందుచేత తన డబ్బూ, కమీషనూ వచ్చేదాకా చిత్రం నడిస్తే ఆ తరవాత చిత్రనిర్మాత డబ్బు రాకపోయినా డిస్ట్రిబ్యూటరుకు బెంగలేదు తాను డిస్ట్రిబ్యూట్ చేసే పది చిత్రాల్లో రెంటిమీద దెబ్బతగిలినా డిస్ట్రిబ్యూటరు అంత బాధపడడు అందుచేతనే డిస్ట్రిబ్యూటరు వ్యాపారదృష్టి చిత్రనిర్మాత వ్యాపారదృష్టిని కలుపుకోదు మరోపక్క తారలూ టెక్నిషియనులూ, స్క్రిప్టు రైటర్లూ, ఆర్టిస్టులూ, మ్యూజిషియనులు కూడా వ్యాపారదృష్టికలవారే అయితే చిత్రాల సంఖ్య హెచ్చినకొద్దీ వారు సంతోషిస్తారు ఒక ఏడు వందల చిత్రాలు ప్రారంభించినా వారికి విచారం లేదు ఎందుకంటే నష్టపడే చిత్రంమీదా, లాభంతీసే చిత్రంమీదా కూడా వారికి ఒకటిగానే డబ్బువస్తుంది చిత్రం ఖరీదు పెరిగినకొద్దీ వారికి మరింత ఆనందం

సినిమా చిత్ర నిర్మాణం వ్యాపారమైనప్పుడు అందులో వ్యాపారదృష్టికి ప్రాధాన్యం ఉండటం సబబే అయినా ఒకరి వ్యాపారదృష్టి ఒకరిది కానందువల్లా, ఒకరి లాభనష్టాలు మరొకరివి కానందువల్లా ఈ వ్యాపారదృష్టి చిత్రపరిశ్రమకు లాభించకుండా ఉంది చిత్రనిర్మాణఖర్చు పరిమితంగా ఉండటంవల్ల లాభం పొందగలవాడు చిత్రనిర్మాత ఒకడే అయిపోతున్నాడు ఇదికూడా అందరు చిత్రనిర్మాతలకూ వర్తించదు ఎవరిపైనా పెట్టుబడి కొరకు ఆధారపడని చిత్రనిర్మాతలు సయితం నిర్మాణవ్యయం పెంచేస్తున్నారు ఈ విధంగా చేస్తే వారు చిల్లర ప్రొడ్యూసర్లతో పోటీ చేయగలరు ఎందుచేతనంటే చిల్లర ప్రొడ్యూసర్లు డబ్బును డిస్ట్రిబ్యూటరు వగైరాలపై దుర్వినియోగపరచి చిత్రం తీస్తుంటే స్వతంత్ర చిత్రనిర్మాత చిత్రం విలువ హెచ్చించటానికిగాను డబ్బు వ్యయపరచి తన చిత్రంతో ఇతర చిత్రాలు పోటీ చెయ్యలేకుండా చూసుకుంటాడు అదీ వ్యాపారదృష్టే

ఈరకం వ్యాపారదృష్టిమూలంగా రెండు ఫలితాలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి ఒకటి, ఏటా కొన్ని పిక్చర్లు దివాలాతీసి కొందరు చిత్రనిర్మాతలు చేతులు కాల్చుకోవటమూ, కొత్తరకం భావాలుకలవాళ్లు చిత్రనిర్మాణానికి పూనుకునే అవకాశం లేకపోవటమూనూ చిత్రనిర్మాణాన్ని శాసించే డిస్ట్రిబ్యూటర్లు తాత్కాలికంగా విజయంపొందుతున్న రకాల చిత్రాలు తీయటానికైతే డబ్బిస్తారుగాని కొత్తరకం చిత్రాలు తీయటానికీ, కొత్త నటులను తీసుకురావటానికీ డబ్బివ్వరు తమకు లోగడ లాభాలిచ్చిన రకాలు అపజయం పొందటం ప్రారంభిస్తే డిస్ట్రిబ్యూటర్లు వ్యాపారం మానుకుని మళ్లీ ఏరకం చిత్రాలకు ప్రజాదరణ లభించేదీ నిర్ణయమయేదాకా చేతులు కట్టుకు కూచుంటారుగాని


కొత్తరకం చిత్రాలను తమకుతామై తీయించరు. అది వ్యాపారదృష్టి కాదు — కనీసం వారి దృష్టిలో కాదు.

ఈ పరిస్థితి మారవలసిన అవసరం ఉంది. రెండు వారాల కొక కొత్త తెలుగుచిత్రం వస్తే చూడటానికి సిద్ధంగాఉండే ప్రేక్షకులు లేకపోలేదుగాని పనికిమాలినచిత్రాలు చూడటం ఎవరికీ ఇష్టంలేదు. చిత్రనిర్మాణ వ్యయం ఇంతగా పెరగకపోతే ఇన్ని చిత్రాలు ప్రజాదరణ పొందకుండా పోవలసిన అగత్యమూ లేదు.

ఎందుకంటే, ప్రస్తుతం వెలువడే చిత్రాలలో ఒక భాగం తక్కువగా తయారు కావటం వ్యాపారదృష్టి తక్కువ కావటం చేతకాదు, సహకారదృష్టి తక్కువ కావటంచేత. ఇప్పుడు చిత్రాలు తీసే పద్ధతిలో చిత్రనిర్మాతల అజ్ఞానాన్ని కప్పేసేవాళ్లుగాని చక్కదిద్దేవాళ్లుగాని ఎవరూ లేరు. ముఖ్యంగా జ్ఞాపకం ఉంచుకోవలసిన విషయమేమంటే దెబ్బతినే చిత్రాలన్నీ కథ దగ్గిరే దెబ్బలు తింటున్నాయి. కథ ఎంతో బాగుండి మిగిలిన హంగులు లేక చెడిపోయిన చిత్రాలు లేవు. సినిమా స్క్రిప్టు రాసే వాళ్ళకి పదిహేను వేలు సైతం ముట్టేటప్పుడు స్క్రిప్టు రచయిత చిత్రనిర్మాతతో, "అయ్యా, మీ భావాల్ని కథకు పనికిరావు," అని ఎందుకంటాడు? "నాకు నటించటానికి పనికివచ్చేపాత్ర కాదిది," అని నక్షత్రాలు తీసుకునే తార ఎందుకంటుంది? చిత్రంయొక్క విజయానికి నిజంగా తోడ్పడే కథకులూ, నటులూ, ఆర్టిస్టులూ, మ్యూజిషియనులూ ఈవిధంగా, తమ లాభం తాము చూసుకున్నాక ప్రొడ్యూసరుకు విమర్శ అనేది అందకపోవటంలో ఆశ్చర్యంలేదు. ఫలాని తారలను పెట్టుకోమని డిస్ట్రిబ్యూటర్లు శాసించగలరేగాని వారికి తగిన పాత్రలు కథలో ఉన్నాయా అన్న విచారం వారికుండదు.

ఇటువంటి హేయమైన వాతావరణంలో చిత్రనిర్మాణం విజృంభిస్తున్నది, చిత్రాలు దెబ్బతినటం కూడా హెచ్చవుతున్నది. చిత్రంయొక్క విజయంమీద అన్నిపక్షాలవారికీ సమమైన ఆసక్తి, వాటితోబాటు లాభనష్టాల కేటాయింపులో అందరికీ సామ్యమూ వచ్చి చిత్రనిర్మాణం ఇంకా పొదుపుగా, ఇంకా విజయవంతంగా, నిర్దిష్టపంథా ననుసరించి ముందుకు సాగాలంటే సహకారపద్ధతి అమలులోకి రావాలి. డిస్ట్రిబ్యూటరు రూపాయికి ఎక్కువ విలువా, ప్రొడ్యూసరు రూపాయికి తక్కువ విలువా ఉండరాదు. చిత్రాల విజయంపై ఆధారపడేవారు కొందరూ, చిత్రాల విజయంతో సంబంధం లేకుండానే తమవృత్తి జరుపుకునేవారు కొందరూ ఉండరాదు.

ఆధునిక పరిశ్రమలో, పెట్టుబడిదారీ కింద, శ్రమ అమ్ముకునేవారు కొందరూ, లాభాలు బాంకులో వేసుకునేవారు మరి



"మంజరి" లో జి. వరలక్ష్మి, మాధవపెద్ది సత్యం



కొందరూ గదా అనవచ్చు మనదేశంలో సినిమా పరిశ్రమ ఇంకా అటువంటి పారిశ్రామిక లక్షణాలు అలవరచుకోలేదు

సినిమా రంగంలో ప్రవీణులుగా ముద్ర వేయవలసినవాళ్లు చాలా తక్కువమంది అసలు పనిమంతులే తక్కువ ఒక కథకుడు రాసిన, ఒక తార నటించినవి, ఒక డైరెక్టరు తీసిన కొన్ని చిత్రాలు దివాలాతీసినా కథకుడు, తారా, డైరెక్టరూ సినిమారంగం నుంచి బయటికి పోరు పోతే వారిస్థానం ఆక్రమించేవారు లేకపోవటం అట్లా ఉంచి, ఆ చిత్రాలు అపజయం పొందటం వారి మూలంగా నేనని అనుకోవటానికైనా లేదు

అమెరికాలాటి చోట డబ్బు కాశించి ఏ తారయినా చచ్చువేషాలు వేసినా, ఏ డైరెక్టరయినా చచ్చు చిత్రాలు తీసినా, వెంటనే దానిఫలితం వారికి తెలిసివస్తుంది చిత్రంలో పని చేసేవారు చిత్రయొక్క విజయానికి తోడ్పడతారన్న హామీ అక్కడ ఉన్నది అక్కడ చిత్రరంగంలో తీవ్రమైన పోటీఉన్నది అది ఇక్కడలేదు అందుచేత మన చిత్రాలలో పనిచేసేవారి సహకారం దానంతట అది రాదు, దాన్ని తెచ్చుకోవాలి చిత్రం యొక్క విజయంలో భాగం తమకుకూడా ఉన్నప్పుడు తారలూ, ఇతర ప్రవీణులూ మరింత ఆసక్తిగా పనిచేసి చిత్రం విజయవంతం కావటానికి కృషిచేస్తారు, చిత్రనిర్మాతయొక్క అజ్ఞానంవల్లా, అశక్తతవల్లా చిత్రం దెబ్బతినకుండా చూడగలరు

ఇటువంటి సహకారం రాకపోవటానికి కారణం కొంతవరకు చిత్రనిర్మాతలదే కావచ్చు ప్రతిచిత్రనిర్మాతా-అనుభవం ఉన్నవాళ్లుకూడా తమచిత్రం విపరీతమైన లాభాలు గణిస్తుందని తప్పుడు అంచనాలు వెయ్యటం కద్దు ఈ దురాశే వారిని స్వార్థపరులుగా చేస్తుంది తాము గణించబోయే లక్షలను ఇతరులతో పంచుకోవటం ఇష్టంలేక పారిశ్రామిక పెట్టుబడిదార్ల వైఖరి అవలంబించి చివరకు దెబ్బతింటారు

చిత్రనిర్మాణంలో సమష్టి విధానం సాగించినట్లయితే చిత్రాలకయే ఖర్చు చాలా తగ్గిపోతుంది నటులూ, ఇతర టెక్నిషియనులూ, ప్రవీణులూ చిత్రంలో వాటాలు తీసుకుని జీవితావసరాలకు మాత్రమే డబ్బు పుచ్చుకొంటున్నట్లయితే చాలా తక్కువ రొక్కంతో చిత్రం పూర్తి చెయ్యవచ్చు స్టూడియో, డిస్ట్రిబ్యూటరు కూడా చిత్రనిర్మాణంలో భాగస్వాములయినట్లయితే చెప్పేదే లేగు

చిత్రనిర్మాణం సహకార పద్ధతిపై జరగటంలో ఇంకొకటికూడా కలిసి వస్తుంది ఇప్పుడున్న పద్ధతిలో, సాహసవంతులూ, సమర్థులూఅయిన చిత్రనిర్మాతలు కొత్త తారలను తీసుకువచ్చి, వారికి పెద్ద పేరు సంపాదించిపెట్టటము, ఆ తారలు మరుక్షణమే ఆ పేరును సొమ్ముచేసుకోవటమూ జరుగుతున్నది అనేకమందియొక్క కల్పనాశక్తిని కేంద్రీకరించి కళాసృష్టి చెయ్యవలసిన ఈ పరిశ్రమలో వ్యక్తివాదం ప్రబలి, వ్యక్తులకు లేనిపోని కీర్తిప్రతిష్ఠలూ, ధనమూ చేకూరటం సంభవిస్తున్నది అదే సమయంలో పరిశ్రమకు తీరని నష్టంకూడా కలుగుతూ ఉన్నది దీన్ని అంతమొందించి పరిశ్రమను బాగుచేసి ముందుకు నడపాలంటే చిత్రనిర్మాణంలో సహకార పద్ధతి తప్పక అమలులోకి రావాలి అట్లా జరిగినట్లయితే చిత్రనిర్మాణంమీద లక్షలకు లక్షలు కుమ్మరించే అవసరం ఉండదు, కొత్త భావాలూ, ఉన్నతాశయాలూ కలవారు మరింత సులభంగా చిత్ర నిర్మాణానికి దిగగలుగుతారు, బొత్తిగా అర్హతలేనివారు చిత్రనిర్మాణంలోకి దిగి మిగిలినవారి సహకారం సంపాదించలేరు, చిత్రనిర్మాణానికి తోడ్పడేవారు డబ్బుతోపాటు తమ ప్రతిష్ఠనూ పెంపొందించుకో గలుగుతారు, ఏ కారణంచేతనైనా చిత్రం దెబ్బతింటే ఎవరికీ పెద్ద నష్టం జరగదు

★

"ఈ చిలకను కొంటారా? చాలా ఏళ్లు సినిమా ప్రొడ్యూసరు గారొకరు పెంచారు. కాదు, రామూ?"

చిలక చిత్తమండి! అవునండి! అంతేనండి! నిజమండి!

* * * *

మేస్టరు: మూఢు లడిగే ప్రశ్నలన్నిటికీ ఎంత తెలివిగలవాడుకూడా సమాధానం చెప్పలేడు

విద్యార్థి: పరీక్షల్లో ఇంతమంది తప్పటం అందుచేతేనండీ.

కథానిక:

దుర్బలక్షణం

అనువాదం

శ్రీ నేమాని వీరభద్రరావు

“ఒరే రామం యీ వూళ్ళోనే నా ముఖ్యస్నేహితుని అన్నగారు హాస్పటల్లో పనిచేస్తున్నారు ఒకసారి చూసి వద్దాం ఎలాగా యింత దూరం రానే వచ్చాం చూడకుండా వెళితే బాగుండదు అన్నాను”

“సరే పదరా దానికేమిటి నేనూ హాస్పటలు ఎప్పుడూ చూడలేదు అందులోనూ విశాఖపట్నం హాస్పటల్ చాలా బాగుంటుందంటారు” అన్నాడు రామం సరే యిద్దరం మండు టెండలో బయలుదేరివెళ్లాం ఆ యిసక తిప్పలు ఎక్కి వెళ్లేసరికి ముచ్చెమటలూ పోసేయి, “హెడ్‌గుమాస్తా పురుషోత్తంగారు ఎక్కడుంటారండీ” అని ఒకరి నడిగేను

“దేనికి హెడ్ గుమాస్తా” అని నిర్లక్ష్యంగా అన్నాడతడు

“మెడికల్ కాలేజీకండీ” అన్నాను

“అలా స్పష్టంగా ముందే చెప్పకూడదూ ఆ ఎదరగా కనపడుతూన్న బంగళాయే” అని వేలు పెట్టి చూపించేడు తీరా అక్కడికి చేరుకుంటే “యితరులు లోనికి రాకూడదు” అని బల్లమీద వ్రాసుంది ఎలాగరా అని జంకుతూంటే, మా రామం “అలాంటి వ్రాతలు ప్రతీదానికీ వుంటాయి వెళ్లేవారు వెళుతూనే వుంటారు వచ్చేవారు వస్తూనే వుంటారు” అని లోకరీతి ఏకరువు పెట్టేడు ఆ సమయానికి ఆఫీసు బంట్రోతుని ఏ పనిమీదైనా పంపేరేమో, వాడి గైరుహాజరు మా ప్రవేశానికి ఆటంకం లేకుండా చేసింది పురుషోత్తంగారు పంకా క్రింద కుర్చీలో కూర్చుని, ముందున్న టేబిల్ మీద అట్టపెట్టుకుని వ్రాసుకుంటున్నారు ప్రక్కని మరొక గుమాస్తా పని చేసుకుంటున్నాడు పురుషోత్తంగారి స్నేహితుడో ఆఫీసు పనిమీద వచ్చినాయనో, ప్రక్కని స్టూలుమీద కూర్చున్నాడు ఎండలో కందిపోయిన ముఖాలతోను, ఒళ్ళంతా చెమటతోనూ వెళ్లి ‘నమస్కారం’ అని నేనే అన్నాను

“ఓహో నువ్వా ఎప్పుడు రావడం నువ్వొక్కడవేనా లేక అమ్మా వాళ్ళందరూ వచ్చారా” అని ప్రశ్నల వర్షం ముందు కురిపించి ప్రక్కనున్న బెంచిమీద కూర్చోమన్నారు అమ్మ, వాళ్ళందరూ సింహాచలం వచ్చారనీ అక్కడనుంచి ప్రత్యేకంగా ఆయన్ని చూడ్డానికి వచ్చాననీ చెప్పేను మా రామంని ఎరుకపర్చేను

“యింత కష్టం ఓర్చి రాగలిగేవు యిప్పుడిప్పుడు సరియైన స్నేహం అంటే ఏమిటో అర్థం అవుతూందా” అని మందహాసం చేసి, ఆయన వేసిన బాణం ఎక్కడ నా హృదయానికి తగిలి గాయపడిందో అని అనుకుని ప్రక్కనున్న స్నేహితునితో ‘అయ్యా యితడూ మా తమ్ముడూ ఒక్క దగ్గరే చదువుకున్నారు అన్నదమ్ముల్లా వుండే వారు ఆ స్నేహంమీద నన్ను కూడా చూడ్డానికి యింతదూరం ఎండలో ప్రత్యేకంగా వచ్చేడు” అని ఏవేవో ప్రశంసావాక్యాలు పలికి నా మనస్సులోని కలతను తగ్గిద్దామనుకున్నారు “పురుషోత్తంగారూ ఏదో చిన్నతనంలో చేసిన పని యింతవరకూ జ్ఞాపకం వుంచుకుని మీలో దాగిన ద్వేషాన్ని యిప్పుడు వెలిగ్రక్కడం న్యాయమా?” అన్నాను ఎంతో అఫీషియల్‌గా “లేదోయ్ నేను మరొక ద్వేషం కడుపులో వుంచుకుని అనలేదు స్నేహంలో వున్న సాధకబాధకాలు యిప్పుడైనా తెలుసుకో గలిగే మనస్తత్వం నీలో కలిగిందని ప్రశంసిస్తున్నాను,” అని అంతటితో ఆ సంభాషణ తప్పించి కష్టం, సుఖం అడిగి, నీకేం కావలసినా ఒక వుత్తరం వ్రాస్తే సాధ్యమైనంత సహాయం చేస్తానని మాట యిచ్చేరు యింతలో సముద్రం గాలిచేత పంకాగాలిచేత చెమటలు ఆరి కొంత సుఖం అనిపించింది. ‘శలవు’ అని పురుషోత్తంగారితో చెప్పి బయలుదేరి వచ్చేశాం

మా రామం మాత్రం మౌనం దాల్చేడు. విషయం గ్రహించి ‘ఏరా రామం పురుషోత్తంగారి సంభాషణ నన్ను నీ దృష్టిలో మిత్రద్రోహిగా చేసిందా’ అన్నాను నవ్వుతూను “అదికాదురా ఆయన నిన్ను ఎంతో ప్రేమించేవాడనీ, తమ్ముడి తరువాత తమ్ముని లాగ చూసుకునేవాడనీ గొప్పగా చెప్పేవు తీరా చూస్తే గాయం కనపడని కుళ్లుపోట్లలాంటి మాటలన్నాడు అదే నాకర్థం కావటంలేదు నీవే మంత పాపకార్యం చేసేవేమిటి” అన్నాడు

ఒక్క నిట్టూర్పు విడిచి, చదువుకునే రోజుల్లో ఒక చిన్న సంఘటన జరిగింది దాని మూలంగా పురుషోత్తంగారు నాపై యీర్ష్య వహించారు” అన్నాను

అంత యీర్ష్య వహించడానికి గల కారణం ఏదో శలవిద్దూ దాని మంచిచెడ్డలు నేనూ పరిశీలిస్తాను” అన్నాడు రామం

పురుషోత్తంగారు అప్పట్లో కాకినాడలో పనిచేస్తూ వుండేవారు ఆయన తమ్ముడు శేషశాయీ, నేనూ స్కూలుఫైనలు చదువుతూ వుండేవాళ్లం యిద్దరం వేరువేరు డివిజన్లలో వుండేవాళ్లం శేషశాయి డివిజనులో శ్రీమంతులైన కోమట్ల పిల్లలు చదువుకునేవారు ఒకరోజున శేషశాయి మరికొందరు పిల్లలు దూరంగావున్న కెమిష్టరీ లేబరేటరీకి వెళుతున్నారు ఆ జట్టులో నేనూ వెనక నడుస్తున్నాను యింతలో ఒక విద్యార్థి చేతినుండి బంగారపు గొలుసుతో వున్న వాచీ క్రిందపడిపోయింది అందరం కబుర్లు చెప్పుకుంటూ, కేరింతాలు కొడుతున్నాం ఎలా కనపడిందో శేషశాయికి కనపడిందట వాచీ, గొలుసు వెంటనే జేబులో వేసేసేడు లేబరేటరీలో పని ముగియగానే తిరిగి యథాస్థానంలోకి అందరూ వచ్చేసేరు యీలోపునే వాచీ, గొలుసూ పోయిన విద్యార్థి హెడ్‌మాస్టరు గారితో రిపోర్టు చెయ్యడం “ఫలానావారి వాచీ గొలుసూ కాంపౌండులోనే పడిపోయిందని, దొరికినవారు హెడ్‌మాష్టరుగారికి అందచెయ్యవలసినదని తెలియజేస్తూ ఒక సర్క్యులర్ పంపించేరు అది మా క్లాసుకూ వచ్చింది యింతకూ మా కెవరికైనా దొరికితే గదూ! మా శేషశాయి క్లాసుకూ వెళ్లింది నోటీసు తనకు దొరికిందని యిచ్చేస్తే, దొంగక్రింద జమకడతారేమో అని మాట్లాడక వూరుకున్నానని చెప్పేడు శేషశాయి తరువాత యింతకూ చెప్పవలసిందేమంటే, వాచీ గొలుసూ మా వాడికి హుస్కాఖుక్తా లయ్యాయి క్రమంగా గొలుసూ, వాచీ తంటాలుపడి అమ్మించి ఆ సొమ్ము భద్రపరచి శేషశాయి ఖర్చు

చెడుతూ వుండేవాడు వదే వదిసార్లు నీకింత సొమ్ము ఎలా వస్తూందిరా" అని నే నడిగితే శేషశాయి చెప్పేవాడు కాదు జరిగిన కథంతా నాకు చాలా కాలంవరకూ తెలియదు యిదంతా ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే శేషశాయికి ఏపని చేద్దామన్నా ఆర్థిక పరిస్థితి అడ్డువచ్చేది కాదని చెప్పడానికి అన్నగారూ, యితరులూ ఎప్పుడైనా, ఏ వస్తువైనా, 'నీ కెల్లా వచ్చిందిరా' అంటే ఫలానా వాళ్లంవా రబ్బాయి యిచ్చేడని, మరి తిరుగులేకుండా అబద్ధం ఆడేసేవాడు యిలాగే మా శేషశాయి హాయిగా ఖర్చుపెట్టుకుంటూ ఒక విధమైన స్వాతంత్ర్యం అలవర్చుకున్నాడు

శేషశాయికి అన్నగారంటే భయం అలాగని పురుషోత్తంగారు యితనిని ప్రేమగా చూడకపోలేదు ఆఫీసునుంచి యింటికి రాగానే చంటాడు (శేషశాయికి ముద్దుపేరు) యింట్లో లేకపోతే ఆయనకి ముళ్లమీద వున్నట్లే వుండేది నేనూ శేషశాయీ కలిసి రామచంద్రమూర్తిగారని ఒక గురువుగారి దగ్గరకు చదువుకునేందుకు వెళ్లేవాళ్లం మాకన్న రామచంద్రమూర్తిగారు ఎక్కువ చదువలేదుగాని, ఆయనిది పూర్వపు చదువు మూలంగా సమానమైన క్లాసు పిల్లలకు చదువు చెప్పగలిగేవాడు ఒకనాడు మేము ముగ్గురం పందలపాక నూలు మిల్లు చూద్దామని బయలుదేరుదామనుకున్నాం పురుషోత్తంగారి తొందర మనస్సు మాకు తెలుసుకాబట్టి ఆయన అనుమతి పుచ్చుకొని మరీ రమ్మనమని శేషశాయికి ముందుగానే చెప్పేము ఒకసారి యింటికి వెళ్ళివచ్చి 'సరే మా అన్నతో చెప్పివచ్చేను' అని మాదగ్గర బొంకి బయలుదేరేడు


పందలపాక చేరుకుని, మా బావగారు ఆ మిల్లులోనే పనిచేయడంచేత, ఆయన సహాయంతో మిల్లు ఎనిచేస్తూంటేనే చూశాము తిరిగి కాకినాడ రావడానికి ప్రయాణ సాధనం ఏమీ జతపడిందికాదు అక్కడనుంచి అయిదుమైళ్లు నడిచి ఒక చిన్న రైలుస్టేషను దగ్గరకు వచ్చేం దురదృష్ట వశాత్తూ, ఆ రైలు రెండు గంటలు ఆలశ్యంగా వస్తుందంటే అక్కడే పడిగాపులుపడుతూ, కూర్చున్నాం వింత విషయాలు చూద్దామన్న అభిలాషలు అందరికీ వుంటాయి గాని, అందుకై ఎన్నిపాట్లు పడాలో అప్పుడు స్వానుభవమైంది నాకు అందులోనూ యించుక అర్భకుణ్ణవుటచేత, మరీ తామర కాడలాగ అయిపోయాను నేను ఎప్పుడు యింటికి బయలుదేరి వెళ్లిపోతామా అనిపించింది యింతలో రైలు వచ్చింది ముగ్గురం ఎక్కి కాకినాడ ఏడుగంటలకు చేరుకున్నాం

గురువుగారూ, నేనూ ఎవరింటికి వారు చేరుకున్నాం శేషశాయికి మాత్రం మనస్సులో భయంగావుంది అన్నగారు ఎక్కడ యింటికి వచ్చేరో ఎక్కడికెళ్లేవని దండిస్తారో అని భయపడుతూ పిల్లిలా యింటికి వెళ్లేడు ఆ దినం పురుషోత్తంగారు యింటికి రోజూకన్న తొందరగా వచ్చి తమ్ముడు యింకా రాలేదని తెలుసుకుని క్రుద్ధుడై వున్నాడు శేషశాయి పిల్లిలా ఒదినగారి దగ్గరకువెళ్లి, అన్నం తినేసేడు అన్నం తింటూంటేనే ఒదినగారు చెప్పింది "అన్నయ్య చాలా కోపంగా వున్నా"రని - ఎలాగైతేం, సాహసించి గదిలోకి వెళ్లేడు శేషశాయి "ఎక్కడికి వెళ్లేవురా" అని సింహగర్జన వినపడింది తప్పించుకోడానికి వీల్లేని పరిస్థితుల్లో, సింహం ముందున్న లేడిలా నిలుచున్నాడు శేషశాయి జవాబు చెప్పలేదు "చెప్పవేంరా ?" అని తిరిగి వినపడడమేమిటి, అన్నగారిచే అర్ధచంద్ర ప్రయోగం వీధులోకి చేయించుకోడం ఏమిటి, రెండూ ఒక్కసారి జరిగేయి

పదహారేళ్లొచ్చి, అంతో యింతో స్కూలు ఫైనలు చదువుతూ, యిటీవలే ఆర్థిక స్వాతంత్ర్యంలో విహరిస్తూన్న కుర్రవాడికి పౌరుషం కొనితేవాలా " అలాగే చొక్కా లేకుండానే, నేరుగా మా యింటికి వచ్చేడు వాడు వచ్చేసరికి నేను అన్నంతిని మంచంమీద పడుకున్నాను ఒక మోస్తరుగా తెలివిలేదు శరీరం స్వాధీనంలో లేదు 'ఏరా యిప్పుడొచ్చావ్?' అని మాత్రం అని వాడి వాలకం చూసి నిలుచున్నాను 'ఏమీ లేదురా నీచొక్కా కావాలి,' అని అడుగుతూండగానే, చిలక్కొయ్యను తగిలించిన నా చొక్కా వాడికంటను పడింది వెంటనే తొడుక్కుని వీధులోకి నడిచేడు విషయం గ్రహించడానికి ఎంతోకాలం పట్టలేదు నాకు శరీరం వశంలో లేకపోయినా, వాడి వెంట పరుగెత్తేను నేను వాడికన్న పెద్దవాణ్ణి కాకపోయినా "అన్నగారి కోపం తాటాకుమంటలాంటిదని, అనేవారు అతను గాక మరెవ్వరనీ, యిదివరలో యిలాగ ఎన్నిసార్లు జరగలేదనీ, ఏవో చెప్తూ వాడి వెంట గబగబా నడుస్తున్నాను వాడు, నా యిన్ని వుపదేశాలకీ ఒకటేమాట "పోరా నువ్వు, నేను యింక రాను,' అంటున్నాడు అలాగ ఒకమైలుదూరం వెళ్లేను నా సంగతి వాడికి తెలుసుండి 'యింటికి పోరా' అని గదుముతున్నాడు ఏ దుర్బలక్షణానికి నేను లొంగిపోయానో గాని వాడిని వదలి యింటిదారి పట్టేను ఒక అరమైలుదూరం వచ్చేనో లేదో 'ఛీ, వాణ్ణి వదలిపెట్టి రావడం ఏమిటి, నా శ్రమకే ఆలోచిస్తే వాడు ఏ కాల్వలోనైనా పడితే దిక్కెవ్వరు ?" అనిపించి తిరిగి ముందుకు సాగేను యీసారి యిద్దరిదీ చెరో త్రోవ అయిపోయింది వ్యతిరేక దిక్కుల వంబడి పోతూంటే మేమిద్దరం ఎలా కలుసుకుంటాం ! ప్రాణం విసిగి యింటికి వచ్చేసేను

ఈలోపుగా పురుషోత్తంగారికి కోపం చల్లారి ఎక్కడికిపోయాడో తమ్ముడు అని బజారుకు బయలుదేరి ఒకరిద్దరిని అడిగి అలాగ వుప్పుటేరువైపు వెళుతున్నాడని తెలుసుకున్నాడు ఆయన మెదడులో రైళ్లు పరుగులెత్తాయి యుక్తాయుక్తం నశించింది వెంటనే పోలీసుస్టేషనుకు వెళ్లి వారి సహాయం అపేక్షించేడు తాను పనిచేస్తూన్న హాస్పటల్లో స్నేహితులైన డాక్టర్లకు ఫోను చేశాడు అందరూ వచ్చి వెతకడం ప్రారంభించేరు ఆ చీకట్లో ఎవరిని అడుగుతారు ? ఆఖరికి గోదావరి కాల్వవైపు వెళ్లేరు మనవాళ్లందరూ, దారి ప్రక్కన ఒక గుడిశవుంటే దానిదగ్గరకు వెళ్లి లోపలకి లైటు ఫోకస్ చేసేరు అంగులో యిద్దరు సాధువులున్నారు 'ఎవరు బాబూ' అన్నారు 'ఏమయ్యా యిక్కడికిగాని పదహారేళ్ల కుర్రవాడు, పొడుగ్గా చామనచాయగా వున్నవాడు వచ్చేడా' అని అడిగేరు 'బాబూ అంతా ఒక గంట అయింది మీరు అనవాళ్లు చెప్పినటువంటి బాలుడే వచ్చేడు దీని అవతల గుడిసెలో పడుకున్నాడు ఏమన్నా దొంగిలించాడా ? అని అడిగేరు పురుషోత్తంగారిని యీ ప్రశ్న నలుగురిలోనూ కించపరిచింది 'ఎంతవరకూ దిగజారేడు తమ్ముడు' అని నిట్టూర్చేడాయన 'లేదు యింట్లో కోపగించి యిలా వచ్చేడు' అని రెండవ గుడిశదగ్గరకు వచ్చి నిద్రపోతూన్న శేషశాయిని లేపి తీసుకువచ్చారు దొంగలాగ శేషశాయి ముందు నడుస్తూంటే

(30-వ పేజీ చూడండి)



బాల గాయకుడు

శ్రీ ముద్దులూరి రామకృష్ణ

సూర్యుడు చీకటి ముసుగు చీల్చుకుంటూ చరచరా బరబరా పైకొస్తున్నాడు నిద్రబద్ధకం నుంచి లోకం మేలుకొంటున్నది తెరిపిడి పడని కళ్లు నలుపుకుంటుంది ఒళ్లు విరుస్తుంది పనికి తయారగుతున్నది యాదాలాపంలో కూలీలు కోడికూత విని మిల్లుకూత అని ఉలిక్కిపడి కుక్కి మంచాలనుండి తేరుకుంటున్నారు ఇంకా లేవనివాళ్ళను ధాం ధూం అని కేకలేస్తూ గదమాయిస్తూ లేపుతున్నాడు కూలిపెద్ద ఉన్నమారాజులు పిల్లలను బడికి పంపడానికి బుజ్జగిస్తూ మెల్లగా లేపుతున్నారు గంజీ అంబలీ తాగి కూలీలు గబగబా ఈడుపుగాళ్లతో పనికి పరుగులెత్తుతున్నారు ప్రొద్దస్తమానం నడుము విరిగేటట్లు చేసినా కాలేకడుపుకు గుప్పెడు మెతుకులైనా దొరకక విసగడంతో ఒకళ్లనొకళ్లు వెక్కిరించుకొంటూ చిర్రుబుర్రులాడుకొంటూ తిట్టుకొంటూ యకచకాలాడుకుంటూ పోవడం వారికి రివాజు మిల్లు కుయ్యిమని కూసింది కూలి జనం పనికి లగూ తీస్తున్నారు చీకు చింతలేని బాల బాలికలు పలకా, బలపం, పుస్తకాల సంచి తీసికొని బడికి చదువుకోను ఆడుతూ పాడుతూ పరవళ్లు తొక్కుతూ పోతున్నారు ఎవరిపనిలో వారు మునగానాం తేలానాం ఓ పడేళ్ళ బాలుడు మట్టుకు అందరికళ్ళలో బడ్డాడు నల్లగా పీలగా వుంటాడు చింపిరి జుట్టు పొట్ట వెన్నుకు అతుక్కుపోయింది కళ్లు రెండు లోతుకు పీక్కుపోయినవి ఒక చేత్తో చిన్న మాసిపోయిన అతుకుల సంచి వున్నది చిరిగిన మురికి పేలిక మొలకు అడ్డంచుట్టుకొని చిన్న కఱ్ఱ ఒకటి పట్టుకొని తట్టుకుంటూ అడుగులేస్తూ ఏ యావా లేకుండా వాడి దారిని వాడు పోతూవుండేవాడు మా గుమ్మంముందుగా వస్తూపోతూ వుండే పని వాడిని రోజూ చూస్తూనే వున్నాము ఒక నాడయినా మా కొంపకొచ్చి బిచ్చమడుగుతాడేమో పిడికెడు గింజలు వేద్దామనుకుంటాము. వాడెప్పుడూ పొరపాటునైనా ఎవరినీ యాచించిన పాపాన పోలేదు. కఱ్ఱ వేసికొంటూ అక్కడేదో పారేసుకున్నట్టుగా రోజూ మిల్లుకు పొతరలాడుకుంటూ పోతుండేవాడు ఇట్లా రెండు మూడు దీపావళి పండుగలు తిరిగి వచ్చినవి

ఒకనాడు కూలీలంతా గుడ్డిబాలుడిని కట్టెలో కలపడానికి పాడెమీద వేసికొని పోతున్నారు పెద్దతిరుణాలగా వుంది జనం వాళ్ల కళ్లనుంచి కన్నీరు కాల్వలై పారింది

ఇదంతా ఏమిటని అడిగితే చెప్పేందుకు వాళ్ళనోళ్లు మాట చెప్పడానికి పెకలకున్నవి కొంత నిదానించు, చెప్పతానని సైగ చేశాడు, కూలిపెద్ద సుబ్బన్న నా మనసు ఆరాటం ఆ సంగతి కనుక్కొనేదాకా ఆగటం లేదు ఆందోళనతో గుండె దడదడ గడగడ వేగంగా కొట్టుకొంటున్నది కాళ్లు పీక్కుపోతున్నవి నేనూ కాటిదాకా వారి వెంట నడవలేక నడవలేక నడచివెళ్ళా అంత అయింది తిరిగి వచ్చే సత్తువే లేకపోయింది రాలేక రాలేక ఎవరి కొంపలు వారు చేరుకున్నారు నేను ఇదంత మూగబోయి గుప్పిగించి చూస్తున్నా అంతే ఎప్పుడెప్పుడు విందామా అని మనసు కొట్టుకులాడుతున్నది నోరు పెగలక చెప్ప లేక చెప్పలేక యేడ్చియేడ్చి ఆపి ఆప బొంగురు పోయిన గొంతుతో మధ్య మధ్య చీదుతూ కళ్ళనీళ్లు తుడుచుకుంటూ చెప్పాడా గాథ

అవలిస్తూ చిటికలు వేస్తూ వోపికగా విన్నా వా రాలిపోయిన అమాయిక గుడ్డి గాయకుడి కథ మొన్న పోయిన మాయిదారి యుద్ధం రాకముందు ఫజుల్ మాతో కలసి కండలు అరిగేటట్లూ పనిచేసేవాడు. మర నడుపుతుండగా ఒకనాడు మిల్లుగోడ కూలి మాతోటివాడు చనిపోయాడు చిల్లిగవ్వఅయినా మిల్లువాళ్లు ఫజుల్ భార్యకు ముదరా ముట్టజెప్పలేదు నోరూ వాయీ లేనిజనం అడగలేక వూరుకొన్నది అడిగినా ఆలనాపాలనా చేసేదవరు కూలీలలో కట్టడి యేది? ఒక్క తాటిపై నడిపేవారు కరవయ్యారు ఎవరిదారిన వాళ్లు మాడి మాడి రాలిపోవలసిందే ఆ నాటికి వీడు పది దినాలగుడ్డు గుడ్డిగా పుట్టాడు అయో

హృదయంలో దుఃఖం దిగమింగుతూ, కళ్ళు లేని పసికందును వేయికండ్లతో సంరక్షించుతూ అరచేతుల్లో పెట్టుకొని పెంచింది. ఏమి లాభము! ఎన్ని యమయాతనలు పడి పెంచిందో కన్నతల్లికే తెలియాలి తలుచుకుంటే కడుపు తరుక్కుపోతుంది వాడెప్పుడూ ఒకరిని యాచించి యెరుగడు, రోజూ పొద్దుట, మాపట మా యిల్లువద్దకు తప్పకుండా వచ్చేవాడు కమ్మగా నాదేశం మాలపిల్ల, షాహుకారు, ద్రోహి, పడోసి, డాక్టరుకోట్నీస్, ధర్తీకేలాల్, మొదలగు మంచి మంచి సినిమాపాటలు మైమరచేటట్లూ అమరగానం చేసేవాడు వాడి పాటలు విని కూలిజనం ఒళ్ళుమరచి నోరు తెరుచుకొని చెవులు రిక్కబెట్టుకొని వినేవాళ్లు పాడినంత సేపూ ఒక్క అడుగైనా కదిలేవాళ్లు కాదు హాయిగా పాట విని అణా యిచ్చి పుస్తకం కొనుక్కునేవారు తరువాత యింటవద్ద ఎవరిచేతనన్నా చెప్పించుకొని అట్లాగే పాడుకుందామనే ఉబలాటంతో ఆ వచ్చిన డబ్బుతో పొట్టనింపుకొనే వాడు

ఎవరన్నా బుల్లాడా! ఈ అణా తీసికొమ్మంటే ఊహూఁ అని చెయ్యి వెనక్కు లాగేవాడు అమ్మిన పుస్తకానికి కాణీ వంతున పుస్తకాలాయన యిచ్చే డబ్బుతో, కమ్మని పాటలు పాడుతూ అందరికీ హాయి గొలుపుతూ, పొట్టపోసుకుంటున్నాడు రెక్కవిఱిచి పొద్దస్తమానం చాకిరి చేసే వారికి విశ్రాంతి, వినోదం తప్పక కావాలి. పనిచేసిన జనం సినిమా కెళ్ళుతారు సినిమా చూచినంతకాలం దినదిన గండాలు మరచిపోతారు ఆ కాసేపూ ఆకలీ బతుకూ బాధ మైమరచిపోతారు అందుకనే ఎట్లాగన్నా సందుచేసికొని సాయంత్రానికల్లా సినిమాకు తయారవుతారు తిండికితిమ్మరాజులు, పనికి పోతురాజులు కార్లల్లో సంబరాలు పడుతూ కులుకుతూ దారిన పోయే సన్న కారు మంటిజీవాల మొగాన దుమ్ము కొడుతూ మిడిసిపాటుగా కిందా మీదా గానక రయ్యన బొయ్యమంటూ కార్లు నడుపుక పోతుంటారు ఏమీ ఊసుపోక సినిమాకెళ్ళిఆపసోపాలతో పట్టుసోపాలమీద చతికిలబడి తిన్నది అరగక తెగ దొర్లుతారు వాళ్ళకెట్లా యిట్లా సాగిపోతుందనేదే మన మెరిగి ఎరగని చిత్రం

ఆనాడు ఉన్నవాళ్లకు దీపావళి, లేనివాళ్ళకు అమావాస్య గడియారం ఆరుగొట్టింది చిమ్మ చీకటిని వరికేసి బాణాసంచాతో మందుగుండు సామానుతో దిక్కులు పిక్కటిల్లేటట్లు చేసి వెలుతురుసంబరంలో ఎవరి తాహతుకొద్దివారు జల్సా చేయబోతున్నారు దినమంతా కూటికోసం చెట్టనక పుట్టక తిరిగిన పక్షులు గూళ్లు చేరుకుంటున్నవి. తెచ్చిన తిండి కిచకిచలాడే చిన్నపిట్టల నోళ్లలో పెట్టుతున్నవి కూలీల గూడెం జనంతో కిటకిట లాడుతున్నది పొయిలో పిల్లులు లేస్తున్నవి. పొగ రాజుతున్నది కుర్రకారు అవసరందవేళ పండుగసంబరముతో కూనిరాగాలు తీస్తున్నారు క్రొత్త సినిమాపాటలు విని నేర్చుకొని అచ్చంగా అలాగే ఆలాపన చేయటానికి రోజూటిలాగే గుడ్డి పిల్లాడు రోడ్డు కొక ప్రక్కతొలగి వొదిగికుంటూ మెల్లగా పోతున్నాడు కనికరము గల సాములు దారి చెప్పుతూ సాయపడుతున్నారు క్రొత్తగా షాహుకారైన ఒక ఆయన పండుగ సంబరములో కళ్లున్నా కానక పైలాపచ్చీసుగా వొళ్లూపై తెలియక పనిపాట లేక బాగా గుడ్లెళ్లుకొచ్చేటట్లు తిని కైపెక్కి క్రొత్తగా కొన్నకారు నడుపుకొని పోతున్నాడు డాబుగా సింగారించుకొని తాగి తందనాలాడటానికి ఏదో కొంపలు అంటుకొన్నట్లు బలే వేగంగా నడిరోడ్డుమీద జోరుగా పోతున్నాడు ఎదురుగా వచ్చే కారులో నున్న మోతుబరికూడ విలాసంకోసం బహు వడిగా కారునడుపుతున్నాడు ఒకరి నొకరు తప్పుకొన్నారు ఆ తప్పుకోవడంలో ఒక కారు మరీ రోడ్డుదరికి వచ్చి పాపమా అమాయకబాలుడిని పొట్టను బెట్టుకుంది దెబ్బ మోపుగా తగిలింది ఎదురురొమ్ముమీదుగా పోయింది పాపిష్టి కారు నజ్జునజ్జు అయ్యాడు కారాయన ఆపితే ప్రాణం మీదికే మోస్తుందోనని ఆపకుండా తోలుకుపోయాడు బస్తీజనం గుంపులు గుంపులుగా మూగారు కేకలు బొబ్బలు పెట్టారు గడిబిడలో ఒక్కరూ కారు నెంబరు గుర్తు చూడలేదు కనికరమైనా లేకుండా చేసిన పాపం చూచీ చూడనట్లు తప్పించుకొని ఉడాయించాడు "నా" అని పట్టించుకునే దిక్కు లేక చూచినవాళ్లు పాపమని కారు వాడి దురుసుతనానికి దుమ్మెత్తిపోశారు వాడి పాపాన వాడే పోతాడులే ఈ జన్మములో గాకపోతే వచ్చేజన్మలోనైనా అంతకంత అనుభవిస్తాడులే ఆ వెధవ కనబడితే పొడిచేస్తాం నరికేస్తాం, చంపేస్తాం, పాతేస్తామని పళ్లు పటపటా కొరుకుతూ బింకాలు పలికారు

పట్టరాని కోపంతో, కడకు ఎవరి దారిన వారు పలాయనం చిత్తగించారు గూడెం నలుమూలలా యీవార్త పాక్కింది గుండె బరువుతో ఎక్కడివాళ్ళక్కడ నిలబడిపోయారు క్షణమాగి నెత్తీ నోరు కొట్టుకుంటు, గుండెలు బాదుకుంటు రొమ్ములు గరిసెలు పడేటట్లూ గుడ్డిబాలుడు మరణించిన తావుకు చరచరా ఉరికారు అప్పుడే పోలీసువారు హాజరై శవపంచాయితీ జరిపారు ప్రమాదవశాత్తు కారు క్రిందపడి మరణించాడని తేల్చారు తంతు ముగించారు. చివరికి గతిపట్టిందని ఎక్కిఎక్కి ఏడుస్తూ చెప్పలేక చెప్పలేక ఆ గుడ్డిగాయకుడి గాథ ముగించాడు

★

దుర్బలక్షణం

(28-వ పేజీ తరువాయి)


వెంట వుద్యోగస్తులందరూ నడిచి శేషశాయిని యింటికి చేర్చేరు పురుషోత్తంగారు శేషశాయిని ఏమీ అనలేదు కాని ఆ కోపం అంతా నా మీదకు త్రిప్పుకున్నారు కాని నన్నూ ఏమీ అనలేరు "స్నేహితుణ్ణి అలాగ వదిలేసేవుగదా, సాహసించి ఏ నూతులోనో ఏ కాల్వలోనో పడి ప్రాణం పోగొట్టుకుంటే ఏమవును? స్నేహం అంటే ఏమిటి? డబ్బు వున్నప్పుడు వాటాకు సిద్ధపడ్డంకాదు కష్టసమయంలోనూ కష్టాన్ని పంచుకోవాలి. అదే స్నేహానికి సరియైన నిదర్శనం" అని ఆయన అనకపోయినా ఆయన ముఖంలో నేను స్పష్టంగా చదవగలిగే వాణ్ణి ఎప్పుడు వెళ్లినా, దాగిన ద్వేషం ఆయన కళ్లల్లో నాకు స్పష్టంగా కనిపించేది ఆయనంటే నాకెంతో భయంగా ఉండేది ఎంత అవుసరంపడినా ఆయనదగ్గరకు వెళ్లేవాణ్ణి కాదు పది, పదిహేను ఏళ్లకు యిప్పుడూ ఆయనదగ్గరకు వెళ్లడం" అన్నాను మారామం పెద్దగా నిట్టూర్చేను

"ఏంరా రామం, కథంతా విని నన్ను నేరస్థునిగానే స్థితపరిచేవా" అన్నాను

"నీవు చెప్పిన పరిస్థితులు చూస్తే కేవలం నేరం నీమీద పడెయ్యడం సమంజసం కాదుగాని, స్నేహానికి పరీక్షసమయం వచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోలేకపోయావు సమయానుకూలంగా ప్రవర్తించగలిగేవంటే పురుషోత్తంగారు నీకు బ్రహ్మరథం పట్టేవారు సదవకాశాన్ని జారవిడిచేవు పురుషోత్తంగారిలా దాగిన ద్వేషం, కాపురముందంటే ఆశ్చర్యం లేదూ" అన్నాడు

"నా నిర్దోషత్వం ఎంతమాత్రం నిరూపించుకోడానికి అవకాశం లేకపోయింది"

★



ముద్దబ్బాయి వేమనశతకం!

శ్రీమతి ద్విభాషి క్రిష్ణకుమారి


బడికిపోదమన్న బద్ధకంబేస్తుంది;
ఇంటికాడనుండ వీపుచితుకు
బళ్లు లేకయున్న బల్ బాగయుండురా,
విశ్వదాభిరామ వినుర వేమ.

పుస్తకంబు తెరువ పుట్టుకొచ్చును నిద్ర,
బుక్కు మూసివేయ డొక్క చిరుగు
నాన్న పూరి కేడితే నాకెంత హాయిరా,
విశ్వదాభిరామ వినుర వేమ.

బడికిపోవగానె పంతులు పారాలు
ఒప్పజెప్పమంటు ఒక టెపీడ
పంతులు లేకపోతే బడియెంత బాగుండు!
విశ్వదాభిరామ వినుర వేమ.

గాలిపడగ కొనగ కానియిమ్మంటేను
కసురుకొంటు అమ్మ కర్ర తీయు
గాలిపడగ కెంత కరువు వచ్చిందిరా
విశ్వదాభిరామ వినుర వేమ.

కనుక గొర్నమెంటు కష్టాలు కనిపెట్టి
బళ్లు ఎత్తివేస్తె బాగయుండు
లేకపోతే స్ట్రైకు లేవదీయాలిరా
విశ్వదాభిరామ వినుర వేమ.



ఇప్పటివరకూ జరిగిన కథ :—

దాదాపు నాలుగువందల ఏళ్ళకిందటి కథ ఇది. లండన్ నగరంలో ట్యూడర్ రాజకుటుంబంలో ఎడ్వర్డు, పేదకుటుంబంలో టామ్ ఒకే రోజున పుట్టారు ఇద్దరూ ఒకే పోలిక. ఇద్దరికీ పదేళ్ళవయస్సు వచ్చింది. ఒకరోజున టామ్ రాజభవనానికి వెళ్ళగా, యువరాజు అతన్ని లోపలికి తీసుకువెడతాడు ఒకరి జీవితాన్ని మరొకరు కొద్దిసేపైనా రుచిచూడాలనే ఆసక్తితో దుస్తులు మార్చుకుంటారు. యువరాజు పేదదుస్తుల్లో కోట దాటగానే ప్రజలతన్ని పేదగానే పరిగణించి నానా బాధలు పెడతారు. రాజభవనంలో నిజంపేద టామ్‌నికూడా ప్రభువులు వాళ్లు, యువరాజనే నమ్ముతారు. తను యువరాజు కాదనీ, పేదవనీ చెప్పినా వినక యువరాజుకు పిచ్చెక్కిందని మహారాజు హెన్రీ మొదలు సేవకులదాకా అంతా భావిస్తారు. బాలరాజైన ఎడ్వర్డు తనే రాజునని ఎంతచెప్పినా వినక జనులు బాధపెడుతూ వుంటారు. అతన్ని మైల్స్ హెండన్ అనే వీరయువకుడు రక్షిస్తాడు. ఇక చదవండి—

13

గిల్డుహాల్‌లో నృత్యకోలాహలం ఇంకా ముమ్మరంగా సాగుతూనేవుంది. ఇంతలో నృత్యధ్వనినీ, సంగీతాన్ని, కోలాహలాన్ని ముంచేస్తూ భాకాధ్వనులు వినబడ్డాయి. వెంటనే ఎక్కడివాళ్లక్కడ స్తంభించిపోయారు - గాఢ నిశ్శబ్దం ఒక నిమిషం సేపు. కోటనుంచి

అనువాదం:
శ్రీ
నండూరి రామమోహనరావు

అప్పుడే గుర్రంపైవచ్చిన రాజదూతి గంభీరమైన కంఠంవినిపించింది. దూరానున్న వాళ్ళకికూడా వినిపించేలాగా పొడుగాటి గొట్టంలోంచి చేశాడొక ప్రకటన. ఆ ప్రకటనలోని ఆఖరు మాటలు: "మహారాజు స్వర్గస్థులయ్యారు."

సమావేశమైన ఆ సభికులపై ఈ దుర్వార్త పిడుగులా పడింది. అందరూ తలలు వంచి కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా వున్నారు. పిమ్మట అంతా ఒకేసారిగా మోకరించి టామ్‌వైపు చేతులు జాచారు; హాలు హాలంతా కంపించేలాగ ఒకే కంఠంతో అన్నారు:

"మహారాజుకు దీర్ఘాయురారోగ్యాలు కలుగు గాక!"

పాపం టామ్ చిత్ర ప్రతిమలా స్తబ్ధుడై ఈ దృశ్యం చూశాడు; ఒక పక్కన యువరాణి, జేన్‌గ్రే, మరో ప్రక్క హెర్ట్‌ఫర్డ్‌ప్రభువు మోకరించి తలల వంచివున్నారు. అతనికి మెరుపులా ఒక ఆలోచన తట్టింది. హెర్ట్‌ఫర్డ్‌ప్రభువు చెవిలో ఇలా అడిగాడు:

"నిజం చెప్పండి ప్రభూ! మహారాజు తప్ప ఇం కెవ్వరూ ఇవ్వకూడని ఆజ్ఞ నేనిస్తే ఇప్పుడది నెరవేరుతుందా? ఎవ్వరన్నా కాదంటారా?"

"ఈ రాజ్యంలో ఏ ప్రాణీ మీ ఆజ్ఞ తిరస్కరించదు. ఇంగ్లండుకు మహారాజు మీరే. మీ మాటే శాసనం."

టామ్ నిటారుగా నిలబడి మహోత్సాహంతో గొంతెత్తి అన్నాడు:

"ఇకనుంచీ రాజ శాసనం దయ, ప్రేమ, కరుణ. ఈ రాజ్యంలో ఇక మీద క్రూరత్వానికి స్థానం లేదు; ఈ నాటినుంచీ రాజ శాసనానికి నెత్తురు మరక లంటరాదు. లేవండి అందరూ. లండన్ గోపురానికి పరిగెత్తి వెళ్లి నార్ఫోక్‌ప్రభువును విడిపించండి. ఇది మహారాజు ఆజ్ఞ."

ఈ మాటలు వినగానే మళ్ళీ అంతా ఒకే కంఠంతో జయ జయ ధ్వనులు చేశారు.

"రక్త శాసనం అంతమైంది. ఇంగ్లండు మహారాజు ఎడ్వర్డుకూ జై. జై. జై."

14

జన సమూహపు బారినుండి తప్పించుకుని సురక్షిత స్థలానికి పరిగెత్తిన యువరాజు, మైల్స్ హెండన్ సందులు, గొందులు దాటుకుంటూ నదివైపు నడిచారు. త్రోవలో వారికే టంకమూ కలుగలేదు. లండన్ వంతెనమీదికి వచ్చేసరికి మాత్రం మళ్లీ గుంపులోకి జొరబడవలసి వచ్చింది. హెండన్ యువరాజు అహకాదు, మహారాజు చెయ్యి గట్టిగాపట్టుకుని వదల్లేదు. అప్పటికప్పుడే మహారాజు హెన్రీ మరణ వార్త నగరమంతటా అగ్ని ప్రమాదంలా వ్యాపించింది. ఏ నోట చూచినా "మహారాజు చని పోయారు!" అనే మాటలే. కుర్రవాడీ వార్తవినగానే క్షణం సేపు చేష్టలు దక్కి స్తంభించి పోయాడు; కళ్లవెంబడి బాష్పాలు కాలవ గట్టాయి. కాని, గుంపును చీల్చుకుని ముందుకుపోవడమెలాగా అనే సమస్యలో ఈదుతున్న మైల్స్ హెండన్ మనబాలరాజుదుఃఖాన్ని గమనించనే లేదు.

తనలో తనే దుఃఖిస్తూ రాజు హెండన్‌తో నడుస్తున్నాడు. అతని కళ్ల ఎదట తండ్రిరూపమే నటించ సాగింది. మహారాజు హెన్రీ ప్రజలను ఎంత హడలగొట్టినా, తనను మాత్రం అతిప్రేమతో, గారాబంతో చూశాడు. అందుచేత ఆయన మరణించాడని వినగానే ఎడ్వర్డుదుఃఖానికంతం లేకపోయింది. ఈక్షణంలో తనకంటే దిక్కులేని, అనాథప్రాణి ప్రపంచంలో మరొకటున్నదా అని వాపోయాడు.

"ఆరవ ఎడ్వర్డు మహారాజుకూ



"హెంపెన కొంచెచెయ్యి పెలిపెట్టి బాకు [illegible]

జై" అనే నినాదాలు మిన్నుముట్టాయి ఈ జయ జయ శబ్దాలు వినిరాజుహృదయం మహానందంతో పరవశమైంది గర్వంతో వేళ్ల చివరలవరకూ పులకరించాడు మరుక్షణంలోనే తనొక్కసారి పరిశీలించుకుని, "హు! నేనుమహారాజుని ఎంత వింత?" అనుకున్నాడు

లండన్ వంతెనపై గుంపుని చీల్చుకుని దారి చేసుకుని పోతున్నారు మన స్నేహితు లిద్దరూ లండన్ వంతెన కట్టబడి అప్పటికి ఆరువందల ఏళ్లయింది దాదాపు రెండు ఫర్లాంగుల పొడుగుంటుంది మిగతా వంతెనలకూ దీనికీ తేడా ఏమిటంటే దానిమీద ఎప్పుడూ జనం రద్దీగా తిరుగుతూ వుండటమే కాదు ఆ పక్కనా ఈ పక్కనావరసగా బిడాబిక్కీ నివసించే పూరిగుడిసె లున్నాయి దాదా పొక పెద్ద గ్రామానికి సరిపోయే జనులు దాని మీద నివసిస్తున్నారు దాన్ని ఓమాదిరి పట్టణం అనచ్చు అక్కడొక సత్రవ వున్నది సారా దుకాణాలు, రొట్టెల దుకాణాలు, కూరగాయలకొట్లు, ఆఖరి కొక చర్చి కూడా వున్నాయి మొత్తానికి దాని మీద ప్రజలు లండన్ నగరంలోకి వెళ్లకుండానే తమ క్కావలసినవన్నీ అక్కడే కొనుక్కోగలరు, దేనికీ వాళ్లు అది దాటిపో నవసరం లేదు. అక్కడి ప్రతిఒక్కడికీ ప్రతి మరొక్కడి చరిత్ర ఆమూలాగ్రం కంఠతావచ్చు, ఎవడి తల్లి తండ్రు లెవరో, తాతముత్తాత లెవరో, వాళ్ల కుటుంబ వ్యవహారాలేమిటో, వాళ్లు నిన్న ఏంకూర వండుకు తిన్నారో కూడా చెప్పగలరు వంతెన ఎప్పుడు ఎవరు కట్టిందీ, దానికి ఈ ఆరువందల సంవత్సరాలలో ఎప్పుడెప్పుడు మరమ్మతులు జరిగిందీ కూడా చెప్పగలరు. వాళ్లు ఒక ప్రత్యేకమైన 'వంతెన భాష' మాట్లాడతారు వాళ్ల ఆలోచనలు కూడా 'వంతెన ఆలోచనలే'; ఇంతెందుకు వాళ్లుకూసే బూతులు కూడ 'వంతెన బూతులే' అక్కడ నివసించే ప్రజలు తప్ప ఇంకెవరూ అక్కడ ఒక్క నిమిషమైన నిలవ లేరు కొత్తవాళ్ల కా ప్రాంతం రోత కలిగిస్తుంది ఎక్కడ చూసినా చెత్త, రొచ్చు, పందులు ఆ పందులమందలో పందులై కలిసిపోతారు ప్రజలు అక్కడే పిల్లలు పుడతారు, పెరుగుతారు ముసలివాళ్ళయి చనిపోతారు మళ్లీ ఈ లోగా కొత్తతరం తయారౌతుంది బయటి ప్రపంచం ఎలాంటిదో వారెరగరు అసలు లండన్ వంతెనగాక మరో ప్రపంచం ఉందనికూడా వారెరగరు రాత్రింబగళ్లు విరామం లేకుండా అటూ ఇటూ తిరిగే జనం, అరుపులు, ఏడుపులు, సకిలింపులు, బళ్ల చప్పుడు, ఇవేవారి ప్రపంచం ఆ ప్రపంచానికి అధికారులు తామే

వంతెనమీద పుట్టి పెరిగిన మనుషులు ఇంకెక్కడికన్నా పొరపాటున వెళ్లవలసివచ్చిందో నీటి బయట చేపల్లా గిలగిల కొట్టుకునేవారు నిజమైన జీవితం ఇక్కడతప్ప మరెక్కడా ఉంటానికి వీల్లేదని వారి కొక పరమవిశ్వాసం 'వంతెన చరిత్రలో' ఒక కథ వున్నది ఒక 'వంతెనమనిషి' తన డెబ్భయ్యోఏట వంతెన విడిచి మరేదో వూరు వెళ్లాడట నిలవ చేసిన డబ్బుతో అక్కడ ఇల్లూ అదీ కొనుక్కుని స్థిరపడ్డాడట కాని అయిదారు రోజులైందో లేదో వాడికి వంతెనమీద ఎక్కడలేని బెంగా పట్టుకుంది, డెభ్భయ్యేళ్లు వంతెనమీద ఆ రణగొణధ్వనిలో, రొచ్చులో, రోతలో హాయిగా జీవించిన ఆ మనిషి ప్రశాంతమైన ఆ పల్లెటూరులో ఒక్కనిమిషం కూడా ఊపిరి పీల్చలేక ఉక్కిరి బిక్కిరైపోయాడు ఆ మనాదితో చిక్కి శల్యమై, మళ్ళీ వంతెనమీదకే వచ్చి స్థిరపడ్డాడట. మన కథాకాలంనాటికి – ఉహు– ఇదంతా మన కథ కక్కర్లేదు, ప్రస్తుతాని కొద్దాం.

మైల్స్ హెండర్ ఉండేది ఈ వంతెనమీదగల సత్రవలోనే సత్రవను మన మిత్రులిద్దరూ సమీపించారు మెట్లెక్కుతుండగా ఒక గార్దభస్వరం వినిపించిది

"అహ్హా! వచ్చావా? నీకోసమే నాయనా, ఊరంతా వెతుకుతున్నాను ఈసారి నా ఇనప చేతుల్నించి తప్పించుకు పోలేవు నీ బొమికెలు చూర్ణం చేసి కల్లులో కలిపి తాక్కపోతే నా పేరు జాన్ కాంటీ కాదు హే." అంటూ ఆ తాగుబోతు బాలరాజును పట్టుకొనటానికి చెయ్యి జాపాడు. మైల్స్ హెండర్ రాజు నివతలకు లాగి,

"ఆగునేస్తం ఎందుకల్లా తొందరపడతావు? ఇతడు నీ కేమవుతాడు?" అన్నాడు.

"ఇంకోళ్ల గొడవల్లో తల దూర్చకు, తల పగిలిపోగల్దు. నువ్వో

పడిపనులు పన్నడగటానికి? వాడు నా కొడుకు"

"అబద్ధం," అని హుంకరించాడు బాలరాజు.

"బలేగా అన్నావు మిత్రమా! నీకు మతి సరిగా ఉన్నా, లేక పోయినా నీ ధైర్యానికి మెచ్చుకో వలసిందే. ఇతడు నీ తండ్రి అయినా కాకపోయినా నేను మాత్రం నిన్ను అతడికప్పగించను. నిన్ను కొడతానని బెదిరిస్తున్నాడు గదూ! నువ్వు నన్ను వదిలిపెట్టకు నీమీద ఈగ వాలనివ్వను" అని ధైర్యం చెప్పాడు మైల్స్ హెండన్.

"అవును నిజం. ముమ్మాటికీ నిజం నేను వాడినెరగను, ఒక వేళ వాడితో వెళ్లవలసివస్తే నా శవం మాత్రమే వెడుతుంది," అన్నాడు రాజు.

"సరే, అయితే, తేలిపోయింది. నీకు రక్షణగా నే నున్నాను."

"చూద్దాం, చూద్దాం వీణ్ణీ, నిన్నూ కూడా కట్ట గట్టి—"

"ఈ క్షుద్రవాడిమీద చెయ్యి వేశావో, నీ ప్రాణాలు నీకుదక్కవు" అంటూ మైల్స్ హెండన్ కత్తిమీద చెయ్యి వేశాడు. కన్నుమూసి తెరిచే టంతలో బొడ్డులోంచి బాకు లాగాడు. హెండన్ గబుక్కున కాంటీ చేయి పట్టుకుని మెలిపెట్టి బాకులాక్కుని పారేశాడు. కాంటీ వెనక్కి తగ్గాడు.

"ఏయ్, మూర్తీభవించిన చెత్తా! విను. ఈ బాలుణ్ణి కొందరు తాగుబోతులనుంచి రక్షించాను నేను. సమయానికక్కడ లేక పోతే స్వారణంగా ఇతన్ని వాళ్లు మెడ పిసికి చంపిఉండేవారు. ఇంత శ్రమపడి ఇతన్ని రక్షించింది నీ చేతుల కప్పగించడానికనుకున్నావా? నువ్వు తనతండ్రి కాదని ఇతడంటున్నాడు. అదినిజమని నమ్ముతున్నాను. అతడు నీ చేతుల్లోపడి నరకబాధ పడటంకంటే నదిలోపడి చనిపోవటం మంచిది కనక నువ్వింక వెళ్లవచ్చు. ఊఁ, కదులు. నాకు కోపమొచ్చిందంటే మనిషిని కాను. నే నాట్టే మాటలు ఖర్చుపెట్టే వాణ్ణి కాను."

జాన్ కాంటీ చేసేది లేక బండ బూతులు కురుస్తూ, కదిలిపోయాడు.

హెండన్ సరాసరి సత్రంలో ప్రవేశించాడు. భోజనం పైకి పట్టుకు రావలసిందని చెప్పి బాలరాజుతో కలిసి మెట్లెక్కి మేడమీదికి వెళ్లాడు. అందులో తను అద్దెకు తీసుకున్న గది తెరిచాడు. ఒకమూల మంచం, దానిమీద మాసిన పరుపు, ఒకబల్ల రెండు కుర్చీ పీటలు వున్నాయి. జబ్బుగా వున్నట్టు కనిపించే రెండు కొవ్వొత్తిముక్కలు ఆగదిని మసకగా వెలిగిస్తున్నాయి.

ఆకలివల్ల, తిప్పట వల్ల అలిసి, నీరసించివున్న రాజు కాళ్ళీడ్చుకుంటూపోయి మంచం మీద మేను వాల్చాడు. అప్పటికి రాత్రి రెండు, మూడు గంటలవుతుంది. సగం నిద్రలోవున్నట్టు ఇలా గొణిగాడు:

"భోజనం రాగానే నన్ను లేపు," అంటూ నిద్రలో మునిగిపోయాడు.

హెండన్ చిరునవ్వునవ్వి తనలో తనిలా అనుకున్నాడు:

"ఈ బిచ్చగాడి ప్రవర్తన మహా విచిత్రంగా వున్నదే. దర్జాగా లోపలికి వచ్చాడు, అడగనూ లేదు పెట్టనూ లేదు, తన సొంతయిల్లు లాగా మంచమెక్కి ముసుగెట్టి పడుకున్నాడు నేనెక్కడ పడుకుంటాననుకున్నాడో. పాపం మతి పూర్తిగా చలించింది తను వేల్సు యువరాజు ననే విచిత్రమైన ఊహ ఈ పసివాడికెలాగ వచ్చిందో, ఆశ్చర్యంగావుంది లక్షణాలను బట్టి చూస్తే అచ్చంగా రాజకుమారుడి వలెనే వున్నాడు. పాపం దిక్కులేని పక్షి. ఎన్నికష్టాలు పడివున్నాడో, లేకపోతే మనస్సు అలా పాడై వుండదు. సరే. నేనతనికి స్నేహితుడుగా వుంటాను, నా ప్రాణాలిచ్చి మైనా సరే చివరవరకూ రక్షిస్తాను. ఎందుకనో ఈ పసివాడి మీద అపారమైన, అవ్యాజమైన ప్రేమ కలుగుతున్నది. ఆ తాగుబోతును, ఇందాక ఆగుంపును ఎంత ధీమాగా, ధైర్యంగా ఎదిరించాడు! ఎంత చక్కని, ముద్దొచ్చే చిన్నారిముఖం! పాపం కళ్లుమూసి, కష్టాలు మరిచి గాఢనిద్రలో లీనమైపోయాడు. అమాయకత్వం ముఖంమీద తాండవిస్తోంది నేనతనికి చదువు నేర్పుతాను; మెల్లిగా మనోవ్యాధి

కుదురుస్తాను, నా తమ్ముడివలె చూచుకుని సంరక్షిస్తాను, అతన్ని బాధించటానికి వచ్చిన వాళ్లెవరైనా సరే తల రెండుచెక్కలు చేస్తాను."

బాలరాజు అమాయకంగా నిద్రపోతున్నాడు మైల్స్ హెండర్ అతనిమీదికి వంగి, ప్రేమగా బుగ్గల మీద, తలమీద నిమిరాడు. ఇంతలో బాలరాజు చలికిగాబోలు జవ్వన ఆపాదమస్తకం వణికాడు.

"పాపం చలికి వణుకుతున్నాడు ఎంత మందిబుద్ధిని! కప్పకుండా వదిలేశాను ఏం కప్పను? పోనీ లేవదీసి పైన పరుపు కప్పదామంటే, గాఢ నిద్రలో వున్నాడు, లేపడం మంచిది కాదు"

కప్పడాని కేదన్నా దొరుకుతుందేమోనని మైల్స్ హెండన్ గదంతా వెదికి చూశాడు. చివరికి తనకోటు తీసి కుర్రవాడికి వెచ్చగా కప్పాడు. "నాకు కోటు లేకపోయినా ఫరవా లేదు దుప్పటిగాని కోటుగాని లేకుండా పరాయి దేశాల చీకటికొట్లలో ఏడు దీర్ఘ శీతాకాలాలు గడపలేదా? ఇప్పుడు స్వదేశంలో మధురమైన స్వేచ్ఛ ననుభవిస్తున్నాను, ఇది చాలునాకు. ఈచలి నాకోలెక్కా?" అనుకుంటూ మనవీరుడు, కాలాడిస్తూవుంటే చలి అనిపించదని, గదిలో పచార్లుచేస్తూ ఆలోచనల్లో మునిగిపోయాడు.

"ఈ పసివాడికి ఈ పిచ్చి ఎలా పట్టిందో వింతగావుంది ఇంకా తను వేల్సు యువరాజు నేనని భావిస్తున్నాడు వేల్సు యువరాజు ఇప్పుడు మహారాజుఅయినట్లు తెలియదుగాబోలు తెలిసినా పిచ్చివాడి కేముందీ? తను వేల్సు యువరాజునే నంటాడు. నాతండ్రిగారు బతికున్నారో లేదో. పదేళ్లయింది ఆయన క్షేమ సమాచారాలు తెలిసి ఇంటిదగ్గర మిగతా వాళ్లంతా ఎలా వున్నారో? నన్ను మరిచిపోయివుండరుగద. ఈ పసివాణ్ణి నాతో ఇంటికి తీసుకుపోతాను. నా తండ్రిగారు గాని, అన్నగారు గాని అభ్యంతరం చెప్పరు ఏంగాచ్చి తమ్ముడు హ్యూ అభ్యంతర పెట్టచ్చు కాని నేను వాణ్ణి లెక్కచేస్తానా? అడ్డంవస్తే తల బద్దలుగొడతాను. ఏమో. హ్యూ బుద్ధి ఈ పాటికి మారివుండ గూడదా? ... ఊహూ మారదు. వాడిబుద్ధి అంతే. నక్క, కుక్క, పంది, గాడిద ఏపేరు పెట్టినా వాడు సార్థకం చేసుకుంటాడు."

అతని ఆలోచనల కడ్డంగా ఒక సేవకుడు భోజన పదార్థాలు తీసుకొచ్చి బల్లమీద పెట్టాడు కుర్చీ పీటలు బల్లకటొకటి ఇటొకటి వేశాడు తలుపు మూసి వెళ్లిపోయాడు ముయ్యటంలో దభేలున శబ్దమైంది ఆ శబ్దానికి బాలరాజు లేచాడు చుట్టూ సంతోషంగా కలయ చూశాడు. "పట్టి కలేనా? నిజమనుకున్నా" అని నిట్టూర్పులు విడుస్తూ తనలో తను గొణిగాడు. ఇంతలో తనమీద కప్పబడిన కోటు చూశాడు అతని దృష్టి కోటుమీద నుండి మైల్స్‌మీదకు మరలింది. తనకోసం అతడు ఎంత త్యాగం చేశాడో గుర్తించాడు

"పాపం నువ్వు చలికి వణుకుతున్నట్టున్నావు తీసుకో ఇక అక్కర్లేదు నీకోటు తీసుకో, నువుచాలా మంచివాడివిలా కనిపిస్తున్నావు," అన్నాడు కృతజ్ఞతతో మంచందిగి బద్ధకంగా ఒళ్లు విరుచుకున్నాడు. ఒక మూల చేతులు కడుక్కునే బేసిన్ వున్నది అక్కడకు వెళ్లి ఏదో నిరీక్షిస్తున్నట్లు నుంచున్నాడు.

(ఇంకావుంది)

★


"నా నగలు పన్నీరుతో కడుగుతాను నువ్వు?"

"నా నగలుమాస్తే అవతల పారేస్తాను"

* * * *

జైలుఅధికారి ఏమోయ్, పొరపాటున నిన్న జైలులో ఒక వారం ఎక్కువ ఉంచాం.

ఖైదీ. అది నాలెక్కన జమవేసి ఉంచండి.



లాభముతోకూడిననష్టము

"వసంత్"

కొన్నేళ్ళ క్రిందట సత్యనారాయణ గారనే కాలేజీ ప్రిన్సిపాలు వుండేవారు. విద్యార్థులంతా ఆయనంటే భక్తివిధేయతలు కలిగివుండేవారు. ఆయన పిల్లలకు తగు క్రమశిక్షణ వుంటేగాని మంచి భావిపౌరులు కారనే నమ్మకముతో పిల్లలకు మంచిశిక్షణ ఇచ్చేవారు.

సత్యనారాయణగారి ఏకైక పుత్రిక సుధ. ఆమెకు చిన్నప్పుడే తల్లి మరణించుటచే ఆయన ఆమెను చాలా గారాబముగా పెంచారు. ఆమెకు పద్ధెనిమిది సంవత్సరాల వయస్సు ఆమె చాలా అందగత్తె అగుటచే విద్యార్థులందరు ఆమె ప్రేమను సంపాదించాలని ఎదురు చూస్తున్నారు ఆమె కళాశాలలో బి ఏ. రెండవఏడు చదువుతున్నది. ఆమె తరగతిలోనే మోహనరావు అను యువకుడుకూడా ఉన్నాడు. అతడు చాలా అందగాడు. అతడు చాలా చాకచక్యముగా అందరితో మాట్లాడేవాడు. అతని మాటలచే చాలామంది అతనికి స్నేహితులయ్యారు. అతనికి ఒక అలవాటున్నది. అది యేమిటంటే కళాశాలలోని ప్రతివిద్యార్థితోను ప్రతిచిన్న విషయానికి కూడ పందెము వేసేవాడు. ఆ పందెము వేయుటమంటే అతనికి చాలా సరదా. ఈరోజు వర్షము కురుస్తుందని యెవరన్నా వొక విద్యార్థి చెబితే కురవదు అని పందెము వేసేవాడు. ఏమి వింతోగాని అతడు వేసే పందెములన్నీ గెల్చేవాడు. ఏ స్నేహితునిదగ్గరా పందెము వేసి వోడిపోలేదు.

ఒకసారి కళాశాల గోడమీద కూర్చొనివున్న పిల్లి 5 నిమిషాలలో తుమ్ముతుందని 5 రూపాయలకు ఒక విద్యార్థితో పందెము వేశాడు. ఆ పిల్లి సరిగా 5 నిమిషముల తర్వాత తుమ్మింది. అతనికి 5 రూపాయలు చేతికి వచ్చాయి. మరొకసారి కళాశాలకు రోజూ తప్పక హాజరయ్యే హిస్టరీ మేస్టారు ఆరోజు రాడని 20 రూ. పందెము వేశాడు. అది యేమి ఆశ్చర్యమో గాని ఆ రోజు ఆ మేస్టారు కళాశాలకు రాలేదు. మోహనరావుకు 20 రూ. గెలుపు కలిగింది. అతనితో పందెము వేయుటమంటే అందరికి భయము పట్టుకుంది. ప్రతిదినం యేదోఒక పందెము యే తరగతి విద్యార్థితోనో వేసి తీరేవాడు. ఇరవైసంవత్సరాలనుండి ప్రిన్సిపాలు పదవి నిర్వర్తిస్తున్న సత్యనారాయణ గారిని ఈ వింతసమస్య యెదుర్కొన్నది. ఆయన అనేక మంది విద్యార్థులను చెడుత్రోవనుండి మంచి మార్గానికి త్రిప్పకలిగారు. కాని మోహనరావు విషయమున కలిగిన ఈ సమస్యనుగూర్చి యేమి చేయుటకు తోచలేదు. మోహనరావు నెలాగైనా పందెము వేసే అలవాటునుండి మాన్పించవలెనని చాలా ప్రయత్నించారు. తుదకు విఫలమనోరథులయ్యారు. ఆ అలవాటు మాన్పించటానికి స్నేహితులకుగాని, ఉపాధ్యాయులకుగాని అలవిగాలేదు.

అతని కిచ్చిన సలహాలు చెవిటివానికి శంఖము వూదినట్లయి పోయాయి. అయినా ప్రిన్సిపాలుగారు తీవ్ర ప్రయత్నం చేస్తూనే వున్నారు.

ఒకరోజు తన కుమార్తె సుధతో సత్యనారాయణగారు ఆఫీసుగదిలో కూర్చొన్నారు. నౌకరును పిలచి మోహనరావుని పిలుచుకొనిరమ్మని చెప్పారు. 5 నిమిషముల తర్వాత మోహనరావు వచ్చి ప్రిన్సిపాలుకు నమస్కారముచేసి నుంచున్నాడు ప్రిన్సిపాలుగారు మోహనునితో "నీవుపందెముల అలవాటు మానలేదని విన్నాను. నీవంటివాడు ఈ విధముగా పందెములు వేయటంమంచిది కాదు" అని చెప్పారు. మోహనరావు ధైర్యముగా "అయ్యా! నేను పందెములు వేస్తున్నమాట నిజమే. ఆ అలవాటు నేను మానలేను. దానికి వొక కారణము ఉన్నది. అది యేమంటే నా చిన్నతనంలో మా నాయనతో, టిబెట్టుదేశానికి పోయాను అక్కడ కొన్ని బౌద్ధ రహస్యములు, మంత్రములు నేర్చుకొన్నాను. ఆ మంత్రములవలన నాకు కొన్ని దేవతలు స్వాధీనమై ఉన్నాయి. ఆ దేవతలు నన్ను పందెము వేసేటట్లు ప్రోత్సాహపరుస్తూంటాయి. కనుక దానిని నేను అణచుకోలేను. ఆ దేవతల సహాయముతోనే నేను అన్ని పందెములు గెలుస్తున్నాను" అని చెప్పాడు.

సత్యనారాయణగారు ఎగతాళిగా నవ్వి "నేను నీ కంటె పెద్దవాణ్ణి నీవు చెప్పిన విషయాలను నమ్మేటంత మూర్ఖుణ్ణి కానని చెప్పాడు. ఆయన కుమార్తె "మోహనరావు చెప్పినది నిజమై ఉంటుంది. లేకపోతే అతడు వేసే పందెములన్నీ ఎలా గెలుస్తాడు?" అని అడిగింది ఆమాటలకు తండ్రి కోపపడి "పిచ్చి పిల్లవలె మాట్లాడవద్దు. అతడు చెప్పిన విషయములను నేను నమ్మను" అన్నారు.

మోహనరావు "నేను అబద్ధము చెప్పను. మీ సమక్షములోనే కావలిస్తే ప్రదర్శించగలను" అని వుక్రోషముతో అన్నాడు. ప్రిన్సిపాలుగారు "నీవు యేమి ప్రదర్శిస్తావు" అని రీవిగా అడిగారు.

"నేను ఒక స్త్రీని 5నిమిషములలో ఒక గొఱ్ఱెగాను మళ్ళీ 5 నిమిషములకు యథారూపముగాను మార్చగల"నన్నాడు. "ఈపని నీవు చేయలే"వని ప్రిన్సిపాలుగారన్నారు ఆయనతో మోహనరావు 20 రూ. పందెము కట్టాడు.

ఈ వింత దృశ్యము చూట్టానికి మరిద్దరు వుపాధ్యాయులు కూడా హాజరయారు. మోహనరావు వారందరితో "ఈ పదినిమిషములు యెవ్వరు ఒక్క మాట కూడ మాట్లాడ కూడదు. నేను గీసే మంత్రచక్రంలోకి యెవ్వరు అడుగిడరాదు. యెవ్వరయిన ఈషరతులు పాటించకపోతే ఈమంత్రము పాడైపోతుంది "అని వారితో చెప్పి ఆ షరతులకు వారిని ఒప్పించాడు. అతడుఒక సుద్దముక్క తీసికొని వొక చక్రంగీసిదాని మధ్యలోమరి రెండు చక్రాలు గీశాడు. సుధను ఆచక్రం మధ్యలో నిలబెట్టాడు ఆమెను కండ్లు మూసుకోమన్నాడు. ఏదో మంత్రం జపిస్తున్నట్లు నటించి ఆ చక్రములను దాటి ఆమెయెదురుగా నిలిచాడు. అప్పటికి 4 నిమిషములయింది ఇంక గొఱ్ఱెగా మారుటకు ఒకే నిమిషము వ్యవధి ఉన్నదని, అందరు ఆతురతతో చూస్తున్నారు. ఆ సమయమున మోహనరావు సుధ చెయ్యి పట్టుకున్నాడు.

సత్యనారాయణగారికి చాలా కోపము వచ్చి ఆగు అని "గట్టిగా అరిచాడు. మోహనరావు అయ్యా ఈసారి నా మంత్రము పాడైనది. ఇదే నా మొదటి అపజయము. నేను వేసిన 20 రూ. పందెము తీసుకోం"డని చెప్పి ఆ డబ్బు అక్కడ పెట్టి తక్షణము వెళ్ళిపోయాడు. సత్యనారాయణగారికి యేమంటానికి నోరాడలేదు.

ఈ సమాచారము కళాశాలలోని విద్యార్థుల కందరికి తెలిసి అందరు గుంపులు గుంపులుగా వచ్చారు. ఆ గుంపులో గోపాలరావనే విద్యార్థి ప్రిన్సిపాలు కెదురుగావచ్చి "నేను మోహనరావుతో పందెము వేసి వోడిపోయా'నని చెప్పాడు. ఆయన యెందుకు పందెము వేశావని అడగగా "మోహనరావు మీచేతకూడ పందెము వేయిస్తానని నాతో 40 రూ. పందెము వేశాడు మీరు అతనితో పందెము వేశారు. కనుక 40 రూ. అతని కిచ్చేశానని గోపాలరావు చెప్పాడు.

మెట్టవేదాంతి

శ్రీ ఆర్. యం. చిదంబరం

ఒక ఊళ్లో సుబ్బన్న అనే బ్రాహ్మణుడుండేవాడు సుబ్బన్న గొప్ప వేదాంతి అతను చదవని వేదాంత గ్రంథాలు లేవు అతనికి క్రమంగా వేదాంతంపిచ్చి ముదిరింది ఊరిలోని వారందరికి నిత్యమూ వేదాంతం బోధించేవాడు. కాని వారు యథాశక్తిగా వీలున్న చోట వేదాంతం అవలంబించేవారు వీల్లేని చోట, అంటే, నష్టంకలిగే చోటమానేసేవారు. అయితే సుబ్బన్న భార్యమాత్రం భర్తతోపాటు గొప్పవేదాంతి అయికూర్చుంది

ఎవరైనా ప్రశ్నవేస్తే వేదాంత రూపంగా జవాబు చెప్పేవారు వాళ్లిద్దరూ. ఉదాహరణకు ఎవరైనా "ఏమండీ! ఈ యేడు మీ ఊరిలో బాగా పంటలు పండాయా?" అనడిగాడనుకోండి. సుబ్బన్న "పంటలు పండినా, పండకపోయినా విచారించ నక్కర లేదు. ఇదంతా మాయ మనం నిమిత్త మాత్రులం" అని రకీమని జవాబు చెప్పేవారు

ఒకనాడు పొరుగూరునుండి ఒకడు ఊరికివచ్చాడు అతనికి ఆకలి, దాహం అమితంగా కలిగింది ఊరి మధ్య నూతిదగ్గఱ నీళ్లు తోడుకుంటున్న దొక ఇల్లాలు ఆమె ఎవరో కాదు. ఊరందరికీ వేదాంతం బోధిస్తున్న సుబ్బన్న భార్యే ఆ ప్రయాణీకుడు అక్కడకు వెళ్ళి "అమ్మా! చాలా దాహంగా ఉంది కొంచెం నీళ్లు పోస్తారా?" అని వినయంగా అడిగాడు.

అందు కావిడ నవ్వి "వెఱ్ఱివాడా ఈ దాహం, ఆకలి, ఇవన్నీ, మానవులకు సహజంగా కలుగుతూంటాయి. అందుకని వాటికి లొంగిపోకూడదు లొంగిపోతే మోక్షం ఎలాగవస్తుంది? ఇంద్రియాలమీద అధికారం చలాయించాలిగాని వాటికి లొంగిపోకూడదు." అన్నది.

వాడది విని తెల్లబోయి "ఇదేమిటమ్మా? దాహంగా ఉండి నేను చస్తూంటే మీరు నీళ్లు పోయకుండా వేదాంతం మాట్లాడుతున్నారు?" అనడిగాడు

"వేదాంతంలోఉన్న గొప్పతనం నీ కేం తెలుసునయ్యా? వేదాంతాన్ని అర్థంచేసుకుంటే ఇంక మానవుడికి చీకూ చింతా లేదు. ఇంతకీ నీకు వేదాంతమంటే ఏమిటో తెలియదన్నమాట - అయితే చెబుతాను సావకాశంగా విను" అని గ్రంథం విప్పబోయిందా ఇల్లాలు

ఆ యాత్రికుడికి వళ్లు మండింది. "కట్టిపెట్టమ్మా నీ వేదాంతం. నోరెండిపోతోంది ముందు నీళ్ళు పోయి లేకపోతే చేద ఇలా గొ మాటియ్యి నేను తోడుకుంటాను" అన్నాడు కోపంగా

"చూశావా! నీకు కోపం వచ్చేసింది మానవుడికున్న దుర్గుణాలలో ఇదొకటి నువ్వు దాహం వేసినా నీళ్లు తాగకుండా గడపాలి అప్పుడే దేహంమీది అభిమానం పోతుంది. అదెలాగో నీకు తెలుసా?" అన్నదా యిల్లాలు

"తెలియదు ముందు చేద ఇలా గివ్వండి" అన్నాడతను విసిగి.

"నువ్వు వట్టి దద్దమ్మవు నీకంటె పశువు నయం" అన్నదాయిల్లాలు.

ఆడది తనను తిట్టిందనేసరికి యాత్రికుడి కెక్కడలేని కోపం వచ్చింది ఆమె దవడమీద ఫెడీమనికొట్టాడు దాంతో ఆమె చేద నక్కడ పారేసి "అంతా అహంకారం ఇది మానవుడికి ముఖ్య శత్రువు" అంటూ భర్త దగ్గఱకు వెళ్ళి జరిగినదంతా చెప్పింది.

ఇంతలో రాజారావనే విద్యార్థి ఖంగారుగా వచ్చి "అయ్యా! క్షమించండి మోహనరావు నాతోకూడ 40 రూ పందెము వేసి గెల్చాడు ఎందుకంటే మీ సమక్షములోనే మీ కుమార్తె పాణిగ్రహణం చేయగలనని పందెము వేశాడు అతడు ఆ విధముగా మీ కుమార్తె చెయ్యి పట్టుకున్నందుకు 40 రూ అతని కిచ్చాన"ని చెప్పాడు. సత్యనారాయణగారికి ఈ విషయాలు విని మూర్ఛపర్యంతం అయింది. ★



వెంటనే సుబ్బన్న భార్యతో భావి దగ్గఱకు పరుగెత్తాడు. అక్కడ యాత్రికుడు నీళ్లు తాగి మొహం కడుక్కుంటున్నాడు "ఒరేయ్ గాడిదా! నా భార్యను కొడతావటరా? నీ డొక్క చించి డోలుకట్టిస్తాను చూడు" అని ఎగిరాడు సుబ్బన్న ఈలోగా అక్కడికి జనం పోగడ్డారు

యాత్రికుడికి ఛటుక్కున ఒక ఉపాయం తట్టింది నిర్లక్ష్యంగా చిరునవ్వు నవ్వుతూ, "వేదాంత శాస్త్రి ప్రకారంగా అహంకారం వదిలిపెట్టాలి కాని నువ్వు ఇంకా దానిని వదలలేదు దీనిని బట్టి చూస్తుంటే ఈ ఊరివారికి వేదాంత మంటే ఏమిటో తెలియ దనిపిస్తోంది నీ భార్యను నేను కొట్టటం-నువ్వు దెబ్బలాటకు రావటం-ఇదంతా మిథ్య అసలు నువ్వెవరు? నే నెవరు? నీ భార్య ఎవరు? అది మనకు తెలియదు అంతా మాయ నీ భార్యకూ నీకూ ఉన్న సంబంధం శాశ్వతంగా ఉంటుందా? ఉండదు. అది కేవలం నిమిత్త మాత్రం. ఆ సంగతి గ్రహించుకోలేక నువ్వామె కోసం కయ్యానికి సిద్ధపడుతున్నావు. ఇది కేవలం నీ బుద్ధిహీనతను సూచిస్తోంది నువ్వీ అహంకారాన్ని వదలుకుంటే బాగుపడతావు అహంకారం మనకు పరమశత్రువు" అని వేదాంత ధోరణిలో అనర్గళంగా ఉపన్యసించాడు

ఇది విని అందరూ 'మా బాగా అన్నా'డని ఆనందించారు. వారిలో ఒకడు వేళాకోళానికి, సుబ్బన్నతో "అవును ఆయ నన్నది అక్షరాల నిజం. కోపాన్ని వదలి ఇంటికి నడు' ఇది నీలాంటి వేదాంతులకు తగదు' మా అందరికీ వేదాంతం బోధించే నువ్వే ఇలాగైపోతే నీ శిష్యపరమాణువులమైన మే మేం కావాలి! ఆయ నెవరో గాని నీకంటే గొప్ప వేదాంతి. ఆయనతో పోట్లాడకూడదు" అని తీర్పు చెప్పాడు.

చేసేదిలేక సుబ్బన్న భార్యతో ఇంటికి వెళ్లాడు. ఆ పొరుగూరి ఆసామీ జరిగినదానికి నవ్వుకుంటూ తన దోవన తాను పోయాడు ఆరోజునుంచి సుబ్బన్న అతని భార్య ఆట్టే వేదాంతం మాట్లాడ్డం మానేశారు ★

స్వర్ణబాల



పూర్వకాలంలో రాజులు న్యాయంగా పాలిస్తూన్న రోజుల్లో, జనులు ఒకళ్ల నొకళ్లు మోసం చెయ్యకండా ఏకకుటుంబంలా బతికిన రోజుల్లో, పాడీ పంటా సమృద్ధిగావుండిన రోజుల్లో మన దేశంలో ఓమూలగా ఒక చిన్న రాజ్యంఉండేది రాజ్యం చిన్నదైనా శాంతిసౌఖ్యాలకి లోటుండేదికాదు ఆరాజ్యాన్నేలే రాజు పేరు సుదర్శనుడు సుదర్శన మహారాజుకి చాలా కాలం పిల్లలు కలగలేదు ఒకనాడు ఒక మహానీయుడు వచ్చి రాజుగారికి సంతానం లేకపోవడం చూసి శంకరుణ్ణి నిత్యం పూజించుకుంటూ ఉండవలసిందిగా ఉపదేశం ఇచ్చి వెళ్లిపోయాడు

సుదర్శన మహారాజు ఎప్పుడూ శంకరుడి భక్తుడే అయినప్పటికీ ఆ నాటినుంచి మరీ శ్రద్ధగా పూజలు జరపడం మొదలుపెట్టాడు ఇలా చెయ్యగా చెయ్యగా కొన్నాళ్లకి పరమేశ్వరుడు రాజుగారికి కలలో కనుపించి ఇలా చెప్పాడు "నీ కొక బంగారు శిశువు కలుగుతుంది. ఆ శిశువు మామూలుగానే పెరిగి పెద్దదౌతుందిగాని ప్రాణం ఉండదు. ఆమెకు పదహారేళ్లూ నిండిన తరువాత పిల్లకి స్వయంవరం చాటించు. ఆ బంగారు బొమ్మని ఎవ్వరు అత్యధికంగా ప్రేమిస్తారో వారే ఆమెకు ప్రాణం తేగలరు. అటువంటివారికే ఆమెనిచ్చి వివాహంచెయ్యి. అంతా శుభం అవుతుంది" అని వెళ్ళిపోయాడు.

తొమ్మిదినెల్లు గడిచేసరికి రాణీగారి కడుపున ఒక బంగారపు బిడ్డ పుట్టింది. ఇదంతా పరమేశ్వరుడి కటాక్షంకదా అని రాజుగారునంతోషించారు. యథాప్రకారంగా ఆ బిడ్డకి సంస్కారాలు చేసివస్తువాహనాదులు పెట్టి, స్నానం చేయిస్తూ బట్టలు కడుతూ, ఎప్పుడు పదహారేళ్లూ వచ్చి ఎప్పుడు ప్రాణం గలిగి చిలకనవ్వులు ఒలికిస్తుందా అని ఎదురు చూస్తూ కాలం గడుపుతున్నారు.

ఎలాగో పదహారోఏడు వచ్చింది. ఏ యాడుకి తగ్గట్టు ఆ యాడున ముస్తాబుచేసి పిల్లని చూసుకుంటున్నారు కనక, ఆ పిల్లకూడా పదహారేళ్ల బంగారబ్బొమ్మ కొత్త యావనంలో మెరిసిపోతోంది ఇదే అదనని దేశదేశాలు చాటింపించాడు "నాకు పరమేశ్వరుడు ప్రసాదించిన యీ బంగారుబొమ్మకి యెవరు ప్రాణం రప్పిస్తారో అతడికి నా కూతుర్నీ రాజ్యాన్నీ ఇచ్చి పట్టం కడతాను" అని అది విని యెక్కడెక్కడివాళ్లూ స్వయంవరానికి తర్లి వచ్చారు

ఆ బంగారుబొమ్మని ఒక ఉన్నతాసనంమీద నుంచోబెట్టారు వరులంతా తమతమ ఆసనాలమీద కూర్చున్నారు.

రాజుగారు లేచి "యీ బంగారు బొమ్మకి ప్రాణం తెప్పించగలవారెవరో ఈ ముందున్న ఆసనాలమీద కూర్చోండి" అన్నారు. వాళ్లల్లో చాలామంది విడ్డూరం చూదామని వచ్చిన వారేగాని సత్తాగల వాళ్లుకారు అందుచేత "బంగారు బొమ్మకేమిటి? ప్రాణం రావడమేమిటి? ఇదంతా మోసం తప్పమరేంకాదు"అని ఎవరిదోవ్న వాళ్లు చతికిలబడ్డారు ఒక ముగ్గురు మాత్రం ప్రయత్నం చెయ్యకుండా మానకూడదని ముందున్న ఆసనాలమీదకి వచ్చి కూర్చున్నారు.

సుదర్శన మహారాజుగారిమంత్రి ఒక్కొక్కరినే ప్రయత్నం చెయ్యమని కోరాడు 'ఒకవేళ మాయామంత్రం ప్రయోగిస్తే మీకేముప్పు వస్తుంది జాగ్రత్తసుమండి. మంత్రాలతో సాధ్యమయే విషయంకాదిది" అని ముందుగానే హెచ్చరిక చేశాడు

మొదటి రాజకుమారుడు లేచి తన గానవైభవంతో ఆ స్వర్ణబాలని కరిగించి ప్రాణస్పందన కలిగేట్టు చేయడానికి ప్రయత్నించాడు తన మధురాతిమధురమైన గళంతో హాయిగా మైమరపించేటట్లు పాడాడు అక్కడున్న చంద్రశిలావితర్దికలు ద్రవీభవించాయి గాని ఆ కన్యమాత్రం చలించలేదు. అలసిపోయి అయ్యోఅని కూలబడ్డాడు.

సద్దు మణిగిన తరువాత రెండవ రాజకుమారుడు లేచాడు తన వాక్చాతుర్యంతో రసం చిప్పిలేట్టు కవిత్వమల్లి ఆ బంగారుకన్నెలో ఉన్న హృదయాన్ని తట్టి లేవగొట్టి పలకరించాలని ప్రయత్నంచేశాడు నవనీతంవంటి తన మనస్సులోనుంచి తేనెలూరి, అత్తరువాసన లెగజిమ్మే మచ్చలేని మల్లెపువ్వుల్లాంటి భావాలని, వృత్తాల నడకసొంపుతో, పాట అల్లిక పెంపుతో, కవిత కురిపించాడేగాని, స్వర్ణబాల మాత్రం కన్ను తెరవలేదు చిరునవ్వు నవ్వలేదు. ఆకవికుమారుడు శక్తిచాలక తెప్పరిల్లలేక కడకు మూర్ఛపోయాడు

ఇక మూడవ రాజకుమారుడు లేచ్చాడు ఈరాజకుమారుడు పాట పాడలేదు. కవిత చెప్పలేదు. కళ్లు మూసుకుని ఏదో ధ్యానంలో కూర్చున్నట్టు ఉండిపోయాడు మరి లోలోపల అతడు ఎంత అతిలోకమైన గానం చేస్తున్నాడో, ఎంత గంభీరమైన కవితలో పొంగుతున్నాడో, ఎంత అంతుతెలియని రసస్వరూపంలో ద్రవించి వ్యాపించిపోతున్నాడో! అతని ముఖంలో మాత్రం వెలుగులొలికే ఒక తేజస్సూ వెన్నెల లొలికే చిరునవ్వూ కనిపిస్తున్నాయి ఏదో తెలియరాని శాంతి అంతటా కమ్ముకుంటోంది ఆ అద్వితీయమైన, అమృతరూపమైన శాంతి చల్లగా కమ్ముకొంటున్నకొద్దీ ఊపిరి తిప్పుకోలేక పోతున్నారు సభాసదులు ఇంతలోనే ఆ రాజకుమారుడు అలా చూస్తూఉండగానే గడ్డకట్టి, బంగారువిగ్రహం అయిపోయాడు అతనిలో ప్రాణంకాస్తా పోయింది.

రాజకుమారుడి ప్రాణంపోయిన క్షణంలో స్వర్ణబాల కన్ను తెరచి లేచి ఏదో వెతుకుతోంది/ రాజకుమారుణ్ణి "లేవవేం? ఇదిగో నీ పిలుపు వినివొచ్చాను. నాతో మాట్లాడవ్వూ?" అని దీనంగా కదిలిస్తోంది. సభాసదులంతా నిశ్చేష్టులైపోయారు సుదర్శన మహారాజు, కుమార్తెలో ప్రాణం వేలొచ్చినందుకు సంతోషించాడుగాని ఆమెను వివాహమాడవలసిన వరుడు మరణించాడని కొయ్యబారిపోయాడు

స్వర్ణబాల లేచి "తండ్రీ బెంగ ట్టుకు. నాభర్తను నేను బ్రతికించుకోగలను" అని వెంటనే చితిపేర్చమన్నది రాజుగారూ రాజ్యంలోని ప్రజలూ ఒకటేదఖంలో మునిగిపోయారు. కాని స్వర్ణబాల పట్టువిడవలేదు. చితిమీద నిల్చొని నిప్పంటించమన్నది. కాష్టాలు జాజ్జ్వల్యమానంగా మంటలు మిన్నంటేట్లు మండుతున్నాయి. ఆ మంటలో స్వర్ణబాల కందనైనా లేదు సరిగదా, బంగారువిగ్రహం కరిగి రాజకుమారుడు మందహాసంతో లేచి నిలబడ్డాడు మంటలు చల్లారిపోయాయి వధూవరులిద్దరూ అగ్నిలోంచి ఈవలికి వచ్చారు.

సుదర్శనమహారాజు ఆ కా… మంత పందిరి, భూమంత అరుగు వేసి వాళ్లకి వైభవంగా పెళ్లిచేసి రాజ్యానికి పట్టంగట్టి తాను నిశ్చింతగా ఉన్నాడు. కథ కంచికి— మనం ఇంటికి— ★

కౌంట్ ఆఫ్ మాంట్‌క్రిస్టో

(6-వ పేజీ తరువాయి)

లోనూ, రాస్పొలీ కిటికీలవద్దా చోటుచాలు పాపోలోవైపు కిటికీ వద్దు ”

“కాని చక్కని చోద్యం పోగొట్టుకుంటున్నారు సుమా !”

“అది మీరు స్వయంగా వర్ణిస్తే విని ఆనందిస్తాం స్వయంగా చూసినట్లు తృప్తిచెందగలం ఉరి తీస్తుండగా చూడాలని చాల మార్లు అనుకున్నాను కాని సమయానికి ఎప్పుడూ వెనక్కి తగ్గుతూనే ఉన్నాను నువ్వేమంటావు ఆల్బర్ట్ ?”

ఆల్బర్ట్ ఇలా చెప్పాడు “నేను ఒకసారి ఒకణ్ని ఉరి తియ్యడం చూశాను కాని ఆ రోజున మద్యంవల్ల కొంతమత్తుతో ఉండిపోయాను ఆ రోజునే కాలేజికి స్వస్తి చెప్పాను అంతకు ముందు రాత్రి ఒక హోటల్లో స్నేహితు లందరం కలిసి కులాసాగా గడిపాం ”

ఫ్రాంజ్ వైపు తిరిగి మాంట్ క్రిస్టో అన్నాడు “పారిస్‌లో ఉరిశిక్షలు చూడలేనంత మాత్రంచేత మరోకచో ఎక్కడా చూడకూడదని నియమముందా ? యాత్రలు చేస్తున్నారంటే సర్వం చూడాలి రోమ్‌లో దోషుల్ని ఎలా ఉరిదీసారని ఎవరైనా ప్రశ్నిస్తే, తెలియదని సమాధానమిస్తే అందరూ ఏమనుకుంటారో ఊహించండి ? స్పెయిన్‌దేశం వెడితే ఎద్దులతో పోరాటం చూస్తారా, లేదా ? ఇప్పుడు చూడబోయేది అటువంటిదే ననుకోరాదా ? పూర్వపు రోమన వినోదాలు, వ్యాయామాల్ని గురించి జ్ఞప్తికి తెచ్చుకోండి ఒక్కొక్కసారి మూడువందల సింహాలు చచ్చిపోయేవి నూరుమంది మనుష్యులు చచ్చిపోయేవారు లక్షమందిజనం చూసి ఆనందించి చప్పట్లుకొట్టేవారు భాగ్యవంతులు తమకుమార్తెల్ని తీసుకువెళ్లి చూపేవారు మతాధికారులు పోరాటంలోకి మనుష్యుల్ని దీవించి పంపుతూ, ఆ వనుకనే ‘ఏ డప్పుడే చచ్చినవాళ్ళలో జతే’ అనుకునేవారు ”

“నువ్వు వెడతావా, ఆల్బర్ట్” అని అడిగాడు ఫ్రాంజ్

“తప్పకుండా మొదట నీ మాదిరిగానే సందేహించాను కాని ఈయన వాదం విన్నాక ఇంక సంకోచం మానుకున్నాను ” అన్నాడు ఆల్బర్ట్.

“అయితే సరే వెడదాం” అన్నాడు ఫ్రాంజ్. “అయితే పాపోలోకి రాస్పొలీమీదుగా మనం వెళ్లాలి అది దారేకదా కౌంట్” అని మాంట్ క్రిస్టో వంక తిరిగి ప్రశ్నించాడు

“కాలినడకనయితే అదేదారి, బగ్గీమీదయితే అది దారి కాదు ”

“అయితే నేను కాలినడకనే ఆ దారిని వస్తాను. నేను చూడవలసింది ఒకటుంది” అన్నాడు ఫ్రాంజ్

మాంట్ క్రిస్టో అన్నాడు “అయితే ఆ దారినే వెడదాం మనం ముందు నడిచివెడదాం తరవాత పాపోలోవద్దకి బగ్గీ తీసుకురమ్మని చెప్పుదాం నేనుకూడా రాస్పొలీదారినే వెళ్లాలి నే నిచ్చిన కొన్ని ఆజ్ఞలు నెరవేరాయో లేదో చూడాలి ”

ఒక పరిచారకుడు వచ్చి మాంట్ క్రిస్టోతో ఇలా చెప్పాడు: “అయ్యా ! మీకోసం ఎవరో వచ్చారు ఆయన నల్లనికోటు, ఎర్రంచు టోపి (ఇవి పశ్చాత్తప్తుని చిహ్నాలు) ధరించాడు ”

“ఓహో ! అతనా ? తెలుసును ” అన్నాడు మాంట్ క్రిస్టో. యువకు లిద్దరివంకకూ తిరిగి “మీరు ఆపక్కగదిలో విశ్రమించండి క్షణంలో ఈ పని ముగించుకుని వస్తాను ” యువకు లిద్దరూ లేచి పక్కగదిలోకి వెళ్లి కూర్చున్నారు

ఫ్రాంజ్ అన్నాడు “ఏమంటావ్, ఈయన్ని గురించి ?”

“ఏమంటానా ?” అన్నాడు ఆల్బర్ట్ ఆశ్చర్యపడుతూ “వేరే ఏమంటాం ? చాలా సరదాఅయిన మనిషి అతిథుల్ని చక్కగా ఆదరించగలడు అనేకదేశాలు సంచారం చేశాడు చాలా చదివినవాడు ఎంత ఘోరాన్ని చూసినా చలించని మనిషి ఆయ నిచ్చిన చుట్టలు అద్భుతంగా ఉన్నాయి” అంటూ పొగ ఊదాడు

“కాని నీవంక ఎంత శ్రద్ధతో చూస్తున్నాడో కని పెట్టవా ?” అన్నాడు ఫ్రాంజ్

“నావంకా ?”

“అవును ”

“ఓ ! అదా ! అంగులో ఆశ్చర్యపడవలసింది ఏముంది ? నేను పారిస్ నగరం విడిచివచ్చి ఏడాది కావచ్చింది నా దుస్తులు పాత ఫక్కీలో ఉన్నాయి నే నేదో పల్లెటిరకం అనుకున్నట్టున్నాడు నే నలాటివాణ్ని కానని నువ్వు ఆయనతో చెప్పు ”

ఫ్రాంజ్ చిరునవ్వు నవ్వాడు ఇంతలోనే మాంట్ క్రిస్టో వచ్చాడు “ఒగ్గీ ఆ దారిని వెడుతుంది అది ఏర్పాటుచేశాను మనం రాస్పొలీదారిని కాలినడకపైన వెడదాం మరికొన్ని చుట్టలు తీసుకోండి ఆల్బర్ట్ ”

“తప్పకుండా ఇటాలియన్ చుట్టలు బొత్తిగా పాడుగా ఉన్నాయి మీరు పారిస్ వచ్చినప్పుడు బదులు తీర్చగలను లెండి ”

“తప్పకుండా స్వీకరిస్తాను నే నక్కడికి త్వరలో చేరాదల్చుకున్నాను మీ ఆహ్వానాన్ని స్వీకరించగలను ఇంక మనకి వ్యవధి ఆట్టేలేదు అప్పుడే పన్నెండున్నరయింది ”

ముగ్గురూ నడిచి బయలుదేరారు రాస్పొలీవద్ద ఫ్రాంజ్ తన దృష్టిని ఆఖరు భవనంలోని పై కిటికీలపైనే నిగిడ్చి నడుస్తున్నాడు ఆ సంకేతాన్ని అతను మరిచిపోలేదు నిర్లక్ష్యభావం నటస్తూ, మాంట్ క్రిస్టోవంక తిరిగి “వానిలో మీ కిటికీ లేవి ?” అని ప్రశ్నించాడు

“ఆఖరు మూడూ ” ఫ్రాంజ్ జాగ్రత్తగా పలికించాడు మూడింటిలోనూ చివరి రెండు కిటకీలకూ పసుపుపచ్చని తెరలున్నాయి మధ్యకిటికీకి తెల్లని తెర ఉంది తెల్లని తెరమధ్య ఎర్రని సిలువచిహ్నం ఉంది కలోసియమ్‌వద్ద ఆచ్ఛాదనం ధరించిన వ్యక్తి తన వాగ్దానం నిలుపుకున్నాడన్నమాట ఇంక అతను కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో తప్ప మరొకడు కాడని ఫ్రాంజ్ నిర్ధారించుకున్నాడు

ముగ్గురూ పాపోలోవద్దకు చేరేసరికి అక్కడ అప్పటికే జనం

మిగూడిఉన్నారు జనసమూహం శిరస్సులపైనుంచి ఒక ఉరి కంబం, దానివెనుక ఒక రాతి స్తంభం కనపడుతున్నాయి రాతి స్తంభంపైన సిలువ ఉంది ఉరికంబం రెండు స్తంభాలకూ మధ్య పెద్దకత్తి ఒకటి వేలాడుతోంది కూడలిలో బర్తుక్సియో ఎదురు వచ్చాడు వీరి మూడు కిటికీలూ రాస్పొలీ భవనం రెండో అంతస్థులో ఉన్నాయి ఆ భాగంలో రెండు గదులున్నాయి ఒకటి పడకగది మరొకటి అలంకరణకి అనువుగా ఉంది రెండు కుర్చీల మీద రకరకాల సాటిన్ దుస్తులు పేర్చబడిఉన్నాయి మాంట్ క్రిస్టో వాటిని యువకులకు చూపి "ఎటువంటి దుస్తులు కావాలో నన్నెంచమన్నారుకాబట్టి, ఈ యేడాది పొడుగునా ప్రచారంలో ఉండే ఫక్కీవి తెప్పించాను అవే సరైనవని భావించాను" అన్నాడు

ఫ్రాంజ్ ఈమాట సరిగా వినిపించుకోలేదు అతని దృష్టిఅంతా పొపోలో మైదానం పైనా, ఉరికంబంపైనా ఉంది ఉరికంబాన్ని చూడ్డం అతని కిదే మొదటిపర్యాయం కత్తి అర్ధ చంద్రాకారంగా ఉంటుంది ముందు వంపు మెడపైన పడుతుంది ఉయ్యాలలాగున్న ఒక బల్లచెక్కపైన ఇద్దరు వ్యక్తులు కూర్చుని భోజనం చేస్తున్నారు అక్కడే నేరస్థుని తీసుకువచ్చి కత్తి కెర చేస్తారు

గడిచిన రాత్రంతా ఖైదీ లిద్దరివద్దా ఇద్ద రిద్దరు ఫాదరీలుండి దైవప్రార్థనలు జరిపారు బందిఖానానుంచి ఉరికంబంవరకూ ఆయుధపాణులైన సిపాయిలు రెండు బారులు తీర్చినిలిచి ఉన్నారు ఉరికంబాన్ని చుట్టి కొందరు నిలిచారు మిగతా మేరంతా ప్రేక్షకులతో నిండిపోయింది అనేకమంది స్త్రీలు బిడ్డలను భుజాలపై కూర్చుండబెట్టుకుని నిలిచి చూస్తున్నారు మొగలోనున్న చర్చిలు రెండింటిలోనూ జనం నిండిపోయారు ప్రతి గోడపైనా, ప్రతి కిటికీలోనూ, ప్రతివృక్షంపైనా ప్రేక్షకులే మాంట్ క్రిస్టో చెప్పినది నిజం జీవితం గోకెల్ల ఔత్సుక్యం కలిగించేది మృత్యువే అయినా ఇటువంటి ఘట్టానికి నిశ్శబ్దత, గంభీర వాతావరణం వ్యాపించడానికి బదులు, నవ్వులు, కేకలు, హాస్య ప్రలాపాలు చెలరేగుతున్నాయి ప్రజలదృష్టిలో ఉరికొండ వినోదమనీ, ఉత్సవాల కిది నాందివంటిదనీ స్పష్టపడుతోంది

ఉన్నట్లుండి హఠాత్తుగా రణగొణధ్వని ఆగిపోయింది వెనక చర్చి కవాటాలు తెరుచుకున్నాయి ముందొకడు చేత కాగడాతో నడవగా, వెనక కొందరు ఫాదరీలు వచ్చారు వారి వెనుక మహాకాయుడైన ఒక వ్యక్తి వచ్చాడు అతని ఒంటిపైన ఒక్క చిన్న చెడ్డీ తప్ప మరొక ఆచ్ఛాదనంలేదు ఎడమప్రక్క పొడుగైన కత్తి ఒకటి ఒరలో వేలాడుతోంది అతని కుడిచేతిలో బరువైన దండం ఒకటుంది ఇతనే ఉరితీసేవ్యక్తి ఇతని వెనుక నేరస్థు లిద్దరూ వచ్చారు ముందు పెపినో, వెనుక ఆంద్రీ రండోలా ఉన్నారు ఇద్దరికీ ప్రక్క ఇద్దరేసి ఫాదరీ లున్నారు ఖైదీ లిద్దరికీ కళ్లకు గంతలు లేవు ఫాదరీలు పట్టుకున్న సిలువల్ని మాటిమాటికీ ఇదరూ ముద్దుపెట్టుకుంటున్నారు ఇది చూడగానే ఫ్రాంజ్‌కి వణుకు ప్రారంభించింది కాళ్లు పట్లు తప్పుతున్నట్లయింది ఆల్బర్ట్ సగంకాలుతున్న చుట్టను పారవేశాడు మాంట్ క్రిస్టో మాత్రం రవంతయినా చలించలేదు సరికదా అతని ఉత్సాహం ఇనుమడిస్తున్నట్లుంది చెక్కులు కొద్దిగా ఎర్రబడినాయి ఆహారాన్ని పసిపట్టిన అడవిమృగానికివలె అతని నాసికా కోణాలు ఉబుకుతున్నాయి సగం తెరిచిన నోట సన్నని పళ్ల వరుస నక్క కోరలను జ్ఞప్తికి తెస్తున్నాయి అయినప్పటికీ మొత్తానికి ముఖమంతా చూస్తే మృదువైన చిన్ననవ్వు ద్యోతకమాతోంది నల్లని నేత్రాలు జాలి, దయ వెలిగక్కుతున్నాయి ఇంతటి చిత్రమైన ముఖభంగిమాన్ని ఫ్రాంజ్ ఎన్నడూ కంట చూడలేదు

నేరస్థు లిద్దరూ ముందుకు నడిచారు పెపినో ఇరవై నాలుగు లేక ఇరవై అయిదేళ్ల యువకుడు చక్కనివాడు నిర్భయంగా తలెత్తుకుని నడుస్తున్నాడు ఆంద్రీ పొట్టిగా బొద్దుగా ఉన్నాడు క్రౌర్యం ఉట్టిపడే అతని ముఖాన్ని చూసి వయస్సు అంచనా వెయ్యడం కష్టం ముప్ఫై ఏళ్లుండవచ్చును ఖైదులో అతనికి గడ్డం పెరిగింది తల ప్రక్కగా ఒక భుజంవైపు వేలవేశాడు కాళ్లు వొంగి గజగజలాడుతున్నాయి తన ఒళ్లు తన స్వాధీనంలో లేకుండా కీలుయంత్రం మాదిరిగా నడుస్తున్నట్లున్నాడు

ఫ్రాంజ్ మాంట్ క్రిస్టోవంక తిరిగి అన్నాడు "ఒక్కడినే ఉరితీస్తారని మీరు చెప్పినట్లున్నారు మరి ఇక్కడిద్దరున్నారే!"

"అవును కాని ఒక్కడే చచ్చిపోతాడు ఇంకొకడి కింకా ఆయుర్దాయముంది"

"ఒకడిని క్షమించాలంటే, ఆజ్ఞపత్రం రావడానికి కింక వ్యవధి లేదే!"

"అదుగో! అదే వస్తోంది" అన్నాడు మాంట్ క్రిస్టో అంతలోనే, పెపినో ఉరికంబాన్ని సమీపించేటంతలోనే, ఒక ఫాదరీ అందరినీ తప్పించుకుంటూ దారిచేసుకుని మహాకాయుని సమీపించాడు చేత ఒక పత్రాన్ని అందించాడు అతను పత్రం తీసుకుని చదివి, ఒక చెయ్యి పైకెత్తి బిగ్గరగా ఇలా అన్నాడు "భగవంతుడు కృపామయుడు పోప్ దయాసముద్రుడు ఒక ఖైదీకి క్షమాభిక్ష లభించింది"

"క్షమించారా?" అన్నారు జనమంతా గగ్గోలుగా.

ఆంద్రీ చటుక్కున తలెత్తి "ఎవరికి?" అని అరిచాడు

"పెపినోకి!"

పత్రం సిపాయిల అధికారి కివ్వబడింది అతను చదివి తిరిగి ఇచ్చేశాడు

ఆంద్రీ బిగ్గరగా అన్నాడు "పెపినోకా? వాడినే ఎందుకు క్షమించాలి? నన్నెందుకు క్షమించరు? చచ్చిపోతే ఇద్దరం కలిసే చావాలి వాడుకూడా నాతో చచ్చిపోతాడని నాకు మాటిచ్చారు నన్నొక్కడినే చంపడానికి వీల్లేదు నేనొంటరిగా చచ్చిపోను. ఏమయినా సరే చచ్చిపోను" ఆంద్రీ కుంజుకుని తప్పించుకోడానికి ప్రయత్నించాడు అతన్ని పట్టి ఆపిన వాళ్లతో, ఉచ్చులో చిక్కిన జంతువులాగ పెనగులాడాడు మహాకాయుడు సంజ్ఞ చేశాడు ఒకడు బల్లచెక్కపైనుంచి దూకి ఆంద్రీని పట్టుకున్నాడు

"చూడండి! చూడండి" అన్నాడు మాంట్ క్రిస్టో యువకు లిద్దరినీ తట్టిచూపుతూ ఇలా అన్నాడు "చూడండి ఇది వింతగా చూశారా? వాడు మానవుడే తన కర్మకి తలొగ్గక తప్పదని నిరాశ చేసుకుని ఉరికంబంవద్దకు చేరాడు పిరికిపందలాగా ఉరిశిక్షకు సమ్మతించి వచ్చాడు. ఒక్కమాట ఎదురు చెప్పకుండా మరణించ డానికి సమ్మతించాడు అలాసమ్మతించడానికి వాడికి మనోధైర్యం ఎక్కడనించి వచ్చింది? వాడికి ఊరట ఎలా కలిగిందో తెలుసునా? తనతోపాటు మరొక మానవుడు మరణిస్తున్నాడు! తన ప్రారబ్ధంలో మరొకడు పాలుపంచుకుంటున్నాడు తనకుముందు మరొకడు మరణిస్తున్నాడు అదేవాడికి మనోబల మిచ్చింది! రెండుగొర్రెల్ని కసాయివాడివద్దకుతీసుకువెళ్లండి తర వాత ఒకగొర్రె చావనక్కరలేదని వాటికి తెలిసేలాగ చెప్పండి రెండు గొర్రెలూ ఆనందంతో 'మే' 'మే' అని అరుస్తాయి కాని మనిషో? భగవంతుడు స్వస్వరూపంలో సృష్టించి, సర్వ ప్రాణు లనూ ప్రేమించాలని ఆదేశించి, ఈభూమికిపంపినమానవుడు, భావాలనువాక్కులలో ప్రకటించగల ప్రజ్ఞను పొందిన మానవుడు తనతోటివాడు రక్షించబడినాడని వినగానే ఏమంటున్నాడు? ఛీ! మహాపాతకం! ప్రకృతిలోకెల్ల ఉత్కృష్ట ప్రాణికదా మానవుడు! ఆహా!" అంటూ మాంట్ క్రిస్టో పకపక పగలబడి నవ్వాడు కాని ఈ నవ్వు వికృతంగా ఉంది ఎంతటి ఘోరయాతనల ననుభవించక పోతే ఇటువంటి నవ్వు నవ్వగలడు!

ఆంద్రీ పెనగులాట విడవలేదు చూసేవారి కది దుర్భరంగా ఉంది. ప్రేక్షకు లందరికీ అతనిపై క్రోధం కలిగింది "చంపండి వాణ్ని! నరకండి" అనే కేకలు మిన్నుముట్టాయి

ఫ్రాంజ్ వెనక్కు అడుగులు వేస్తున్నాడు మాంట్ క్రిస్టో అతన్ని పట్టుకుని కిటికీలో ముందుకి గెంటి అన్నాడు "ఏమిటిది? మీకు వాడిపైన జాలి కలుగుతోందా? 'పిచ్చికుక్క, పిచ్చికుక్క!' అని కేకలు వినపడినంతలోనే తుపాకితీసి కాల్చిపారేస్తారు దాన్ని. అది చేసిన పాపం ఏమిటి? మరొక కుక్క దాన్ని కరవడమేకదా? అయినప్పటికీ ఏ మనిషీ కరవని ఈ మనిషిని చూసి మీరు జాలిపడు తున్నారా? తనని పెంచి పెద్దచేసిన పితృతుల్యుని హత్యచేసిన వాడిని కనికరిస్తున్నారు వాడిప్పుడు ఎవరినీ హత్యచెయ్యడానికి వీలులేనందువల్ల, తనతో బందిఖానాలో మగ్గిన తోటిమానవుని చంపుతుంటే చూడాలంటున్నాడు వాడిని కనికరిస్తున్నారా? వద్దు చూడండి అటు చూడండి"

చూడమని చెప్పడం అనవసరమే ఆ ఘోరదృశ్యంపైనుంచి ఫ్రాంజ్ తన దృష్టిని మరల్చుకోలేకపోయినాడు కాళ్లు గిలగిల కొట్టుకుంటూ, కొట్టుతూ తన్నుతూ కరుస్తూ అరుస్తున్న ఆంద్రీని ఇద్దరు పట్టుకుని ఉరికంబానికి ఈడ్చుకువెళ్లారు అక్కడ వాడిని పడవేసి మోకాళ్లపై కూర్చోబెట్టారు మహాకాయుడు చేతనున్న దండం పైకెత్తి వాహకు లిద్దరినీ ఒత్తిగిలమని సంజ్ఞచేశాడు ఆంద్రీ లేవడానికి ప్రయత్నించాడు కాని లేచేటంతలోనే దండం అతని ఎడమ కణతపైన పడింది బరువుగా పడిన దెబ్బచప్పుడు మందంగా వినవచ్చింది ఆంద్రీ బోరగిలపడి, మెలికతిరిగి వెల్లకిలపడ్డాడు మహాకాయుడు దండాన్ని కిందపడేసి, ఒరలోనుంచి కత్తిని ఛర్రున లాగాడు ఒక్కపోటుతో కంఠంలో రంధ్రంచేసి లాగాడు. తరవాత వాడి పొట్టపై నెక్కి తొక్కాడు రక్తం చరచర పొంగి వచ్చింది

ఇంక ఫ్రాంజ్ నిలవలేకపోయాడు స్మృతి తప్పుతున్నట్లయిం దతనికి వెనుకనున్న కుర్చీలోకి ఒరిగిపోయాడు ఆల్బర్ట్ కళ్లు మూసుకుని కిటికీ అంచున చేరగిలపడి నిలబడ్డాడు మాంట్ క్రిస్టో విజయసూచకంగా, పగ సాధించగలిగిన వీరునివలె ధీర భావంతో శిరస్సెత్తి నిలబడ్డాడు.

★

ఒక దుకాణదారు "తాజాచేపలు ఇక్కడ అమ్మబడును" అని, బోర్డుకట్టాడు అతని స్నేహితుడొకడు చూసి, "తాజా అనే మాట అనవసరం తాజాకాదని జనం అనుమానించవచ్చు," అని సలహా ఇచ్చాడు దుకాణదారు "తాజా" చెరిపేశాడు

మరొకడువచ్చి "ఎదురుగుండా చేపలు పెట్టుకూర్చుని కూడా ఆమాట ఎందుకు? 'చేపలు' చెరిపెయ్యి" అన్నాడు. దుకాణదారు నిజమేనని ఆమాట చెరిపేశాడు ఇంకొకడువచ్చి "ఇక్కడ కాకపోతే ఇంకెక్కడో అనుకుంటారా ఎవరన్నా?" అన్నాడు "ఇక్కడ" కూడా చెరిపేశాడు ఆ అమాయకుడు

వేరొకడువచ్చి "అమ్మటానికి కాకపోతే ఊరికే దానానికా ఈ చేపలు? ఆమాటకూడా చెరిపెయ్యి"మన్నాడు. దుకాణదారు "అమ్మబడును" కూడా చెరిపాడు. వట్టిబోర్డు మిగిలింది. బోర్డు మాత్రం దేనికని అదీ లాగేశాడు.

రైల్వేకార్మికులు

(2-వ పేజీ తరువాయి)

పోతున్నాయి పల్లెటిప్రాంతాల ఆహార వస్తువుల ధరలు పెరిగినందువల్ల అనేక మంది వృత్తి కలిగిఉండీ అర్ధాకలితో అలమటిస్తున్నారు అందువల్ల ధరల పెరగుదలను అరికట్టి ఆహారవస్తువులను సర్వజనులకూ అందుబాటులోకి తెస్తేగాని కార్మికుల సమ్మెలను అశాంతిని నిరోధించడం దుర్ఘటం

టిబెట్ - చీనాలమధ్య ఒడంబడిక :

టిబెట్ రాజ్యాంగవ్యవస్థను గురించి లాసా ప్రభుత్వానికీ, పంచెన్‌లామాకూ, పెకింగ్ ప్రభుత్వానికీ సమాధానం కుదిరిందని పెకింగ్ రేడియో మే 27 వ తేదీని ప్రకటించింది

మొదట చీనాప్రభుత్వం టిబెట్ పైకి సేనలను పంపినప్పుడు భారతప్రభుత్వం స్నేహపూర్వకంగా పెకింగ్ ప్రభుత్వానికి అది తగదని సలహా నిచ్చింది సైన్యాలను పంపి లోబరుచుకోడం మంచిదికాదనీ, శాంతియుతంగా, రాయబారాలద్వారా టిబెట్‌పై సామంతాధికార సమస్యను పరిష్కరించుకోవలసిందనీ భారత ప్రభుత్వం సలహా ఇచ్చింది ఈ సలహాకు సమాధానమిస్తూ పెకింగ్ ప్రభుత్వం టిబెట్ వ్యవహారాలలో 'అన్యదేశాల జోక్యానికి' నిరసన తెలిపింది 'సామ్రాజ్యవాదులు' టిబెట్‌లో తంత్రాలు పన్నుతున్నారని ఆరోపించింది

తూర్పు టిబెట్‌లోని చాండోదుర్గ పతనంతో చీనా కమ్యూనిస్టుసేనలు లాసా నగరాన్ని ఆక్రమించుకునే మాట తథ్యమని తేలిపోయింది టిబెట్ పరిపాలకుడు దలైలామా లాసా నగరంనుంచి పారిపోయి యాటుంగ్ వద్ద నివాసం ఏర్పరుచుకున్నాడు చీనాసేనలను టిబెట్‌సేనలు ఎదిరించడం మానుకున్నాయి ఇంక చీనా సేనలు పోరాడవలసిన పని లేకపోయింది

తరవాత దలైలామా ప్రభుత్వం లొంగిపోక తప్పదని నిర్ధారణ చేసుకుని తన ప్రతినిధులను పెకింగ్ నగరానికి పంపింది మొదటి నుంచీ కమ్యూనిస్టుల సంరక్షణలో ఉన్న పంచెన్‌లామా కూడా పెకింగ్ చేరాడు

మూడు పక్షాలమధ్యనూ జరిగిన ఒడంబడికలో కొన్ని ముఖ్యాంశాలు మాత్రమే ప్రకటించబడినాయి

టిబెట్‌లో రాజ్యపాలనాధికారాన్ని ఎప్పుడూ దలైలామా, మతాధికారాన్ని పంచెన్‌లామా నిర్వహించడం ఆచారం మిగతా లామా లందరూ వారివారి పరగణాలలో మతాధికారం, పాలనాధికారం నిర్వహించేవారు పంచెన్‌లామా ఇతర లమాలందరిపైనా మతాధికారం చలాయించేవాడు దలైలామా అలాగే లామా లందరిపైనా పాలనాధికారం నెరపేవాడు దీని ప్రకారం మతవిషయాలలో దలైలామా పైన పంచెన్‌లామా, రాజకీయ విషయాలలో పంచెన్‌లామా పైన దలైలామా అధికారం చలాయించేవారు అందువల్ల ఉభయులమధ్యనూ వైరాలు పెరిగి 1923లో పంచెన్‌లామా పొరుగున్న చీనాదేశానికి పారిపోయి తలదాచుకున్నాడు ఇప్పుడీ ఒడంబడికతో పంచెన్‌లామాకు తిరిగి మతాధికారం లభిస్తుంది దలైలామాకు పాలనాధికారం ఉంటుంది

ఈ ఒడంబడిక ప్రకారం చీనా కమ్యూనిస్టు సైనికదళం టిబెట్‌లో నిలవరించబడుతుంది టిబెట్ విదేశాంగ వ్యవహారాలను పెకింగ్ ప్రభుత్వమే నిర్వహిస్తుంది టిబెట్ దేశరక్షణ బాధ్యత చీనాప్రభుత్వం వహిస్తుంది అంటే టిబెట్ సేనలు చీనా సేనలతో చేర్చబడతాయి టిబెట్ పరిపాలనా వ్యవహారాలలో సలహా ఇవ్వడానికి చీనా ప్రభుత్వపు సలహాదార్లు లాసాకి పంపబడతారు టిబెట్ ఆంతరంగిక పరిపాలనా బాధ్యతంతా దలైలామాకు విడిచిపెట్టబడుతుంది టిబెట్‌కి స్వపరిపాలనాధికారం ఇవ్వబడుతుంది

అంటే భారతదేశం సంరక్షకత్వంలో భూటాన్‌రాజ్యం వ్యవస్థతో కాని, కాశ్మీర్ వ్యవస్థతో కాని చీనాప్రభుత్వం సంరక్షకత్వంలో టిబెట్ వ్యవస్థను పోల్చవచ్చునన్నమాట

అయితే భారతప్రభుత్వానికి సంబంధించినంతవరకు సరిహద్దు సమస్యను గురించికాని, వ్యాపార హక్కులనుగురించికాని ఎటువంటి నిర్ణయం జరిగిందో ఇంకా తెలియదు లాసా నగరంలో భారత ప్రతినిధి భవిష్యత్తు విషయమై ఎటు నిర్ధారణచేసినదీ తెలియదు యాటుంగ్, గ్యాంట్సేలలో భారతవ్యాపార కేంద్రాలు, వ్యాపారమార్గ రక్షణకై చీనా-టిబెట్-భారతప్రభుత్వాల మధ్య ఇదివరలో జరిగిన సిమ్లా ఒడంబడిక ప్రకారం స్థాపించబడిన సైనికస్థావరాలను గురించి ఏమి నిర్ణయించబడిందో తెలియదు

టిబెట్ వ్యాపారం భారతదేశంతోనే అధికం టిబెట్‌నుంచి సరుకులను భారతదేశపు మార్గాలద్వారానే రవానా చెయ్యాలి దీనివల్ల ఈ వ్యాపార విషయాలలో ఏర్పాట్లకు టిబెట్ చీనా ప్రభుత్వాలు భారతప్రభుత్వ మైత్రిపైన ఆధారపడవలసిన అవసరం ఉంటుంది

ఇండో-పాక్ ఆర్థికసమస్యలు:

ఇండో-పాకిస్తాన్ ఆర్థిక సమాలోచనలు దాదాపు విఫలమైనట్లే చెప్పవచ్చును అయితే ముఖ్యసమస్యలను గురించి ఒకరి అభిప్రాయాలు ఒకరికి స్పష్టపడినవని భారత ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ చెప్పారు ప్రస్తుత సమాలోచనల దృష్ట్యా ఉభయ ప్రభుత్వాలూ ఆయాసమస్యలను పరిశీలించి తిరిగి మూడు మాసాలలో భారత, పాకిస్తాన్ ఆర్థిక మంత్రులు సమావేశమై చర్చించగలరు

సమాలోచనలు ఇప్పటికి విఫలమైనప్పటికీ, ఉభయ దేశాల మధ్యగల ఆర్థిక సమస్యలన్నిటినీ సమగ్రంగా చర్చించవలసిన అవసరం ఉన్నట్లు పాకిస్తాన్ ప్రభుత్వం గుర్తించడం విశేషమే ఇంతవరకూ ఋణాలు, శరణార్థుల స్థిరచరాస్తులు, పంజాబ్ ఇరిగేషన్ సదుపాయాల విభజన, వ్యాపారాది సర్వవిషయాలూ సమగ్రంగా పరిశీలిస్తేగాని ఇండో - పాకిస్తాన్ ఆర్థిక సమస్యలు పరిష్కారం కాజాలవని భారత ప్రభుత్వం వాదిస్తూ వచ్చింది కాని పాకిస్తాన్ ప్రభుత్వం సమ్మతించలేకపోయింది ఈనాటికి మొట్టమొదటిసారిగా పాకిస్తాన్ ఆర్థిక మంత్రి గులామ్ మహమ్మద్ ఈవాదాన్ని అంగీకరించగలిగాడు అంతేకాదు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు నానాటికీ విషమిస్తున్నందువల్ల ఆర్థికవ్యాపార సంబంధాలను నిర్వచిస్తూ సమగ్రమైన ఒడంబడికకు వెంటనే సమ్మతించడం అవసరమనికూడా గులాం మహమ్మద్ అన్నాడు

ఈ ఆర్థిక సమస్యలు దేశవిభజన జరిగినప్పటినుంచీ ఉభయదేశాల మధ్యనూ వైరాలను ఇనుమడింపచేస్తున్నాయి కొంతవరకూ ఉభయదేశాల ఆర్థిక దైన్యస్థితికీ ఈ వైరాలు, పరిష్కరించబడని ఈసమస్యకూడా ముఖ్య కారణాలలో ఒకటని చెప్పాలి రిజర్వ్‌బాంక్ సంపద విభజన విషయమై ఈనాటికీ ఒడంబడిక కుదర

లేదు. పాకిస్తాన్ స్టేట్ బాంకు కెందిన ఇండియన్ రిజర్వ్ బాంకులో రూపాయి లెక్కలు తేలలేదు. మిలిటరీ సొర్సులో పాకిస్తాన్‌కు సక్రమించిన వాటాపరంగా భారతదేశానికి పాకిస్తాన్ ప్రభుత్వం చెల్లించబడిపెట్టలేదు. పంజాబ్, బెంగాల్ రాష్ట్రాల విభజనలలో లెక్కలు పరిష్కారం కాలేదు. పాకిస్తాన్‌లోని భారత దేశీయుల బాకీల గతి నిర్ణయం కాలేదు. ఉభయ ప్రభుత్వాలమధ్య ఆర్థిక వ్యవహారాలు ఏరీతిగా నడవాలో, ఉభయదేశాల మధ్యనూ ద్రవ్యవ్యవహారాలు ఏరీతిగా నిర్వహించబడాలో ఒప్పందలు కావలసిఉంది.

ఎప్పటికప్పుడు ఈ విషయాలపై సమాలోచనలు జరుగుతూనే ఉన్నాయి కాని పాకిస్తాన్ ప్రభుత్వం అర్థమనస్కంగా కొన్నిటినే చర్చించి కొన్నిటిని వాయిదా వెయ్యడానికి ప్రయత్నించడంవల్లనూ, చర్చించిన విషయాలలో కూడా వాస్తవ పరిస్థితిని కప్పి పుచ్చడానికి ప్రయత్నించి సరైన లెక్కలను ఒప్పగించనందువల్లనూ ఏ ఒక్క విషయంలోనూ సమాధానం కుదరలేదు. దీనివల్ల ఉభయప్రభుత్వాల మధ్యనూ పరస్పర వైరాలు పెరిగాయి. ఉభయ దేశాలలోని ప్రజలకు, ముఖ్యంగా వ్యాపారులకు అపారనష్టం సంభవించి అనేక కష్టాలకు లోనైనారు.

ఈ ఆర్థికసమస్యలను ఒకొక్కటిగా పరిష్కరించడానికి ప్రయత్నించినప్పటికీ కొనసాగలేదు. ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లు, సేవింగ్స్ బాంక్ ఎకౌంట్లు, పోస్టల్ సర్టిఫికెట్ల విషయమై ఇటువంటి యత్నం జరిగింది. పాకిస్తాన్ ప్రభుత్వం 1949 ఆగస్టువరకూ రు 4 కోట్ల 21 లక్షలు పోస్టల్ ఎకౌంట్ల పరంగా చెల్లుబడిపెట్టింది. ద్రవ్యమారకం విషయమై సమస్య వచ్చినతరువాత పాకిస్తాన్ ప్రభుత్వం చెల్లింపు నిలిపివేసింది. ఈ లెక్కలపరంగా దాదాపు రు 8 కోట్ల 65 లక్షలు చెల్లించవలసిఉంది. ద్రవ్యమారకపుసమస్య పరిష్కారమైన తరవాత, అనగా పాకిస్తాన్ విధించినట్లు నూరు పాకిస్తాన్ రూపాయలకు 144 భారతదేశపు రూపాయల చొ॥ మారకం నిర్ణయించబడిన తరవాత పోస్టల్ లెక్కలగురించి ఒప్పందం కుదిరింది. కాని ఇంతవరకూ పాకిస్తాన్ ప్రభుత్వం పీసమైనా చెల్లుబడి పెట్టలేదు.

అసలు వ్యాపారల విషయంలోనే పాకిస్తాన్ ప్రభుత్వం వైఖరి సందిగ్ధంగాఉంది. పాకిస్తాన్ ద్రవ్యమారకానికి భారత ప్రభుత్వం సమ్మతించిన తరవాత ఆ ప్రకారం ఉభయ దేశాలలోనూ ఎకౌంట్లు ప్రారంభించబడినాయి. వ్యాపారపుటొడంబడికలోకన్న ముఖ్యవస్తువులను ఉభయ దేశాలూ రవాణా చేసుకోడానికి నిర్ణయమయింది. అయినా పాకిస్తాన్ నిర్ణయించిన ప్రకారంవస్తువులనుసప్లయి చెయ్యడం లేదు.

1951 ఫ్రిబవరి ఒడంబడిక ప్రకారం 1951 జూను 30 లోగా పది లక్షల బేళ్లు ముడి నార భారతదేశానికి సప్లై కావలసిఉంది. ఇందులో $3\frac{1}{2}$ లక్షలు పాకిస్తాన్ జూట్‌బోర్డ, $6\frac{1}{2}$ లక్షలు



భారత ఆర్థికమంత్రి దేశ్‌ముఖ్

వ్యాపారులు సప్లై చెయ్యాలి. కాని జూన్ 6 వ తేదీవరకూ 3,88,361 బేళ్లు మాత్రం భారతదేశానికి సప్లై అయింది. పత్తి అసలే దిగుమతి కాలేదు. ఆహార ధాన్యాల విషయమై అమెరికాలో దుష్ప్రచారం సాగించిన పాకిస్తాన్ 87 వేల టన్నులుమాత్రం సప్లై చెయ్యగలిగింది.

వీటన్నిటికంటె పెద్దసమస్య శరణార్థుల స్థిరచరాస్తుల పరిష్కారం. వాస్తవానికి ఈ సమస్యను పరిష్కరించనట్లయితే మిగతా సమస్యలు పరిష్కారం కావడం అసాధ్యం. ఉభయ ప్రభుత్వాలమధ్యనూ సహకారం లేకపోతే అసలు ఆస్తుల వివరాలను సేకరించి విలువ నిర్ణయించడమే అసాధ్యం. విలువ నిర్ణయించడానికి ఏ పద్ధతు లవలంబించాలి, నిర్ణయమైనప్పుడు ఏరీతిగా పంపిణీ జరగాలి, ఈ కార్యకలాపాలలో ప్రభుత్వాల ప్రమేయం ఎంతవరకుండాలి, అనే విషయాలలోనే సమాధానం కుదరడం లేదు. పాకిస్తాన్ ప్రభుత్వం సహృదయతతో ఈ సమస్యను పరిగణించనందువల్లనే ఆ ఆస్తులన్నీ నశిస్తున్నాయి. శరణార్థుల జీవనం అతి దీనస్థితిలో ఉంది. ఇది పరిష్కారమైనప్పుడుతప్ప ఉభయ దేశాల మధ్యనూ వైరం తగడం అసంభవం.

ఢిల్లీ సమాలోచనలలో ఈ విషయాలన్నీ ప్రస్తావనకి వచ్చిఉండవచ్చును. పూర్వపు ఋణాలచెల్లింపుకు ఎప్పటి ద్రవ్యమారకాన్ని అనుసరించాలనే సమస్య ఒకటుంది. అయితే భారత ఆర్థికమంత్రి భారతదేశానికి భారతదేశపు ద్రవ్యంలో చెల్లుబడి అయితే చాలునన్నారు. అందువల్ల ఈ విషయమై అంతగా ప్రతిబంధకం కలిగే అవకాశం లేదు.

ఉభయ దేశాల మధ్యనూ సమగ్రమైన ఒడంబడిక కుదరాలంటే శరణార్థుల ఆస్తుల సమస్యను గురించి ఒక పరిష్కార విధానంపై సమాధానం కుదరడం అవసరం. ★

డైరీ

(4-వ పేజీ తరువాయి)

శనివారం, జూన్ 9

—కొరియాలో యుద్ధవిరామం కోసం అమెరికా కొత్త ప్రతిపాదన లేవీ సూచించడం లేదని జనరల్ ఒమార్ బ్రాడ్లీ లండన్‌లో ప్రకటించాడు.

—అమెరికన్ కాంగ్రెస్ లాబీలలో చియాంగ్ ప్రతినిధుల గుప్తవ్యవహారాలను పరిశీలించడానికి ట్రూమన్ విచారణ సంఘాన్ని నెలకొల్పాడు.

—నియోజకవర్గ విభజనలో స్వల్ప మార్పులుచేస్తూ పార్లమెంటు తీర్మానం చేసింది.

—భాషారాష్ట్రాల నిర్మాణం గురించి శంకర్రావు దేవ్, నిజలింగప్ప, కళావెంకట్రావు, బి యస్ హీరే మొదలైనవారు పండిట్ నెహ్రూ వద్దకు రాయబారం వెళ్లారు.

—పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో పరస్పర సహకారం నెరపడానికి సోషలిస్టు పార్టీ, కృషక్ ప్రజాపార్టీలు ఒప్పందం చేసుకున్నాయి.

—హైదరాబాద్ కమ్యూనిస్టు సమావేశ కార్యకర్తలు, తెలంగాణా సమస్య పరిష్కారంకోసం సెంట్రల్ కమిటీ చేసిన సూచనలను ఆమోదించారు.

—తెలంగాణాలో ఆచార్య వినోబా భావేగారి యాత్ర జూన్ 6 వ తేదితో ముగిసింది. ఏప్రిల్ 16 వ తేదీని యాత్ర ప్రారంభమయింది. ★

చైనా అమెరికాలు

(7-వ పేజీ తరువాయి)

మూలంగా కొరియా శాంతి యత్నాలు విఘ్నంకావచ్చు, ఎందుకంటే ఈప్రసంగం మావో ప్రభుత్వాన్ని శత్రువుగా నిరూపిస్తున్నది, రెండు, ఈప్రసంగం అసందర్భ పరిస్థితులలో జరిగింది చైనాపట్ల అమెరికా విధానం ఏనాడో మారింది కాని ఆమార్పు బయట పెట్టటానికి విదేశాంగశాఖ జంకుతున్నది లోగడకూడా చంగ్ కైషేక్ విషయంలోనూ, చైనా అంతర్యుద్ధం విషయంలోనూ విదేశాంగశాఖ తగిన సహాయం చెయ్యక తప్పువిధానం అవలంబించిందనీ, అది ఇప్పుడు స్పష్టంగా రుజువవుతున్నదనీ క్రాక్ అన్నాడు

తిరిగి జూన్ 2 న స్టేట్స్‌మన్ పత్రిక తన సంపాదకీయంలో ఈవిధంగా అన్నది "కొరియాలో ఐక్యరాజ్య విజయాలద్వారా యుద్ధవిరమణ సాధించే అవకాశాలను అమెరికా విధానం ధ్వంసం చేసిందన్న భావం కలగకుండా ఉండటానికై అమెరికా విదేశాంగశాఖ చాలా ఆదుర్దా పడుతున్నది ఇందుకుగల కారణాలు విదితమే అయితే ఈ సారి, అమెరికా తలపెట్టే శాంతిచర్యలకు విఘాతం కలిగిస్తున్నాడని ఎచిసన్ మకార్థర్‌ను నిందించడానికి లేదు ఐక్యరాజ్యసేనలది పై చేయిగా ఉండి శాంతికి బేరాలుసాగించగల పరిస్థితికి ఏర్పడినతరుణం చూసుకొని, అమెరికా దృష్టిలో పెకింగ్ ప్రభుత్వం రష్యా చేతి కీలుబొమ్మ అనీ, చైనాప్రజల స్వాతంత్ర్యానికి ప్రతినిధి అమెరికా అండగల చాంగ్ కైషేక్ అనీ ప్రకటించినవాడు అమెరికా విదేశాంగ శాఖయొక్క దూరప్రాచ్యశాఖకు అధిపతిఅయిన రస్క్! యుద్ధ విరమణావకాశాలు విధ్వంసం చెయ్యడానికీ, మాస్కో పెకింగుల నుండి వెడలగల శాంతి ప్రస్తావనలను చూపడానికీ ఇంతకన్న మంచిప్రకటన ఉండదు"

ఒక్కటి మాత్రం స్పష్టమవుతున్నది ప్రపంచం అంతటినీ భయపెట్టే "యుద్ధం శాంతి" సమస్య విషయంలోనే, పశ్చిమ రాజ్యాలన్నిటనీ తోసి నడిపించే అమెరికా యొక్క విదేశాంగశాఖ రెండు ముఖాలు ప్రకటిస్తూ, తనమాటలను చేతలనూ సమన్వయించలేక అన్నివైపులా తీవ్రవిమర్శకు గురి అవుతున్నది దీనిఫలితం, లేక పర్యవసానం, "న్యూస్టేట్స్‌మన్" పత్రిక అన్నట్టు, "కొరియామారణం అవిచ్ఛిన్నంగా సాగిపోవటం" కావచ్చు, లేదా, ఈమారణహోమం ప్రపంచవ్యాప్తి చెందవచ్చు

—రావు

★

[illegible]

"ఎదురుగాలి" [నవల]

మూలం రవీంద్రనాథ మైత్ర

అనువాదం శ్రీ సూరి

ప్రకాశకులు సాహిణీ పబ్లికేషన్స్, బకింగ్ హాంపేట, విజయవాడ

వెల: రూపాయిన్నర

"సంస్కారి"

సాంఘిక సారస్వత మాసపత్రిక

సంపాదకులు శ్రీ కె వెంకటేశ్వర రావు

కార్యాలయం సంస్కారి కార్యాలయం గుడివాడ (కృష్ణాజిల్లా)

సం|| చందా రు 6 - విడిప్రతి 8 అణాలు.

"సంస్కారి" తొలిసంచిక మా కార్యాలయం చేరింది ఇటీవల విరివిగా వెలువడే పత్రికలలో రెండేపంథాలు విస్పష్టంగా కనిపిస్తున్నాయి - వ్యాపారదృష్టీ, సాంఘికదృష్టీ రెండవ దృష్టితో నడవడే కొద్ది పత్రికలలో సంస్కారికూడా చేరుతుంది. తొలి సంచికలో పలువురు ప్రసిద్ధుల గేయాలూ, కథలూ, వ్యాసాలూ ఉన్నాయి ఈ పత్రిక కాలక్రమాన విశేషంగా సాహిత్యసేవా, సంఘసేవా చెయ్యగలుగుతుందని ఆశిస్తున్నాం

"సహకారరాజ్యం" [బుర్రకథ]

కర్త శ్రీ వారణాసి వెంకటనారాయణశాస్త్రి

ప్రకాశకులు • జనపదప్రచురణలు, నారాయణగూడ హైద్రాబాదు

వెల నాలుగుఅణాలు

జమీందారీ అవ్యవస్థలోనుంచి ప్రజాస్వామిక శక్తులు పెరిగివచ్చే దశలో ఆర్థికంగానూ, విజ్ఞానికంగానూ వెనుకపడిఉన్న రెడ్డివంటి రైతు దాసువంటి ధనికుడి దోపిడికి గురిఅయి నశించిపోకుండా సహకారోద్యమం ఏవిధంగా కాపాడేదీ ఈ బుర్రకథ నిరూపిస్తుంది బుర్రకథయొక్క ఆశయం చాలా పరిమితమైనది అపరిష్కృతంగా ఉన్న అసంఖ్యాక రైతు సమస్యలనూ, యంత్ర వ్యవసాయం మొదలైనవివస్తే ఏర్పడే ఇతర సమస్యలనూ ఈ బుర్రకథ స్పృశించదు అయినా ఉన్న పరిమితిలో శ్రీ వెంకటనారాయణశాస్త్రిగారు చక్కని బుర్రకథను రసవంతంగా రాశారు రైతు జీవశక్తికీ ధనికుడి దాహానికీగల వైరుధ్యం చాలా స్వాభావికంగా చిత్రించబడింది

★

పెద్దమనిషి: (వెర్రాసుపత్రి అధికారితో) ఏమండీ, ఎవరికైనా వెర్రికుదిరిందీ లేందీ ఎట్లా తెలుసుకుంటారు?

అధికారి. తొట్లోకి కొళాయివదిలి తొట్టి ఖాళీ అయేదాకా బొక్కెనలతో నీరుతోడమంటాం.

పెద్దమనిషి: అయితే ఎట్లా తెలుస్తుంది?

అధికారి పిచ్చిలేనివాడు కొళాయిమూస్తాడు.

పెద్దమనిషి చూశారా, నాకైతే తట్టకేపోను!

Regd No M 4479

శ్రీమద్భగవద్గీత

వ్యాఖ్యాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావుగారు



ఆరవ ముద్రణము

సంస్కృతమూలము, తెలుగున టీకాతాత్పర్య విశేషార్థ
వివరణములు[illegible] 400 పుటల గ్రంథము గీతాధ్యయన
[illegible]లకు [illegible] ఉపయుక్తమైనది



ఖద్దరు బైండు

వెల రు 4-0-0 లు

తపాలాఖర్చు రు 0 10 0

ఆంధ్రగ్రంథమాల

పోస్టుబాక్సు **212**, మదరాసు **1**

Edited P n d & Publ d by S S mbh Fr s d t t A dh Patr k P s 7 Thambu Chetty St M dr